3

చివరి మాట

670

ద 3611/670

రవీంద్రనాథ ఠాగూరు

జయంతి పబ్లికేషన్సు
గోపాలరెడ్డి రోడ్డు::విజయవాడ-2.

ముద్రణ :
సెప్టెంబరు, 64
రు. 1-50

"వెంకటరత్నా"
విజయవాడ-2

అనువాదం :
మైత్రేయ

సంపాదకులు :
యం. పెరుమాళ్ళు

TPLA108B155

చివరిమాట

జీవితం సాగిపోతున్న ప్రవాహంలో ఏదో ఒకచోట కథ ఉన్నట్లుండి బయలుదేరి తన రూపాన్ని పరిచయం చేస్తున్నా అంతకంటె చాలా ముందుగానే దానియొక్క నాయకీ నాయకులు తమ పరిచయం కలిగివుంటూనే ముందుకొస్తారు. వెనుకటివారి పూర్వ కథనూ, గత చరిత్రనూ అనుసరించవలసి వస్తుంది. అందువల్ల ఈ మాటను స్పష్టపరిచేముందు నేను ఎవర్నో తెలుసుకొనడం కోసరం కొంత వ్యవధిని తీసుకుంటాను. కాని, పేరూ – గీరూ దాచవలసి వుంటుంది – ఇతరత్రా తెలిసినవాళ్ళనుధ్య జవాబు చెప్పుకొనేస్థితి లేకుండా. ఏం పేరు తీసుకోవాలి అనుకుంటే ఒక రకంగా నవీనమూధన్ పేరు నడపవచ్చు. అసలైన రంగును తోమి – తుడిచి 'సవాహాణ్ సేన్‌గుప్తా'ను చెయ్యవచ్చు. కాని, ఎప్పుడైతే అది అసలుది కాదని తేలిపోతుందో కథకూడా పేరు గొప్పతోపాటు, లోకంలో

విశ్వాసం కోల్పోయి కూర్చుంటుంది. లోకులు యిలా కూడా అనుకుంటారు; ప్రథానం నాటి దుశ్శాలువ కప్పుకొని సాహిత్యసభలో గొప్ప చూపవచ్చాడని—

నేను బెంగాలు విప్లవకారుల్లోనుండి ఒకణ్ణి. బ్రిటీషు సామ్రాజ్యంయొక్క ఆకర్షణశక్తి నన్ను అండమానులకు చాలా దగ్గరగానే లాగింది. అనేక అడ్డదిడ్డపు దారుల్లో రహస్య పోలీసు వలయాలు తప్పుకుంటూ ఆఫ్ఘన్‌స్థాన్ వరకూ వెళ్ళాను. చివరికి ఓడమీద కళాసుపనిచేస్తూ అమెరికా చేరుకున్నాను. స్వభావంలో పూర్వపు బెంగాల్ మొండితనం వుంది. ఒక్కరోజునకూడా నేను ఈమాట మరచిపోలేదు; భారతమాత చేతి సంకెళ్ళను బ్రతికి వున్నన్నాళ్ళూ ఆకురాయిన రాచి త్రెంచివేయాలని. కాని, విదేశాల్లో వున్నందువలన, ఒక విషయాన్ని నిశ్చయంగా తెలుసుకున్నాను; మనం ఏ పద్ధతిలో విప్లవపంథాను మొదలుపెట్టామో అది దీపావళి బాణా సంచావంటిదని. అది కాలిపోయిన మా భాగ్యాన్ని ఇంకా కాల్చివేసింది. కాని, బ్రిటీష్ సామ్రాజ్య సింహాసనానికి చిన్న మచ్చ కూడా పడలేదు. అగ్నికీలమీద గుడ్డి పురుగుకు ఆసక్తి వుంటుందని, సగర్వంతో యిందులోకి దూకినప్పుడు తెలుసుకోలేక పోయాను. ఇందులో చారిత్రిక మహాయజ్ఞపు అగ్నిని ప్రజ్వలింప జేయలేక పోతున్నానని, ఒక రకంగా మాత్రం నాలాగే చాలామంది చిన్న చిన్న చిదుగులుగా అగ్నిని జ్వలింపచేస్తూనే వున్నారని తెలుసుకున్నాను. సరిగ్గా ఈ సమయంలోనే నాకు యూరప్‌యొక్క మహా

యుద్ధపు భీషణ ప్రళయరూపం, పూర్తిగా చూపించింది. యుగాంతకారే ధ్వంసమనే ఆ దురాశ నిజంగా నా మనసు నుంచి తొలగిపోయింది. ఏదైతే మన గడ్డిగాదపు యిళ్ళల్లోనైనా కావచ్చునని మనం కల్పించి వుంచామో వాని ఆసాంతం నేను చూచాను. కనీసం ఆత్మహత్య చేసుకోవడానికి యోగ్యమైన సాధనాలుకూడా మన యిండ్లల్లో లేవు. ఇందువలన మొట్టమొదట జాతీయభావాన్ని కట్టుదిట్టం చేసుకోవాలని తిరిగీ నిశ్చయించుకున్నాను. నేను యిదికూడా స్పష్టంగా తెలుసుకున్నాను. ఒకవేళ మనం బ్రతకదలచుకుంటే ఆదియుగపు ఆయుధాలతో పోరాటాన్ని కొనసాగించలేమని. ఈ యుగంలో యంత్రాలతోటి యాంత్రాలే పరుగెత్తవలసి వుంటుంది. ఏవి బలవత్తరమైనవో అవే. కోరిన విధంగా చావటం, చంపటం సులభమైనవి. కాని, విశ్వకర్మ ఆరాధన సులభంకాదు. అనవసరంగా మనం అధైర్యపడి లాభంలేదు. మనం మూర్ఖంగానే పనిచేయాల్సివుంటుంది. మార్గమూ దూరం - సాధించడమూ కష్టం.

నేను యంత్రవిద్యయొక్క శిక్షణతీసుకున్నాను. డెట్రాయెట్‌లో ఫోర్డుకంపెనీయొక్క కార్ఖానాలో ఏదో రకంగా దూరాను. చేతులుకూడా పనికి అలవాటుపడ్డయ్. వీలయినంతగా ముందుకు పోతున్నాను. ఒకరోజు మనసులో ఏదో అనిపించింది. ఆలోచించాను. కంపెనీ యజమాని ఫోర్డుకు నా భ్రమను తెలుపుకుందా మనుకున్నాను. నా వుద్దేశం వ్యక్తిగతమైన గొప్పకు గాదు, దేశాన్ని రక్షించవలసి

వుంది. దాన్ని ముక్తి నొందిచాల్సివుంది. నా కనిపించింది. ఇందుకు యింత పెద్ద పూజనీయమైన అమెరికా దేశపు కోటీశ్వరుడు ఫోర్డు ప్రసన్నుడౌతాడు, ఒక రకంగా నేను ముందుకు పోవడానికి దారి ఏర్పరుస్తాడు — కాని అతడు లోలోపల సంతోషిస్తూ అన్నాడు– "నా పేరు హెన్రీఫోర్డు. ఇది ఇంగ్లీషు పాతపేరు. మా ఇంగ్లండు మేననూమ సంతు– ఆ సోదరులంతా యే పనీ రానివాళ్ళు, నేను వాళ్ళను పనివాళ్ళను చేస్తాను. ఇదే నా సంకల్పం."

ఒక్క భారతీయుణ్ణయినా పనివాణ్ణిగా చేసే వుత్సాహము అతనికి వుండవచ్చని నేను వూహించాను. కాని అలా లేదు. ఒక మాటమాత్రం నాకు తెలిసొచ్చింది. రూకలు కలవాళ్ళ సానుభూతి రూకలు కలవాళ్ళమీదే వుంటుందని. అక్కడ యిదికూడా చూచాను; మోటారు చక్రాలు తయారు చేసేవాళ్ళు నేర్పరితనంలో ముందుకు పోలేరనేది. ఈ వరవడిలో యింకోటికూడా కనుపించింది; ఈ యాంత్రిక శిక్షణలోకి యింకా పునాదిలోకి పోయి, ఆ యంత్రాలకోసం కావలసిన ముడి పదార్థాల్ని కూర్చుకోటం నేర్చుకోవాలి అనేది. పృథివి దుర్భేధ్యమైన తన గర్భంలో శక్తిశాలురకోసరం అనేక రకాల ఖనిజ సంపదల్ని సమకూర్చి వుంచింది. ప్రపంచంలోని శక్తిసంపన్నతలు గల వ్యక్తులు అన్నిటికంటె మొట్టమొదట వీటిమీదే దండయాత్ర చేశారు. నిరుపేదలకు భూమిమీది భాగం వ్యవసాయంకోసం వదిలేశారు. శ్రమ చేసి చేసి ఎముకలు వెళ్ళుకొచ్చాయ్, కడుపు ఎండిపోయి లోనికి పీక్కుపోయింది.

నేను ఖనిజవిద్యను నేర్చుకోటంలో పడ్డాను. ఘోర్డు అన్నాడు — "ఇంగ్లీషు వారు ఏపనికీ తూగలేరు. ఇందుకు సాక్ష్యం భారత్‌లోనే దొరికింది. మొదట వారు నీలియాకు తోటల్లో చేయిపెట్టారు. మరల తేయాకు తోటల్లో చేయిపెట్టారు. గౌరవనీయులై కార్యాలయాల్లో లా అండ్ ఆర్డరుయొక్క వ్యవస్థను ఏర్పరచుకున్నారు. కాని, సువిశాలమయిన భారతావని ప్రకృతి, మానవత్వం గురించి ఆంతరంగికంగా ఒక్క మెరుగైన ఉద్ఘాటనమాత్రం చేయలేకపోయారు. తిష్టవేసు కూర్చొని రైతుల నెత్తురు మాత్రం పిండుతున్నారు.'' జంషెడ్ తాతాకు నేను సముద్రం ఆవలినుంచే సలాం చేశాను. యిహమీద నా ప్రజ్ఞ చూపిద్దామని, టపాకాయల ఆట ఆడకూడదని నిర్ణయించుకున్నాను. నేనుమాత్రం పాతాళపురి రాతిగోడకు కన్నం వేయడానికే వెళతా. తల్లియొక్క కొంగును అంటిపట్టుకొని వూరేగే పిల్లల్లా — ముసలీ, ముతకల దళంలో చేరిపోయి, అమ్మా, అమ్మా అంటూ వల్లెవేస్తూ తిరగను. నా బీదదేశీయులను 'దరిద్రనారాయణు'లంటూ వారి పేరునే జపిస్తూ, నే వుండను. కాని, వారిని విధిలేని, విద్యలేని, కూడులేని, పేద లనిమాత్రం వొప్పుకుంటాను. చిన్నతనపు ఆటల్లో ఇలాంటి మాటలన్నీ అయ్యాయి. కవులయొక్క కవితల్లోని దేశంయొక్క బంగరు మూర్తిని మందిరంలో బంధించి ఎదురుగా కూర్చొని అశ్రువులు అర్పించాను. కాని, యిప్పుడు అవన్నీ జరగవు. ఇంతగా అభివృద్ధిచెందిన అమెరికాలో నేను వాస్తవాన్ని గమ

నించటం, నడుం వంచి పనిచేయటం నేర్చారు. ఈసారి దేశంచేరి యిప్పటి విజ్ఞాని; బెంగాలీ యువకుణ్ణి; పారతీసుకొని గొడ్డలీ, సుత్తీ తీసికొని దేశంయొక్క గుప్తధనాన్ని వెదకటంలో పడతాను. కవుల మృదుమధుర గానంమీద ముగ్ధులై వున్నవారూ, వారిశిష్యబృందమూ, ఏమాత్రమూ తెలుసుకోలేరు... ఇదే భారతమాత ఆరాధన అని! యిదే పూజ అని!!

ఫోర్డుకంపెనీనుండి బయలుదేరి నేను తొమ్మిది సంవత్సరాలు ఖనిజవిద్యను నేర్చుకోవటంలో గడిపాను. యూరపుయొక్క అనేక నగరాల్లో, కేంద్రాల్లో తిరిగాను. స్వహస్తాలతో పనిచేసి వ్యవహర్తగా, ప్రత్యక్షజ్ఞానము సంపాదించాను. ఒకటి రెండు యంత్రాలు స్వయంగానే తయారించాను. ఈ పనిలో అధ్యాపకులు నన్ను ప్రోత్సహించారు. ఇందువలన నాకు భరోసా ఏర్పడింది. నేను నా పూర్వపు చేతగానితనాన్ని ధిక్కరించి నన్ను నేను వేరుచేసుకున్నాను.

నా చిన్నకథకుతోడు, ఇంత పెద్ద పెద్ద మాటలకూ ఏమంత సంబంధంలేదు. వీటిని వేరుచేసినాసరే పని గడిచిపోతుంది. ఏదోరకంగా యిదే భావుంటుంది. ఎందుకంటే ఈ క్రమంలోనే ఇంకోమాట చెప్పటంకూడా అవసరంగా వుంది, అదికూడా చెప్పేస్తాను. యౌవనారంభంలో నాకీ మణీ ఆకర్షణా ప్రభావంచేత అప్పటి జీవితం పర్వత ప్రదేశాల్లో ఆకాశపు అమనాయుత శోభను అవలోకించుతూ వుంటుంది. నేను అన్య మనస్కుడుగా వున్నప్పుడు ప్రాణ

భయంతో గది తలుపులు మూసి అలాగే ఈ ప్రకారంగానే అన్యమనస్కుడుగా వుంటా. నేను సన్యాసిని, నేను కర్మయోగిని అనే బాధతో వుంటా. ఎప్పుడైనా ఏ కన్యతాలూకు వారో నా చుట్టూ చక్కరు కొట్టడం మొదలుపెట్టినప్పుడు నేను సాఫీగా చెప్పేస్తా! ఒకవేళ కన్యయొక్క జననలగ్న పత్రికలో అకాల వైధవ్య యోగం వుంటే, వారు నాగురించి ఆలోచించ వచ్చని.

పాశ్చాత్యస్త్రీల సంపర్కంనుండి బయట పడటానికి ఓ అడ్డుకట్టగాని, గోడగాని లేనేలేదు. నా కప్పు డేదో దుర్యోగముంది—నేను పురుషుణ్ణని మన దేశంలోని కాంతల కనుసన్నల భాషవల్ల ఏదో రకంగా తెలుసుకోటం జరగక, అందు గురించిన నా చేష్టలవల్ల ఆ సత్యం అలా మరుగున పడివుంది; కాని, విదేశాలకు వెళ్ళిన తరువాత నా బుద్ధి కుశలత సాధారణ జనుల దృష్టిలో చాలా చురుకయినదిగా వుంది. దానికి తోడు ఇంకోటికూడా వప్పుకున్నాను; చూపులకుకూడా బాగా వున్నానని. నా స్వదేశ పాఠకుల హృదయాల్లో ఈర్ష్య కలిగించేవిధంగా చాలా కథలకు భూమికగా అక్కడ కనుపించాను. కాని నేను శపథంచేసి చెబుతున్నాను; నేను వారి హావభావ జాదుత్వంలోకి నా మనసును ఏమాత్రం చేరనీయలేదు. నా.స్వభావం కొంత కాఠిన్యమే కావచ్చు, బెంగాల్ షోకిల్లా రసికుల భ్రాంతిలాగే నా భావం, నా మనస్సు, ఆర్ద్రమైనది కాకపోవచ్చు; ఎందుకంటే నేను నాఅంతట నేనుగా యినుపపెట్టె తయారుచేసి నా సంకల్పాన్ని బంధించి వుంచాను. యువతులతోటి

రసోచితమైన ఆట ప్రారంభించి, ఆ తరువాత అవకాశం చూచుకొని ఆట వదలివేయడం నా స్వభావానికే విరుద్ధం. నేను నిశ్చయంగా ఎరుగుదును; ఏ విధానాన్ని అనుసరించి నేను నా వ్రతాన్ని ఆశ్రయించి జీవించుచున్నదీ — ఒక్కడుగు జారినాసరే ఆ విధానంతోనే భగ్నమైన ఆ వ్రతం క్రిందనే అణగి, మణగి, చచ్చిపోవాల్సి వుంటుందని. నాకు యీ రెంటికీ మధ్య రక్షణగాని, మోసపు ఎత్తుగడ గాని ఏమార్గమూ లేదు. ఇదిగాక నేను పుట్టినప్పట్నుంచీ ఊరుకే సహిష్ణువుని. స్త్రీల సంబంధంలో నా పూర్వపు సంకోచాన్ని నాశనం చేసుకోను. ఈ కారణం చేతనే స్త్రీల ప్రేమ సంబంధంలో గర్వాన్ని ప్రదర్శించేవారిని నేను అవమానం చేస్తాను.

నేను ఒక మంచి విదేశీ డిగ్రీని సంపాదించాను. కాని నేను దాన్నిగురించి తెలుసుకున్నప్పుడు అది గవర్న మెంటు వ్యవస్థల్లో వుపయోగపడదని తేలింది. నేను చోటా నాగపూర్‌లో ఒక చంద్రవంశపు రాజుదగ్గర, చండవిరుడి సంబంధంలో అనుకోండి; పనిచేస్తున్నాను; సౌభాగ్యవంతు డైనందున అతని పుత్రుడు దేవికా ప్రసాదును కేంబ్రిడ్జిలో కొద్ది రోజులు చదివించాడు. జూరెక్‌లో అతనితో నాకు పరిచయంకూడా అయింది. యిక్కడికి రావడంతోటే అతను నన్ను తన ఎస్టేటులో జియోలాజికల్ సర్వేలోకి చేర్చుకున్నాడు. అటువంటి మహత్పూర్వమైన వాతా వరణం పక్షిగ్లిషువాడికి సరిపడని కారణంచేత భీతావహమై వుంది. కాని, దేవికా ప్రసాద్ కా స్తాత మొండిమనిషి.

స్వభావంకూడా కొంచెం కరుకయినది. వృద్ధరాజావారి మనసుకూడా విచలితమైన కారణాన నేను అక్కడ వుండి పోయాను.

నేను యిక్కడికి రాక పూర్వం అమ్మ నాతో అన్నది "మంచి వుద్యోగం దొరకంగానే పెళ్ళి చేసుకో; నా సుదీర్ఘమైన తోడ్పాటు కూడా పూర్తవుతుంది"... నేనన్నాను— "పెళ్ళి చేసుకునేదా ? మంచి పనిని మట్టిపాలు చేసేదా ?" నా దృఢ నిశ్చయం వల్ల అమ్మ మాట వ్యర్థమయింది. నేను నా సామాన్లు వెచ్చాలు, మిషన్లు వగైరా కట్టుకొని అడవులలో తిరగడానికి బయలుదేరాను. ఈసారి నాకు దేశవ్యాపితమైన కీర్తి సంభవించడానికి శుక్ర నక్షత్ర ప్రభావితం కూడా వుంది. పృథివీ గర్భంలో దాగిన రాళ్ళను పరీక్షిస్తూ, మట్టిని వెదకడంలోనూ నిమగ్నమై నేను అడవి అడవీ తిరుగ నారంభించాను. అప్పుడు ఆకాశం పుష్పించివున్న మోదుగ రంగు పూలతో పోలివుంది. సాల్వ వృక్షాల్లో మంజీర ధ్వనులు వ్యాపించాయి వాటిమీద తేనె జుంటీగల మందలు మూగుతున్నాయి. రేగిఆకుల మీద నూగు పట్టులా మెరసి పోతోంది. అడవి జాతీయులైన *సంథాలీలు విప్పపూత ఏరుకుంటున్నారు. అరణ్యం పాల్గు చెరుగులా వున్న చిన్నపొన్న నదులన్నీ కలకలారావం చేస్తున్నాయి. పరచిన ప్రత్తిరీయం, నాట్యం చేస్తున్నట్టే వున్నది. నేను దానికి 'తినాకా' అని పేరు పెట్టాను. ఇక్కడ కార్ఖానాలు, కాలేజీలు, క్లాసులు లేవు. ఇక్కడ అస్పష్టమైన సుఖమయ రాజ్యం వుంది. ఎక్క

---

* సన్థాలీ : ఒక అడవి జాతి పేరు.

డయితే మానవుడు ఒంటరితనంగా ఉండటం చూచి ప్రకృతి వొంటరితనంగా మాయావిని రంగ రేజిన్ వలె రంగు అలంక రిస్తుందో, అలాగే అక్కడి సూర్యాస్తమయం కూడా ఆకాశ పటం మీద చేస్తుంది.

నా మనస్సులో కొంచెం ఆవేశం ఆవరించింది. చేస్తున్న పనితీరు కొంచెం మందగించింది. నామీద నాకే కోపం వచ్చింది. నేను ఏదో గాలిపాటుగా వచ్చి ఈ వలలో చిక్కుకుపోయానే అని కూడా ఆలోచిస్తున్నాను. ఈ సైతాను వేడి గాల్పు ఈ దేశంలో మొదటనుండి మా రక్తంలో అసఫలాయుత బీజాలే నాటుతోంది. దానిని ఈ చెమట నీట తడిసే వుపాయంతోనే దాటవలసి వుంది.

ప్రొద్దు కుంకుతున్నది. మధ్యలో కొంత భాగం యిసుక దిబ్బ వదలి రెండు భాగాలుగా నది ప్రవహిస్తున్నది. ఆ ఇసుక దిబ్బమీద ఓ కొంగల బారు స్తబ్ధుగా కూర్చొని వుంది. సంధ్యాకాలపు ఈ దృశ్యం నన్ను ప్రతిరోజూ సాయంత్రం అయ్యేసరికి పనిమీద ముఖం కొట్టేట్టు చేస్తున్నది. భిల్లూ (అడవి జాతివాడు) తో మట్టి, రాళ్లు వాటి నమూనాలు తీసుకొని బంగళా వైపునకు లేబరేటరీలోనికి పరీక్ష చేయటం కొరకు వెళ్ళి కూర్చుంటాను. అపరాహ్ణ సంధ్యాకాలాల మధ్య బీడుపడిన భూముల్లో పనిలేని ఒంటరిమనిషి, విశేషంగా నిర్జన ప్రదేశంలో నడవడం చాలా కఠినమౌతుంది. యిందుగురించే నేను ఆ సమయాన్ని మట్టి, రాళ్ళు పరీక్ష చేయడంలో వుపయోగిస్తాను. డైనమోతో విద్యుద్దీపం వెలిగించుకొని కెమికల్స్, మైక్రోస్కోప్, త్రాసు వగైరా

తీసుకొని కూర్చుంటాను. ఒక్కోరోజు రాత్రి పన్నెండు గంటలు కూడా అయిపోతుంది. ఈ రోజు నా దేవుళ్లాటలో మాంగనీసు యొక్క చిహ్నాలు దొరికాయి. యిందుగురించే చాలా వుత్సాహంతో బంగళావైపుకు వెళుతున్నాను. నా తలమీది కావిరంగు ఆకాశంలో కాకులు కావ్ కావ్ అంటూ వెళుతున్నాయ్.

సరిగ్గా యిదే సమయాన అడ్డంకి వచ్చి పడింది. అడవిలో ఓ చిన్న తిప్పమీద సాల వృక్ష సమూహం అయిమ గల దొకటుంది. అక్కడ ఎవరైనా కూర్చొని వుంటే ఒక వైపునుంచే చూడగలుగుతాం. అదయినా ధ్యాసగా చూస్తేనే. ఆ రోజు మేఘాలు చాలా విచిత్రంగా కమ్ముకొని వున్నందున సూర్యరస్మి నాల్గు వైపులా పడుతూ వుంది. అక్కడ ఓ తరుణి చెట్టు దగ్గరగా రెండు కాళ్ళూ గుండెల దాకా ముడుచుకు కూర్చొని ఏకాగ్ర చిత్తంతో ఏదో రాస్తూంది. నాలో ఆ క్షణంలో ఒక విచిత్ర విస్మయం పొడసూపింది. జీవితంలో అటువంటి ఘటన ఎప్పుడో గాని సంఘటిత పడదు.పరిపూర్ణ విస్మయపు టలలు నా హృదయ పత్రం పైన వొత్తిడిచేయ నారంభించాయి.

ఆ దృశ్యాన్ని నేను ఒక చెట్టు చాటునుంచి చూస్తున్నాను. నా మనస్సులో ఒకానొక ఆశ్చర్యకరమైన చిత్రం తయారవుతోంది. తన విస్తృత అనుభవపథం మీద నా మనసు అనేక సార్లు, వలపన్నివున్న ద్వార సమీపంలోకి వచ్చి అని కత్తిరించుకొని బయట పడ్డది. ఈవేళ నాకు; నేను నా చరమదశకు చేసువగా చేరుకున్నట్టు అర్థమయింది.ఈ విధ

ముగా చెప్పటం, ఈ విధంగా ఆలోచించటం నా గురించి చాలా కొత్త. ఏ విఘాతం నుంచయితే మానవుణ్ని ఒక అజ్ఞాతమైన అపూర్వావకాశం అవరోధాల్ని తెంచి బయట పడేస్తుందో, అటువంటి విఘాతం ఏదైనా నాకూ ఎదురైనదా ? నన్ను నేను మొదట్నుంచి పర్వతంతో సమానమైన దృఢంగా ఎంచుకున్నాను. ఈరోజు వాతావరణం భీతితో నిండ నారంభించింది. మనసు వాంఛిస్తూంది ఏమయినా మాటాడనా అని. కాని, ఎవరితోనైనా అలా మాటాడ వలసి వస్తే మొదటి మాట ఎలాంటిదై వుండాలి ? నేను యిదే నిశ్చయించుకోలేక పోయాను. యిసాయీ పురాణములో ఒక సూత్రం వుంది — "ఆలోచన ఆవరించింది. అవ్యక్తం వ్యక్తమైనాగాక!" ఒక్క క్షణంలో ఆ అమ్మాయి ఎలా అనిపించిందంటే ఆమెను నేను స్వాధీనంలోకి తేలేనని! ఆమె అసలు పేరు తరువాత తెలిసింది. నేను ఆమెకు 'అచిర' అని నామకరణంచేశాను.అర్థమేమయింది? విద్యుత్ మాదిరిగ ఏదయితే ప్రకాశించడానికి ఆలశ్యం కాదో అర్థమూ అదే. పద యీ పేరే నిజం ! ఆ అమ్మాయి యొక్క చేష్ట వల్ల ఎవరో చెట్టు చాటున నిలచినట్లు ఆమెకు తెలిసిందనుకున్నాను. దగ్గరలో ఏదో ధ్వని అవుతోంది. ఆమె వ్రాయటము ఆపేసింది. కాని, లేవలేదు. ఒకవేళ భయంతో పరుగెడుతుందేమో ! నేను ఆలోచించాను; "క్షమించండి !" అనేదా ? ఇంతకీ ఏమని క్షమిస్తుంది ? ఏమి అపరాధం వుంది. ఏమనేది ఆమెతో ? కొంచెం దూరంగా వెళ్లి పికాసుతో మట్టిని త్రవ్వడం ఆరంభించాను. కొంత పనికిమాలిన

మట్టిని త్రవ్వి జోలె నింపాను. తిరిగి, వంగి, వైజ్ఞానికునివలె భూమిమీద దృష్టిని సారిస్తూ నడిచాను. ఇప్పటికీ నిశ్చయముగా చెప్పగలను; నేను ఎవర్నయితే మోసం చేయాలని యింతా చేశానో వారు ఏ కొద్దిగానూ నా మోసానికి గురికాలేదని. ముగ్ధ పురుషుని మనో బలహీనతకు చెందిన అనేక ప్రామాణికాలను ఆమె అంతకుముందే చూసేసుంటుంది. యిందులో సందేహమేమీ లేదు. మరలా నేనాశించాను; నన్ను చూచి ఆమె మనసు మనసులోనే కొంత వుత్సాహం పొంది వుండవచ్చునని. యింతకంటే ఇక్కడనుండి వెళ్ళిపోవడం మంచిదే___ పోతే యేమవుతుందీ? తెలియదు. కోపదారి అవుతుందా? కోపదారి అభినయం చేస్తుందా? అత్యంతమైన చంచలపు మనస్సుతో నేను బంగళావేపు నడుస్తున్నాను. ఇంతలో ఎకాయికిని ఒక చించిన కవరు నా కంట పడింది. కవరు రెండు ముక్కలుగా చిరిగి వుంది. అది ఏ జియోలాజ్ సమూనా కాదు. నేను దానిని తీసుకొని చూస్తున్నాను. చిరునామా వ్రాసి వుంది."భవతోష్ మజుందార్, ఐ. సి. యస్., భ ప రా." స్త్రీ చేతి దస్తూరి అది. పోష్టు బిళ్ళ అంటించే వుంది కాని, పోష్టు ముద్ర మాత్రం వేయలేదు. సంకోచం కలిగింది. నా బుద్ధి వైజ్ఞానికమైంది.స్థిరంగా నిశ్చయించుకున్నాను; ఈ చిరిగిన కవరు ఒక విషాద చిహ్నమని. బీటలు వారివున్న పృథివి నుండి దాని విప్లవ చరిత్రను వెదికి వెలికి తీయటం మా యొక్క విధి. పరిశోధనలో దక్షత కలిగిన నా చేతులు అదే క్షణంలో ఆ కవరు యొక్క రహస్యాన్ని వెదకి వెలికి తీయడానికి సంకల్పం చేసుకున్నాయి.

ఇప్పుడు నేను నా అంతఃకరణయొక్క అభూతపూర్వక రహస్యం గురించి ఆలోచిస్తున్నాను. ఏదేని విశేషమైన అవమానం కారణంగా మానవుని యొక్క మనస్సు భావనా స్రవంతి ఏ విధంగా కొత్త రూపు ధరించి ప్రవహిస్తుందో ఈ సారి దాని పరిచయాన్ని పొంది విస్మితుడనై పోయాను. విభిన్న రీతుల కఠినమైన పరిస్థితులను స్వీకరించిన నా మనసు, నగరాల వెంట జీవన లక్ష్యాన్ని వెదకుతూ తిరిగింది. దాన్ని నేను స్పష్టంగా ఎరుగుదును. నా వాస్తవిక స్వభావాన్ని గురించి దాని స్థాయిత్వం గురించి నాకే సందేహమూ లేదు అందులో బుద్ధియొక్క శాసనానికి వేరుగా ఒక దృక్పథం దాగివుంది. దాన్ని నేను ఈరోజు మొదటిసారిగా చూచాను. అది అడవిని పడటంలో వచ్చింది. ఎవరు యుక్తాన్ని వప్పుకోరో వారు మోహాన్ని వొప్పుకుంటారు. వనానికి ఒక మాయ వుంది; ఏది ప్రాణానికి ఆది మంత్రమో, అలాటిదే; చెట్లు, చేమల యొక్క నిశ్శబ్దపు లోగుగుట్టులోనూ వుంది. వాటి వుదాత్తమైన స్వరం రోజంతా వినబడుతుంది. అర్ధ రాత్రిలో వాటి గాంభీర్యం, మంద ధ్వని, ప్రతిధ్వనిస్తుంది. చేతనా చేతనాలను ప్రతిధ్వనితో నింపుతుంది. ప్రాణుల గూఢ ప్రేరణ బుద్ధిని అభిభూతం చేసుకుంటూంది.

జియోలాజీ చర్చ లోలోపలే మాయయొక్క చర్చ జరిగిపోతుంది. నేను రేడియం కణాల కోసరం వెదకు తున్నాను. వానిని లోభిగొట్టురాళ్ళ యొక్క పిడికిలి నుండి ఏదో రకంగా వెలికి తీయాల్సి వుంది. కాని, ఆ కుసుమిత సాల వృక్ష ఛాయా లోకంలో అచిర కనుపించింది. ఇందులో

సందేహం లేదు; ఇంతకుముందు కూడా నేను భారతనారీ మణిని చూచాను. కాని, ఈ విధంగా వంటరితనంగా చూసే అవ్వసరం కలగలేదు. ఆమె యొక్క చామన దేహపు కోమలత్వములో వన, వృక్ష, లతా, పత్రాలు తమ భాషను సంయోగము చేశాయి. విదేశీ సుందరీమణులను చాలామందిని చూచాను. చాలామంది బాగానే కనుపించారు. కాని, ఈనాడు తొట్ట తొలిసారిగా చూచిన ఈ నిభృత వనంలో చూచిన భారతీయ తరుణి వలె, పరిచితమూ అపరిచితమూ అయిన నానా వస్తు సముదాయంలో చక్కగా కలసి పోగల వారు ఒక్కరూ లేరు. చూచినప్పుడు ఆమె కాలేజీలో చదువుతున్నట్లుగా అనిపించనే లేదు. కాలేజీలోని డిగ్రీ ధరించినట్లే వుంది. చాల రోజుల క్రితం చిన్నతనంలో హారూ రాకూరు, రాంబసూ వాళ్ళ పాటవిన్నాను. దాన్ని మరచికూడాపోయాను. ఆ పాట ఈ రోజుల్లో రేడియోలోనూ వినిపించదు. గ్రామఫోనుల్లో వాడకట్టునా వినిపించదు. ఎందుకో తెలియదు కాని అచిర రూపలావణ్యం, ఆ పాటలోని రాగ ధ్వనిలో వున్నట్లుంది. "స్మృతిని యుండునూ హృదయపు బాధ!" (యాద్ రహేంగీ వ్యథాహియాంకీ!) ఈ పాట స్వరంగా ఏదో ఒక కరుణా చిత్ర ముంది. ఈ రోజు నా కనులముందు నాట్యమాడుతోంది. ఇది సంభవించడం కూడా ఆశ్చర్యంగా వుంది. భూకంపన సమయంలో పృథివి అడుగున దాగి యున్న, మండుతూన్న సామాగ్రి పైకి వచ్చినట్లు, నేను_నా మానసాంధకారంలో జ్వలించిన, ద్రవించిన, వస్తువులు పైకి రావడం చూచాను. దీనినే నేను జియోలాజీలోనూ చదివాను ....

ఒక వైజ్ఞానికుని కఠోర అంతఃకరణలో తారుమారైన జంఝా టన వస్తుందని ఆశించనే లేదు.

నా కిప్పుడు ఎలా అనిపిస్తున్నదం టే, నేను రోజూ సాయంత్రం పని నుండి తిరిగి వస్తుం టే ఆమె నన్ను చూస్తు న్నట్టు- కాని, నేను అన్య మనస్కుడుగా వుంటూ వుండడం వల్ల ఆమెను చూడలేదు. నేను విదేశం వెళ్ళిన తరువాత నా ముఖ వర్చస్సు పట్ల నాకు కొంత గర్వం ఏర్పడింది. నా గురించి అక్కడి కొందరు స్త్రీలు గుస గుస లాడుకోటం కూడా నేను అలవాటుగా విన్నాను. నేను విదేశాల నుండి తిరిగి వచ్చిన తరువాత కొందరు మిత్రులవల్ల విన్నా-బెంగాలీ అమ్మాయిల అభిరుచి భిన్నమని, వారు స్త్రీల వన్నె నే పురుషుల్లోనూ వెదకుతారని, బెంగాలులో ఒక లోకోక్తి వున్నది—'కార్తిక వర్చస్సు' బెంగాలీ కార్తిక కోరిందవు తుంది కాని దేవతల సేనాపతి కోరినా కాదు. పేరిస్‌లో ఒక మిత్రుని వల్ల విన్నా - విదేశీయుల ఎరుపు ఛాయ, తూర్పు దేశీయులకు అచటి అత్యుష్ణత వల్ల వచ్చినట్టిస్వతస్సిద్ధమయి నది కాదని. అక్కడి వారి శారీరకపు వన్నె చాలా శావుం టుంది. యీ మాట బెంగాలీ సముద్ర తీరపు వారికి వర్తిం చదు. నేటి వరకు ఈ మాటలు నా మనసులో వుద్భవించి నవి కావు. కాని, ఇక్కడ చాలా రోజుల నుంచి నా మన సును ఇటువంటి మాటలే ఆవరించి వున్నవి.

ఎండలో పండిన రంగునాది- సాధారణ శరీరంనాది- చురుకైన బాహుబలం నాది. నావి చురుకైన దృష్టి అని విన్నాను. ముక్కు, గడ్డం, నుదురు కలసి మంచి ఆకృతిగా

గోచరిస్తాయి. విదేశపు ఒక కళాకారుడు నా మూర్తిని రాతిలో రచించదలచాడు; కాని, నేనే వ్యవధి యివ్వలేక పోయాను. బెంగాలీలను నేను మాతృమూర్తి బిడ్డగానే తలంచుతాను. బెంగాలీ తల్లులుకూడా తమ ఒడిలోని మైనంపు బొమ్మలుగానే చూడటం కోరుకుంటారు. ఇటువంటి మాట లన్నింటివల్లా, నాకు చాలా కోపం వస్తుండేది.

నేనుగా కల్పించుకొని అచిరతో మొదటినుంచీ వివాదం ప్రారంభించాను. దానితో నా మనసు; నీవు ఏదయితే సుందర మనుకుంటున్నావో అది విసర్జించవలసిన దేవత_అంటుంది. నీ స్తుతి దాని కీర్తికి తోడుగా వుంటుంది. గాని, ఎక్కువ రోజులు వుండలేదు. నేను పెద్దపెద్ద దేశాల్లో స్వయంవరసభల్లో వరమాలల నుపేక్షించాను. నీవు నన్ను ఉపేక్షించా లనుకుంటున్నావా?......నా యీ కల్పితమైన దెబ్బలాటలు యింత చిన్నతనంనుంచే మొదలైనాయి. ఒకరోజు నవ్వుతూనే వుడికించడానికి మీాదపడ్డాను. నేను నా మనసులో అనుకున్నాను. నేను వచ్చీ పోయే దారిలో ఆమె ఎందుకు కూర్చున్నది? ఒకవేళ ఆమెకు ఏకాంతమూా, నిర్మానుష్యప్రదేశమూా నచ్చితే వేరేజాగాను చూచుకునేది. నేను ఆమెను క్రీగంట చూచినట్టుగా చూడలేదు. ఇక్కడ అప్పుడప్పుడు దృష్టిలో పడిందేకాని, నాలుగుకళ్ళు అక్కడ కూడటానికి ఆమె వొప్పలేదు.

కాని, యింతకంటె మించి ఒక పరీక్ష జరిగిపోయింది. ఇంతకు క్రితం నేను సాయంకాలం కాగానే నా పనిని ముగించుకొని ఆ పంచవటీ మార్గంగుండా రోజూ ఒక్కసారి

మాత్రమే ఇంటికి వెళుతుంటాను. పైగా ఇప్పుడు ఒకసారి కంటే అనేకసార్లు రావడం, పోవడం అవుతున్నది. ఆమె వయసే అంత. నా యీ వ్యవహారం జియోలాజీకి సంబంధించినది కాదని ఆమె తెలుసుకో గలిగింది. యిదంతా చూచిన తరువాతకూడా ఆ తరుణి తన స్థలాన్ని మార్చనే లేదు. నా సాహసంకూడా పెరిగిపోయింది. ఒక్కొక్క రోజు సాహసం వెనుక ఓరకంటగా చూడటంవల్ల తెలుసుకున్నా—అచిర నేను వెళ్ళేప్పుడు చూస్తుంటుందని. నా దృష్టి పడగానే తనదృష్టిని డైరీమీదకు వాల్చేసుకుంటుంది. ఆమె డైరీ వ్రాయడంలో మొదటలో వున్నంత వేగం లేదనే సందేహంకూడా నాకు కలిగింది. నా వైజ్ఞానిక బుద్ధిలో ఆమె మానసిక రహస్యపు దేవులాట నిదుర లేచింది. నేనూ తెలుసుకున్నాను. ఆమె ఒకానొక పురుషునికోసం తపోవ్రతం పూనిందని; అతనిపేరు భవతోష్. అతడు విదేశాలనుండి వచ్చిన తరువాత ఛపరాలో అసిస్టెంటు మేజిస్ట్రేటు చేస్తున్నాడు. అంతకుముందు స్వదేశంలో వుండగా వీరిరువురిప్రణయం గంభీర రూపం దాల్చింది. కాని, అతను వ్యవహర్త కాగానే ఏదో ఆకస్మికమైనబాధ అడ్డు నిలచింది. సంగతేమిటో తెలుసుకోవలసివుంది—ఇందులో కష్టమేమీ లేదు! ఎందుచేతనంటే పాట్నా విశ్వవిద్యాలయంలో కేంబ్రిడ్జిలోని నా స్నేహితుడొకడున్నాడు బంకిమ్.

నేను అతనికి జాబు వ్రాశాను: బీహార్ సివిల్ సర్వీసులో ఎవరైనా భవతోష్ మజుందార్ వున్నారా? అతని గురించి కన్యపక్షంవాళ్ళవల్ల అతను సత్పాత్రుడని విన్నాను.

నా మిత్రుడొకడు బలవంతపెట్టాడు. నేను అతని కుమార్తె కోసరం వివాహ బంధంలో పడటానికి ప్రయత్నించేదా? దారి సరిగా వుందా లేదా? మొత్తం మొదటినుంచి చివర వరకు నాకు రాసిపంపు.

అక్కడనుండి జవాబు వచ్చింది: దారి మూసివుంది. ఇంకా ఒకవేళ వారి విషయంలో విశేషమైన కుతూహలం వుంటే విను—

కాలేజీలో చదివేకాలంలో నేను డాక్టర్ అనిల్ కుమార్ సర్కార్‌యొక్క శిష్యుణ్ణి. అతనిలో అసాధారణమైన విద్వత్తువుంది. బాలలవంటి సరళత్వముకూడావుంది. అతని ఇంటికి ఒక ప్రామాణికమైన వెలుగు అతని కూతురు బిడ్డ. ఆమెను చూస్తేనే అర్థమాతుంది; సరస్వతీదేవి ప్రసన్నమై కేవలం విద్యే కాకుండా రూపాన్నికూడా ఈ లోకంలో ఆమెకు ప్రసాదించినట్టు. ఆపైశాచి భవతోష్ వారి స్వర్గధామంలో ప్రవేశించాకు. వాడి స్వభావం చాలా చురుకైంది. వాడి మాటల ధోరణికూడా ధారాప్రవాహం. మొదట అతనిమీద అధ్యాపకులైన మహోదయ్‌గారు ముగ్ధులయ్యారు. తరువాత అతని మనుమరాలు ఆతనిపట్ల మోహబంధిత అయింది. వారి పరిస్థితిచూచి మాలో వ్యాకులత ప్రారంభమైంది. కాని, ఏమి చెప్పాలన్నా సంభవం కాదు. బంధుత్వంకూడా స్థిరమైంది. కేవలం విదేశంపోయి సివిల్‌సర్వీసులో ఉత్తీర్ణుకై రావడంమాత్రమే ఆలశ్యం; అతని విదేశపు చదువునకుఅయిన ఖర్చులుకూడా మహోదయ్‌గారే భరించాల్సివచ్చింది. భవతోష్‌కు నెమ్మ

చేస్తుండేది—మేము భగవంతుడిని ప్రార్థించేవాళ్ళం వీడు నిమోనియాతో చస్తే బాగుండునని. కాని, వాడు చావ లేదు. పైగా పేస్సై వచ్చాడు. భారతదేశం వచ్చిన తరువాతనే అతను భారత ప్రభుత్వ వున్నతాధికారి కుమార్తెను వివాహం చేసుకున్నాడు. లజ్జా, క్షోభలతోటి డాక్టరు మహోదయ్ తన కార్యక్రమం వదిలేశాడు. మర్మహాతుడై తన కుమార్తెను తీసుకొని అంతర్ధాన మైపోయాడు. ఆ తరువాత నుంచి వారియొక్క సంగతే తెలియదు.

జాబు చదువుకొని ఈ అమ్మాయిని ఈ దుస్థితినుంచి వుద్ధరించవలసిందేనని దృఢ సంకల్పం చేసుకున్నాను; జీవితపు విచారకర విషాదంనుంచి ఈమెకు ముక్తి కలిగించవలసిందేనని.

ఈమధ్య అచిరతో మాట్లాడాలని నా మనసు పరితపిస్తోంది. నేను వైజ్ఞానికుణ్ణి కాకుండా, సాహిత్యపరుణ్ణయితే తూర్పు బెంగాలులో వుండేవాణ్ని గాకుండా, పశ్చిమ బెంగాలులో వుండేవాణ్ణి అయినట్టయితే యీ మాదిరిగా నా నోరు ఏమాత్రం కట్టడివుండేదిగాదు. బెంగాల్ అమ్మాయి వల్ల భయంగానేవుంది. ఎందుచేతంటే నేను బెంగాలమ్మాయిలను గుర్తుపట్టలేను. నాకో నిర్ధారణ వున్నది. అపరిచిత మైన పురుషులకు బెంగాలు హిందూస్త్రీల ముంజేతులు మాత్రమే బయటకు కనపడతాయని, ఒకవేళ మొండిగా మాట్లాడాలని వెళితే వారి పవిత్రత నష్టపడుతుంది. ఇక్కడ పనిలో ప్రవేశించేముందు కొద్ది రోజులవరకు కలకత్తాలో వుండి వచ్చాను. నా బంధువర్గంలో అక్కడివార్ని చూచి

వచ్చాను. సినిమాలచుట్టూ తిరిగేవాళ్ళు, సింగారాన్నే అంటిపెట్టుకుని వున్నవారి దేముంది; పోనీండి. కాని, అచిరతో పరిచయ మయ్యేప్పుడే ఎలా అనిపించిందంటే, ఆమె ఈ వర్గానికే దూరమని. ఎలాగో ఈ ఆధునిక కాలానికి దూరంగా నిలచి, తన నిర్మల ఆత్మను మర్యాదతో గడిపే అభిలషణీయ అని, ఏ ప్రకారంగా ఈమెతో సవ్యంగా మాట్లాడ నారంభించాలా అని ఆలోచిస్తున్నాను.

ఈమధ్య ఆ దరిదాపుల్లో ఒకటీ - రెండూ దోపిడీలు కూడా జరిగాయి. ఈ విషయంలో రాజాసాహెబ్ గారితో చెప్పి కాపలా ఏర్పాటు చేయించేదా అని అచిరను అడగనా; ఒకవేళ ఏ ఇంగ్లీషువనితో అయితే - కోరని ఈ సహాయాన్ని మూర్ఖతనుకుంటుంది. మెడ వంకరగా పెట్టి అనేది 'అది నేను ఆలోచించవలసిన మాట' అని! కాని, ఒక బెంగాల్ అమ్మాయి ఈ మాటను ఏరూపంలో తీసుకుంటుంది. దీనియొక్క అనుభవం నాకు ఏమీ లేదు. చాలా కాలంవరకు బెంగాలుకు బయటనే జీవించటం చేత నా మనసుకు కొంత విదేశీయ సంస్కారం ఏర్పడింది.

పగటి వెలుగు అయిపోబోతుంది. ఇప్పుడు అచిర ఇంటికి పోబోయే సమయం అయింది. మరి వాళ్ళ తాతయ్య ఆమెను తీసుకవెళ్ళడానికి రావచ్చు. ఇంతలోనే సాహసం!! నేనేం చూస్తున్నాను? యెవడో బద్మాష్ అచిర చేతిలో నుంచి హేండుబేగూ, డైరీ, లాక్కొని పారిపోతున్నాడు. అదే క్షణంలో నేను చెట్లచాటునుండి బయటకు వచ్చి అచిరతో చెప్పాను—"మీరు గాభరా పడకండి!" తిరిగి నేను

ఆ బద్మాష్ మీాద విరుచుకుపడ్డాను. వాడు బేగ్, డైరీ, వదిలేసి పక్కగా నిలబడ్డాడు. నేను సామానును తీసుకవెళ్ళి అచిరకు జాగ్రత్తగా యిచ్చాను.

ఆమె అన్నది—"అదృష్టంవల్ల మీారు—"

నేనన్నాను—"అలా అనకండి. ఒకరకంగా అదృష్టం నాదే. అందువల్లే ఆ బద్మాష్ వచ్చాడు."

"యేమిటీ విషయం? అర్థంకాలేదు!"

"విషయం అదే! వానియొక్క సహాయంవల్లనే మొదటి సంభాషణ అయిపోయింది. ఇన్ని రోజులనుంచి యేరకంగానూ నేను నిర్ణయించలేకపోయాను; మీాతో సంభాషణ యెలా ప్రారంభించాలో."

"మరి వాడు దొంగకదా?"

"కాదు. వాడు దొంగకాడు — వాడు నా అంగ రక్షకుడు."

ఆమె పోకచన్నె చీరకొంగు కోరంచును పంటినుంచు కొని కిల కిల నవ్వేసింది. ఆహా! యెలాంటి మధుర స్వరం! నిర్ఝర ప్రవాహంలోని సుంద్రమైన, సొగసైన బొంగరాళ్ళయొక్క తియ్యని గానమేగదా!! నవ్వు ఆగిన తరువాత ఆమె అన్నది—"ఇది నిజమే అయితే భలేమజాగా వుండేది."

"మజాసుండేదా? యెందువల్ల?

"యెవరిమీాద దాడి జరిగిందో; వారికోసం ఇలాం టిదే ఒక కథ నేను యెక్కడో చదివాను."

"మరి, అడ్డుపడినవారి కేమవుతుంది?"

"వారిని ఇంటికి తీసుకపోయి తేనీరు సేవింపజేయడం అవుతుంది."

"మరి ఇలా మాయగా అడ్డుపడినవారికే యేమవుతుంది ?"

"వారికి యే వస్తువూ అవుసరంలేదు. వారయితే కేవలం సంభాషించడం కోసరం — మొదట మాట కోరుకున్నారు. కాని, అంతకుముందూ, తరువాతా, రెండవ, మూడవ, నాల్గవ మాటలదాకా దొరికాయి."

"లెక్కిస్తున్న సంఖ్యమాత్రం అకస్మాత్తుగా ఆగిపోదుగదా ?"

"యెందుకు, ఆగటం యెందుకు ?"

"మంచిది ! ... చూడండి ! ఒకవేళ మీరయితే మొదటిమాట ఏమని అడుగుతారు ?"

"నేనైతే అడుగుతాను; ఇక్కడ అడవి అడవంతా కంకర రాళ్ళతో యెందుకు ఆడుతున్నారు? ఇప్పటికి మీ వయసెంత ?"

"అయితే యెందుకడుగలేదు ?"

"భయమేస్తుంది ."

"భయం ? నావల్ల ?"

"మీరు పెద్దవారు. తాతగారివల్ల నేను కొంత విన్నాను మీగురించి. ఆయన విదేశయాత్రల్లోని తమ లేఖ చదివారు. ఆయన ఏది చదువుతాడో దానిని నాకు తెలియచేయడానికి ప్రయత్నం చేస్తారు."

"నా లేఖకూడా తెలియచెప్పాడా, ఏం ?"

"అవును ప్రయత్నమయితే చేశాను. కాని అందులో లాటిన్ పేర్లు నింపి చంపడం చూసి నేనే చేతులు జోడించి ఆయనతో అన్నాను—తాతయ్యా దీన్ని పుంతనియ్యండి. దీనికంటే నేను ఆ 'క్వాంటమ్‌థియరీ' పుస్తకం చదవటానికి తేనా? అని."

"అదయితే అర్థం చేసుకుంటాను."

"క్షుద్దిగాకూడా కాదు. కాని, మా తాతగారికి ఏదో కొంత నిశ్చిత నిర్ధారణ ఏర్పడింది. ముత్తంమీద అందరూ కొంతలో కొంత తెలుసుకుంటారని, ఆయనకున్న యీ నిర్ధారణను భంగపరచటం నాకు మంచిదనిపించదు. ఆయన ఇంకొక ఆశ్చర్యకరమైన నిర్ధారణ చేసుకొని వున్నాడు. ఆయన ఇప్పటికీ స్త్రీలబుద్ధి పురుషులకంటేకూడా అధిక తీవ్రమైనదని, ఇందువల్ల నాకు భయంగా వుంటున్నది. 'టైమ్‌స్పేసు'కు సంబంధించిన వ్యాఖ్యలు నేను తప్పనిసరిగా వినవలసివస్తుంది. అసలుమాట ఇంకోటుంది; ఆడపిల్లల గురించి ఆయన మనస్సులో అనంతమైన స్నేహం, కరుణ వున్నాయి. అమ్మమ్మ బ్రతికివున్నప్పుడు, యెక్కడయినా ఆమె ఏదయినా గట్టిమాట వదలివుంటే ఆయన ఆమెను నోరు మూయించేవాడు. స్త్రీలయొక్క తీక్ష్ణమయిన బుద్ధి యెక్కడిదాకా చేరగలదు; దీనికి ప్రత్యక్ష ప్రమాణం ఆయనకు అమ్మమ్మవల్ల దొరకలేదు. ఇప్పుడు నేను ఆయనను హతాసపును చేయజాలను. నేను ఆయనవల్ల చాలా విన్నాను. కాని, ఏమీ తెలుసుకోలేకపోయాను. ఇప్పుడు ఇంకా చాలావింటాను. కాని, ఏమీకూడా తెలుసుకోలేను."

అచిర ఇలా చెబుతూ చెబుతూనే కన్నీరు పెట్టింది. నా మనసు కోరుతున్నది — ఈ మాటా మంతి తొందరగా ముగియకుండా వుంటే చాలా బాగుంటుందని. వెలుగు పూర్తిగా తగ్గిపోయింది. ఆకాశంలో సంధ్యవేళ మొదటి చుక్క మెరయనారంభించింది. సంథాలీల స్త్రీజనం పుల్లలేరుకొని ఇళ్ళకు వెళ్ళుచున్నారు. వారి పాటలు దూరం నుండి వినిపిస్తున్నవి.

ఇంతలో కొద్దిదూరంనుంచి పిలుపువచ్చింది — "అమ్మాయ్! ఎక్కడమ్మా నీవూ? చీకటిపడుతోంది గదమ్మా. ఇవ్వాళ రేపు కాలం బాగాలేదు."

"నిజంగా తాతగారూ! ఇందువల్లే యివ్వాళ నేను రక్షకుణ్ని నియమించాను."

అధ్యాపక్ మహోదయ్ సమీపానికి రాగానే నేను ఆయన పాదాలు తాకి ప్రణామం చేశాను. ఆయన చాలా సంతోషించాడు. నేను నా పరిచయాన్ని అందించాను, "నాపేరు నీలమాధవ సేన్‌గుప్తా."

వృద్ధ ప్రొఫెసర్ ముఖవర్చస్సు మెరసిపోయింది. అన్నాడు —"మంచిది. మీరేనా డాక్టర్ సేన్‌గుప్తా? మీరు యిప్పుడుకూడా యువకుడిలాగానే కనిపిస్తున్నారు!"

నేనన్నాను — "అవునండి. నిజంగా యువకుణ్ణే. నా వయసుకూడా యింకా ముప్పైఆరుకు ఎక్కువ లేదు."

అచిర యిందాకటినుంచి రే మధుర కంఠధ్వనితో నవ్వేసింది. ఆమె నా మనసులో యిబ్బడి ఝుంకారంతో సితారా మీటేసింది. ఆమె అన్నది —"మా తాతయ్యకు

ముందు ప్రపంచంలోనివాళ్ళంతా పిల్లలే! తాతయ్యమాత్రం అందరికీ దళనాయకుడు."

ప్రొఫెసర్‌గారు అన్నారు —"దళనాయకుడు? ఈ కొత్తపేరు ఎక్కడనుండి వెదుక్కొచ్చావ్?"

"తాతయ్యా,మనకొక ప్రియశిష్యుడున్నాడు, కుండనమల్ అగ్రవాల్. నాకు మామిడికాయపచ్చడి సీసాల్లో నింపుకువచ్చి యిస్తూవుంటాడు. నేను అతన్ని అడిగి తెలుసుకున్నాను."

ఆయన అన్నారు —"డాక్టర్ సేన్‌గుప్తా, తమతో పరిచయమయింది. ఇప్పుడు మీరు మా వెంట రాకతప్పదు."

అచిర మధ్యలోనే చెప్పుకొచ్చింది, "ఏమీ చెప్పవలసిన అవసరంలేదు తాతయ్యా — వారు రావడానికి సిద్ధంగానే వున్నారు. నా వల్ల ఈయన తెలుసుకున్నాడు,మీరు ప్రపంచమంతటా వున్న గంభీర తత్వాలను వ్యాఖ్యచేస్తారని. ఆయన కూడా అయిన్‌స్టీన్ భుజాలమీద ఎక్కి స్వారీచేస్తాడు."

నేను లోలోపలే అనుకున్నాను;

—"ఓహో! ఏలాంటి పెంకిపిల్ల!"

ప్రొఫెసర్‌గారు చాలా ఉత్సాహంతో అన్నారు — "అయితే మీరు 'టైంస్పేసు' కు సంబంధించి—"

నేను జంకుతూ అన్నాను, "కాదండి, నాకు 'టైంస్పేసు' కు సంబంధించి ఏమీ తెలియదు. నాకు తెలియచెప్పే ప్రయత్నంచేసినా మీ టైం అంతా వ్యర్థమవుతుంది."

ఆయన అన్నారు —"టైం! టైంకు తక్కువేముంది.

మంచిది ఒక్కపని చెయ్యి, యీ రోజు యింటివద్ద భోజనం చెయ్యండి. ఏం? సరేనా?"

నేను ఉత్సాహంతో ఉప్పొంగి 'సరే! సరే!' అనేవాడ్నే; కాని, మధ్యలో అచిర కల్పించుకుంది. "తాతయ్యా! నేను పూరకే అంటున్నాను. మీరు ఒక్కోసారి పిల్లలకంటే మహా ఇదై పోతారు. మీకు సమయాసమయాలు తెలియవు. తెలుసుకోకుండానే యితరుల్ని ఆహ్వానించి నన్ను యిబ్బందిలో పెడతారు. ఈ అడవిలో ఏమన్నా దుకాణాలున్నాయా? వీరు విదేశీడిన్నర్లు అలవాటుకలవారు. నన్ను ఎందుకని ఈయనముందు అవమానం చెయ్యాలనుకున్నారు? కనీసం గొత్తను, చేపల్ను సిద్ధంచేసుకోవాలి గదా?"

"మంచిది. మంచిది– అయితే మీరు చెప్పండి, మీకు యెప్పుడు తీరుతుందో?"

"తీరుబాటయితే నాకు రేపయినా అవుతుంది. కాని, నేను అచిరాదేవికి కష్టంకలిగించదలచలేదు. నాకేమో అడవులు, కొండలు తిరగవలసివస్తుంది. అందుకని నేను నా వెంట జోలీలో, బిళ్ళపకోడి, అరటిపండ్లు, టమాటా, శనగలు, ఆకుకూరలు ఇంకా ఒక్కోసారి వేరుశనగకాయలు కూడా వెంట తీసుకెళతాను. నేను ఫలహారానికి సామాను తీసుకొస్తూవుంటాను. అచిరాదేవి తనచేతో పెరుగూ, బిళ్ళపకోడీ నాకు తినిపిస్తుంది. మీరు యింతటితో రాజీపడితే మరలా మరో మాటే లేదు."

"వద్దు తాతగారూ! ఈతని మాటలను విశ్వసించ వద్దు మీరు. 'బెంగాల్ భోజనంలోని విటమిన్సు' పేర ఓ వ్యాసం వ్రాశారుగాదూ! అది యితను చదివాడు. అందు వల్ల మిమ్మల్ని సంతోషపెట్టాలని ఇతను ఈ వస్తువులపేర్లు ఏకరువుపెట్టాడు."

నేను ఆలోచించాను. ఇదీ బాగానేవుంది. ప్రొఫెసర్ గారి విటమిన్ సంబంధమైన లేఖ ఎప్పుడైనా నేను చదివున్నా దీనికీ దానికీ ఏమీ సంబంధం లేదు. ఇప్పుడు తిరస్కరించడం ఎలా? విషయం చెప్పినా ఏదో అనేసింది.

"అయితే మీరు ఆ వ్యాసం చదివారా ఏం?"

నేనన్నాను—"చదివానో, లేదో, అందువల్ల ఏమీ కాదు. అసలువిషయం అది."

"అసలు విషయం యిది. ఏమంటే రేపుమాత్రం భోజనానికి అన్నీ దొరుకుతాయి—జీలి, పక్షి, అదీ—యిదీ, యిష్టమొచ్చిందంతా, ఇందువల్ల—ఈవేళప్పుడు అరటిపళ్లు, టమాటాలగురించి జపంచేస్తున్నారు. ఏం? ఎవరన్నా ఈ శరీరం చూచి అనగలరా? వట్టి శాకాహారంతో పెంచిన శరీరం యిదని? తాతయ్యా! మీరు అందరిమీదా తొందర పడి విశ్వాసం వెలిబుచ్చుతారు! ఇప్పటిదాకా నా మీద కూడా. ఇందువల్ల సంతోష సందర్భానకూడా ఏమనడానికీ సాహసించలేను."

అలా ముచ్చటించుకుంటూ మేము వారి ఇంటివైపు నడచిపోతున్నాం. ఇంతలో అచిర ఎకాఎకిని అనేసింది— "మీరు ఇంక మీ బంగళాకు వెళ్ళండి."

"ఏం? నేను మిమ్మల్ని మీ యింటిదాకా పంపిద్దా మనుకున్నాను."

"ఇల్లు యిక్కడేవుంది. మీరుగనుక చూస్తే బెంగాలీ స్త్రీలకు ఇల్లు చక్కగావుంచడం కూడా రాదంటారు. రేపు అయితే దొరల యిల్లల్లే అలంకరించి వుంచుతాను."

ప్రొఫెసర్ గారన్నారు – "మీరంతగా పట్టించుకోకండి, డాక్టరు గుప్తా! ఆమె స్వభావం అది. కాకపోయినా అచిర అతిగా మాట్లాడుతున్నది. ఇక్కడ వంటరితనంగా జీవితంగడుపుతున్నందువల్ల తన మాటలతో నా మనసు నిబ్బరంగా వుంచేందుకే అలా మాట్లాడుతుంటుంది. ఇక్కడ ఇది ఈమెకు అలవాటయిపోయింది. ఎప్పుడన్నా మౌనంగా వున్నదీ అంటే ఇల్లంతా నిర్మానుష్యంగా గోచరిస్తుంది. నా మనసులోకూడా అంతే. ఇక్కడ ఈ విషయం తోటివాళ్లకు తెలుసు. నాకు మాత్రం ఈ విషయం ఎవరయినా అపార్థం చేసుకుంటారని నాకు భయంవేస్తూవుంటుంది."

వృద్ధ ప్రొఫెసరు కంఠాన్ని కౌగలించుకొని, అచిర అన్నది– "అనుకోనివ్వండి తాతయ్యా! నిందలనుంచి ఎక్కువగా రక్షింపపడదలచుకోలేదు నేను. ఎందుకంటే మరలా అదీ యిష్టంలేనిదే అవుతుంది, మనసును సుఖపెట్టలేనిదే అవుతుంది."

ప్రొఫెసర్ గారు సగర్వంగా అన్నారు –"చూచావా డాక్టర్ గుప్తా! మా అమ్మాయి మాట్లాడ్డంకూడా తెలుసుకుంది. ఇటువంటి అమ్మాయిని నేను ఎక్కడా చూడలేదు."

"మీరు యిలాంటి అమ్మాయినే చూడలేదు. నేనూ మా తాతయ్యలాంటి తాతయ్యనూ యెక్కడా చూడలేదు."

నేనన్నాను — "ప్రొఫెసర్ గారూ, ఈరోజు వెళ్ళి పోయేముందు ఒక వాగ్దానం చెయ్యండి."

"ఏమిటి?"

"మీరు యెన్నోసార్లు నన్ను మీరు – మీరు అంటు న్నారో, అన్నిసార్లూ నా మనసు బాధపడింది. మీరు నన్ను 'నువ్వు' అనండి. నాకు అదే స్నేహమూ, గౌరవమూ, గౌరవసూచకము అవుతుంది. మీవద్ద నన్ను నువ్వు అనే శ్రేణిలోకి తీసుకుంటే మీ మనుమరాలుకూడా నాకు సాయ కారం చేస్తుంది."

"ఓహ్హో! అతి, అయిపోయింది? మీరు గొప్పవారు గదా? మేము ఎలా సాహసించగలం. హఠాత్తుగా యింత పైకి యెలా పోగలం. కొద్దిరోజులు పోనియ్యండి. మిమ్మల్ని ఈ డిగ్రీలో చూడటం మరచిపోయింతరువాత అంతా అలాగే అవుతుంది. కాని తాతయ్యమాట వేరు. ఆయన అయితే యిప్పుడే మొదలుచేస్తాడు. తాతయ్య చెప్పినట్టు నీవు రేపు మా యింటికి భోజనానికిరావాలి. వచ్చి, ఒకవేళ అచిర చాపలపులుసులో ఉప్పు ఎక్కువవేసినా సరే మంచిమనిషి లాగా తినెయ్యాలి. తరువాత అనాలి; 'వహ్వా! ఎంతబాగా చేశారు' అని."

ప్రొఫెసరుగారు నా భుజంమీద స్నేహపూర్వకంగా చెయ్యివేస్తూ అన్నారు — "ఒకవేళ నీవు కొంతకాలంక్రితమే మా అమ్మాయిని చూచినట్టయితే, నీకే తెలిసుండేది.అసలు

ఆమెది యెంత ఎక్కువసిగ్గు స్వభావమో! మాట్లాడడం ఆమె తన కర్తవ్యంగా భావిస్తే యెంత అతిగా మాట్లాడుతుందో."

"చూడండి గుప్తా, మా తాతయ్య నన్ను యెటువంటి తియ్యనిమాటలతో యెత్తిపొడుస్తారో! ఈ కళ కుంచెతో కొట్టినట్టే! యింతకంటె వివరంగా అనెయ్యొచ్చుగా, నువ్వు చాలా మొండివని, చాలా పోచుకోలువని, నా కిది అసహ్యమని. కాని ఇప్పుడు మీరు నన్ను తేలికచేస్తారా, సమర్థిస్తారా? ఇటువంటి సమయంలో మీరుఏమిచేస్తారో చెప్పండి."

"మీ ఎదురుగా అనను."

"మీ ఉద్దేశం, ఇంతకంటే కఠినమౌతుంది!"

"మీరు నా మనసు తెలుసుకున్నారుగదా?"

"అంతవరకుంచండి. ఇప్పుడు మీరు మీ యింటికి దయచేయండి."

ఒకమాటు బాకీవుండిపోయింది. రేపు మీ యింటి దగ్గర ఆహ్వానం వుందిగా. అది నా నూతన నామకరణం కోసం. రేపటినుంచి నవీనమాధవ పేరువుండి — డాక్టర్ సేన్ గుప్తా పేరు వదిలిపోతుంది. సూర్యుడిదగ్గరకుపోయినందువల్ల ధూమకేతువు తోక యెగిరిపోయి, కేవలం మొండెం మిగిలినట్లు."

"అయితే 'నామకర్త' అనండి, నామకరణం అని యెందుకంటారు?"

"మంచిది. అదే నిజం."

యిలా ఆ ప్రారంభదినం ముగిసింది.

వృద్ధావస్థయొక్క ప్రశాంత సౌందర్యంలో ఆ సౌందర్యమూర్తి తన రెండుకళ్ళు ఎలాగో, అలాగే మమ్మల్నాశీర్వదిస్తాడు. చేతిలో పాలిష్ చేసిన చేతికర్ర, మెడదాకా శాలువ, రేషన్ శిల్కు చొక్కా, నెత్తిమీద పలుచబడిన తెల్లని జుట్టు, ఈయన పోషణలో మనుమరాలిచేతియొక్క నేర్పరితనం శుభ్రంగా కనుపిస్తున్నది. ఈ ఆయన అతి లాలన యెందుకు సహిస్తాడూ అంటే అది కేవలం ఈ అమ్మాయిని సంతోషంగా వుంచడంకోసరమే.

నేను నా వైజ్ఞానికపు దేవులాట కార్యక్రమం ఒక ప్రక్కనపడేశాను. ఈయన విషయాలు వెదికి తెలుసుకోవటంలోనే మిళితమైపోయాను. ప్రొఫెసరుగారి పేరు నేను అనిల్ కుమార్ సర్కార్ అనే వుంచుతాను. ఆయన పూర్వపురోజుల్లో కేంబ్రిడ్జి యూనివర్శిటీ పి. హెచ్. డి. లలో ఒకరు. కొన్ని మాసాలక్రితం. ఒక చిన్ననగరంలోని కాలేజీ అధ్యక్షపదవిని వదిలేసి ఇక్కడకు వచ్చారు. ఎస్టేట్ యొక్క పాతది, ఖాళీసిం డాక్ బంగళా తీసుకొని, సొంత ఖర్చులతో వుండవీలయేట్లు బాగుచేయించుకున్నారు. చారిత్రకభాగంయింతే. మిగిలింది బంకిమ్ జాబు చూచి తెలుసుకున్నందువల్ల పని అయిపోయింది.

నా కథయొక్క ఆదిపర్వం సంపూర్ణమయింది. చిన్న కథయొక్క ఆద్యంతాలలో పెద్ద విశేషమయిన నవ్యత్వాసము వుండదు. మాటలు మూటకట్టి చెప్పేవంటి స్వభావం

వదిలేస్తా... యీ విధంగా దాని స్వభావం నష్టపరచాలని కోరుకోను.

అచిరతో తోడు తోడుగా మాట్లాడే యోగం సంక్షేమ మయింది. ఆ రోజు తనికా నది వడ్డున మా పిక్‌నిక్ జరిగింది.

ప్రొఫెసర్ గారు అమాయకపు పిల్లవానిలాగా నన్ను ప్రశ్నిస్తూ కూర్చున్నాడు. "నవీన్, నీ కింకా పెండ్లి అయినదా లేదా ?"

యీ ప్రశ్న ఎంతటి భావార్థమయిందంటే; యింకెవరయినా అయితే మనసులో వుంచేసుకునే వారు. కాని, నేను జవాబిచ్చాను. "లేదు, యిప్పటిదాకా లేదు."

అచిర దగ్గర ఏ మాటా నిలబడదు – ఆమె అన్నది – "ఇప్పటిదాకా అనే మాట ఆడపిల్ల తలిదండ్రుల దగ్గరఅనేది. వాస్తవంలో ఈ మాటకు అర్థమే లేదు."

"ఇందులో నా నిశ్చితమైన అభిప్రాయం వుందని ఎలా నిర్ణయించావు ?"...

"ఇది ఒక గణాంక సంస్థ. అదీగాక హాయ్యర్ మేధ మేటికున్నతో ఏదో అదీ – ఇదీ అనవలసింది కాదని మొట్ట మొదటనే తెలిసిపోయింది. ముప్పది ఆరేండ్ల అబ్బాయి అని లెక్కవేస్తే తెలిసింది. ఈ మధ్య కాలంలో కనీసం అయిదారు సార్లయినా మీ అమ్మ అనే వుంటుంది 'అబ్బాయ్ ఇంటికి ఒక కోడల్ని తెచ్చుకోవాలని. మీరు అనుంటారు 'అమ్మా దానికిముందు ఒక పెట్టెనిండా రూపాయలు తెచ్చుకోవాలనుకుంటున్నా'నని. అమ్మ కన్నీళ్ళు తుడుచుకొనిఊరు

కొని వుంటుంది. దాని తరువాత ఈ చట్టు తిరుగుడులో మీా క్కావలసినదంతా అయింది. యింకా పురి వకటే మిగిలి వుంది. ఆఖరికి ఈ ఎస్టేటులో మీాకు పెద్ద జీతం వచ్చే ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుందో అప్పుడు, ఒకసారి మళ్ళీ మీా అమ్మ అంటుంది. 'అబ్బాయీా, యిప్పుడన్నా పెళ్లి చేసుకోవాలి నాయనా, నా ప్రాణం యింకా ఎన్నాళ్ళు వుండబోతుంది ?'. అప్పుడు మీారంటారు కాబోలు 'నా జీవనం, నా విజ్ఞానం ఒక్కటి. పీటిని దేశంకోసం ధారపోస్తాను. నేను ఎన్నటికీ పెళ్ళి చేసుకోను' అని. హతాశురాలై అమ్మ మరోసారి కన్నీళ్ళు తుడుచుకుంటుంది కామోసు. మౌనం తోడు చేసుకుంటుంది. ఇప్పుడు చెప్పండయ్యా తమయొక్క ముప్పది ఆరు వత్సరాలు లెక్కించడంలో నేను ఏమయినా పొరపాటు పడ్డానా? ఒకవేళ అలా అయివుంటే చెప్పండి. సంకోచించాల్సిందేమీా లేదు."

ఈ అమ్మాయి సమక్షంలో ఏమి మాట్లాడినా అది ప్రమాదానికి పతరుగేమీా కాదు. కొద్ది రోజులూ అయింది. ఒక ఘటనా జరిగింది. ఈ క్రమంలోనే అచిర నాతో అన్నది—

"మన దేశంలో ఆడపిల్లల్ని జీవన సహభాగినులుగా చూస్తారు. ఎవరికైతే తమ సంసారం, తమ పనిపాటల్నూ - ఈ విషయంతో సంబంధం లేదో, వారికి ఈ దేశంలోని ఆడపిల్లలు పనికిరారు. కాని, ఎవరైతే విదేశాల్లో విజ్ఞానార్జన చేస్తారో, వారికి వుపయుక్తమైన తపస్వినులు జీవన సహభాగిని రూపంలో లభ్యమౌతుంటారు ఎలాగయితే ప్రొఫెసర్ జూలియో క్యూరీకి భార్యగా మదామ్ క్యూరీ అలా. అయితే

మరి, మీ కా దేశంలో వున్న రోజుల్లో ఏ అమ్మాయీ దొరక లేదా ?"

అచిర యిలా అనేసరికి కయ్యరీన్ మాట గుర్తు కొచ్చింది. లండన్‌లో వున్నప్పుడు తోడు తోడుగా పని చేసింది. యిక్కడ రీసెర్చికి సంబంధించిన నా పుస్తకాల్లో ఒకదానిలో నా పేరుతో పాటు ఆమె పేరు కూడా ముద్రించి వుంది. అచిర యొక్క మాటను స్వీకరించవలసి వచ్చింది. ఆమె అన్నది— "ఆమెతో నీకు పెళ్ళి ఎందుకని కాలేదు ? ఏం ? ఆమె యిష్టపడలేదా ?"

మరలా యీ మాటను కూడా స్వీకరించాల్సి వచ్చి నది "అవును ఆ ప్రస్తావన ఆమె వైపునుంచే వచ్చింది."

"అప్పుడూ"

"నాకు భారతదేశంలో వున్న పని కేవలం విజ్ఞాన చర్చయే కాదు. వేరే కూడా వుంది."

"విషయం ?......ప్రేమ సాఫల్యం మీ వంటి సాధకుల కోరిక మాత్రం కాదు. ఆడపిల్లల చరమలక్ష్యం వ్యక్తిగతమే, మీవంటి వారియొక్క లక్ష్యం ఆ హద్దు నుంచి సమాజం వైపు."

యిందుకు జవాబు ఆ కాలంలో నా వద్ద కనపడలేదు. నేను పూరుకోవడం చూచి అచిర అన్నది. "బెంగాలు సాహిత్యం మీరు చదవరనుకుంటాను. కచ–దేవయానీ కవిత ఒకటుంది. అందులో యీ విషయముంది. ఆడపిల్లల పని పురుషుల్ని కట్టివెయ్యడం– పురుషుల వ్రతం నారీమణుల ఆ కట్టు త్రెంచుకొని అపరలోక మార్గం వెదకటం.

కచుడు దేవయాని అవరోధాల్ని వుపేక్షించి బయలుదేరాడు. మీరు కూడా అమ్మ మాట వినకుండా బయలుదేరారు. మాట ఒకటే అయింది. స్త్రీ పురుషులలో చిరకాలం నుంచి వస్తున్న ద్వంద్వత్వంతో మీరు విజయులైనారు. మీది పౌరుషవంతమైన విజయం. ఆడవాళ్ళని ఏడవనివ్వండి. వాళ్ళ ఆ యేడుపును మీరు తమ పూజానైవేద్యాలుగా తీసుకోండి. దేవతలకోసం నైవేద్యం అందించడం అవుతున్నది. కాని, దేవతలు మాత్రం నిరాశక్తులుగానే వుంటున్నారు.

ప్రొఫెసరుగారు ఈ ఆలోచన మూల లక్ష్యాన్ని ఒక రకంగా, నిజంగా అర్థం చేసుకోనే లేదు. ఆయన సగర్వముగా అన్నారు— "నా మనుమరాలు నోటినుండి గంభీర సత్యం కూడా ఎంత సునాయాసంగా వెలువడుతుంది! ఎవరైనా బయటవాళ్లు వినుంటే ?—" ఒక రకంగా ఆయన భయం లోకులు ఏమైనా పొరపాటుగా అర్థంచేసుకుంటారేమో నని.

అచిర అన్నది— "తాతయ్యా! అపరిచిత వ్యక్తి ఆడపిల్లల దిట్టతనాన్ని సహించలేడు. ఇందువలన నా గురించి మీరు సవ్యంగా అర్థంచేసుకోవటమే చాలు."

అచిర పెద్ద మాటలు కూడా పరిహాసయుక్తంగానేఅనేస్తుంది. కాని, ఈ రోజున ఆమె చాలా గంభీరంగావున్నది. నేను నా మనసులో ఒక అంచనావేశాను. ఒకవేళ భవతోష్ తన వివాహము గురించి భారత ప్రభుత్వంలోని ఒక వున్నతాధికారి కుమార్తెను వివాహం చేసుకున్నాడు. యిందులో స్వార్థం వుందని తెలుసుకోలేక పోయాడు. బ్రిటిష్ ప్రభుత్వం శాస

నంనుండి దేశంయొక్క కార్య నిర్వహణలో శక్తి సామర్థ్యాలను పొందగలడు. కాని, అచిరను మోసగించడం అంత తేలిక గాదు. ఆమె మోసపోయేది కాదు. దీని ప్రామాణికం ఆ చింపివేయబడిన కవరులో దొరికిపోయింది.

అచిర మరలా అంది— "దేవయాని కచుడికి ఏమని శాపం యిచ్చిందో తెలుసా నవీన్ బాబూ ?"

"లేదు"

ఆమె అన్నది— 'నీ యొక్క జ్ఞానం, నీ సాధనయొక్క ఫలం, నీవు స్వయంగా అనుభవించలేవు. ఇతరులకు ధర్మం చేస్తూ వుండాల్సిందే' నాకు ఈ మాట యేదో ఆశ్చర్యకరముగా తోచింది. ఈ శాపం యూరపుకు ఎవరైనా యిచ్చివుంటే. యూరపు బాగుపడేది. ప్రపంచం యొక్క సామాగ్రి తమ యొక్క సామాగ్రితో సమానమేనని వొప్పుకొని వ్యవహారంలోకి తేవడానికి వారు లోభితనముతో చస్తున్నారు. ఏం తాతయ్యా ఔనా ?"

"నిజంగానే కాని ఆశ్చర్యమేమంటే ఈ మాటలన్నీ నీవు ఎలా ఆలోచించావు ?"

"నా యోగ్యతవల్ల మాత్రం కాదు. సరిగ్గా యిటువంటి మాటలన్నీ మీ నోటి గుండా విన్నాను. మీలో ఒక గొప్ప విశేష మున్నది. నిజంగా మీరో భోలేనాథ్! ఎప్పుడు ఏమన్నారో అంతా మరచిపోతారు. దొంగలకు దొంగ వస్తువుల మీద తమ ముద్రలు వేసుకోడంలో ఏమాత్రం, సంకోచం భయం, వుండదు."

నే నన్నాను "దొంగ విద్య కూడా చాలా గొప్ప

తనం కల విద్య.విద్య గురించి చెప్పండి, లేదా రాజ్యం గురించి చెప్పండి, అన్నీ సమానమే. పెద్ద పెద్ద చక్రవర్తులంతా పెద్ద పెద్ద దొంగలు. అసలు సంగతేమిటంటే; ముద్రలు వేసుకుండే ముందుగానే పట్టుబడేవారు తెలివితక్కువ వారు అనబడతారు."

అచిర అన్నది— "తాతయ్యకు తెలియదు; ఎంతో మంది ఈ మాటలు దృష్టిలోకి తీసుకొని పుస్తకాలు వ్రాశారు. ప్రసిద్ధతనూ సంపాదించారు. వేలాదిమంది వారి ఈ పుస్తకాలు చదివి ఆశ్చర్య చకితులయ్యారు. వారిని ప్రశంసిస్తున్నారు. నావంతు కూడా ఈ పూదిరి ప్రశంసలలోకే వస్తుంది. గుర్తుందా తాతయ్యా ! అప్పుడు కాలేజీలో నీవు నాకు కచదేవయాని కవిత వినిపించావు ? ఆ రోజునుంచే నేను మనసులోనే పురుషులను మంచి గౌరవ పురస్సరంగా స్వీకరించాను. కాని, అప్పుడప్పుడు నోరు విప్పి స్వీకరించలేను,"

"కాని, అమ్మాయి నేను ఎప్పుడూ మాటవరసకైనా స్త్రీలను చిన్నబుచ్చే మాట అనలేదు."

"మీరు అలా అనగలరా ? అంటే మీరు కూడా స్త్రీల పట్ల అంధ భక్తులే, మీ నోటిగుండా వారియొక్క ప్రశంస సాగితే నా మనసులోనే నవ్వుకుంటాను, ఆడపిల్లలు నిర్లజ్జితులై వొప్పుకుంటారు; చౌకబారు ప్రశంసలను స్వీకరించడం వారి స్వభావమై పోయింది."

ఆ రోజు జరిగిన సంభాషణల్లో హాస్యోచిత సంప్రదాయము మాత్రం కానరాలేదు. అందులో సంగ్రామ సూచనలున్నాయి, అచిరకు రెండు ఆశయాలున్నాయి. రెండు స్థలా

లున్నాయి, ఒకటి తన యిల్లు. రెండు ఆ పంచవటీ స్థలం, ఆమెతోటి నాకున్న పరిచయం సహజమైనదయిపోతూంది— ఆ పంచవటీ స్థలంలో నిర్జనత్వంలో, సరస సల్లాప సమయములో, చాతుర్యంగా నా జీవితంలోకి వచ్చే కొత్త సంఘటన గురించి లేవనెత్తాలని నేను నిర్ణయించుకున్నను. దాన్ని నిబ్బరించుకొని తీసుకొని పోతాను, అయితే అక్కడ ద్వారం మూసి వుండడం చూచాను. నా పరిచయం మొదట ఏ విధంగా మొట్టమొదట సంభాషణను ఎంచుకోలేకపోయిందో సరిగ్గా అదే విధంగా యిప్పుడు అచిర సమక్షంలో ఈ విషయం తేవడానికి నాకు మొదటి మాట దొరక లేదు.

నేను ఆమె చరమాభిలాష యొక్క లిహాతహాను తెలుసుకునే వుపాయం దొరక లేదు. ఆమె ఇంటివద్ద ఆమె నవ్వులతో నిండిన ప్రతిధ్వనిని విని ముందుకుపోవలసిన నా అడుగు నిజంగా ఆగిపోతుంది. యిదే విధంగా ఆ ఏకాంత ప్రదేశంలోని ఆమె మౌనత్వం, నా చంచలత్వాన్ని పూర్తిగా నిరోధిస్తుంది. ఒకొక్కక్క రోజు వారియింటివద్ద టీ త్రాగుతూ వున్నప్పుడు, ఒక హద్దు వరకూ మనసును విప్పే అవకాశం అవసరం కూడా లభిస్తుంది. అయితే అచిర వెంటనే బిగుసుకుపోతుంది. నేను ప్రమాద సమీపందాకా ప్రయత్నం చేస్తాను. ఆమె వాక్బాణాలు తగిలి మొద్దుతనం ఏర్పడుతుంది. నాకు నా మాట చెప్పుకునే అవుసరం కలుగదు. పరిస్థితి కూడా ప్రతికూలం అవుతుంది.

నా మనసుకు చాలా అశాంతి ఏర్పడింది. పనిలో ఏదో బాధ వచ్చి చేరుతోంది. మనసులోనే నా అశక్తతకు

సిగ్గుపడుతున్నాను. రాజుగారి దర్బారులో బడ్జెట్ మీటింగు వుంది. నా రిసర్చి విభాగానికి చెంది, మరికొంత డబ్బును మంజూరు చేయించవలసిన అవసరం వుంది. దాని విషయములో నేను రిపోర్టు రాయవలసి వుంది. అది సగంకంటె ఎక్కువ రాయలేకపోయాను.

అచిరకు ఈ విషయం నిశ్చయంగానే తెలుసు. విషయాలు నాకు మాత్రం సరిగా అర్థంకావడంలేదు. అచిర తాతయ్యతో అనేక విషయాలు చర్చిస్తూ ఆయనకు ఉత్సాహాన్నిస్తోంది — తాను మనసులో నవ్వుకుంటోంది. ఈ మధ్య వ్యవహార విషయాల్లో చర్చ జరుగుతోంది, దానికి చెంది ఎన్ని విరుద్ధమైన యుక్తులున్నాయో వాటి గురించి వ్యాఖ్యానిస్తున్నారు. ఈ తత్వాలోచన యొక్క ఉద్దేశ్యం నాకు తెలుసులెమ్మని; ఈ చర్చలు లోగానే విన్నాననిచెప్పి శలవు తీసుకొని విహారానికి వెళుతోంది. నేను బుద్ధూ(అమాయకుడు) మాదిరి వూరికే కూర్చుంటున్నాను. మధ్య మధ్య దర్వాజాల వైపు చూస్తున్నాను. ఒక సుగుణం ఏమంటే ప్రొఫెసర్ మహోదయ్‌గారు, ఈ విషయంలో నన్నేమీ అడగరు. తర్కంలో ఏ ముడిసీవిప్పమనరు. ఆయనకు బహుశా నాకు యివన్నీ తెలుసుననే భావం వున్నట్టుంది.

ఏదైనా ఒక అవకాశం తీసుకొని అసలు విషయం చెప్పెయ్యవలసి వుంది. ఒకరోజు పిక్‌నిక్ సమయంలో అవకాశం దొరికింది. ఆ సమయంలో ప్రొఫెసర్‌గారు పాడుపడిన మందిరం యొక్క ఓ మెట్టుమీద కూర్చొనిరసాయనిక సంబంధమైన ఏదో ఓ కొత్త పుస్తకం చదువుతున్నాడు. ఒక

చిన్న చంద్రచెట్టు నీడలో కూర్చున్న అచిర అకస్మాత్తుగా కేక పెట్టింది. "ఈ ప్రాచీన వన్యప్రదేశంలో ఒక అందమైన జీవశక్తి వుంది. దానిగురించి నాకు భయం వేస్తోంది."

నే నన్నాను—"ఏమి ఆశ్చర్యం!! సరిగ్గా ఇటువంటి మాటనే ఆరోజు నా డైరీలో వ్రాశాను."

అచిర చెప్పడం మొదలెట్టింది – "పురాతన కట్టడాల పగుల్లోంచి రాలి మొలక వొకటి మెరుస్తూ పుట్టింది. మెల్ల మెల్లగా తన వేళ్ళు పెంచి విపరీతంగా పెరిగిపోతుంది. తాతయ్యతో కూడా యిలాగే మాట్లాడాను ... ఆయన అంటారు...'నగరాలు వదలి చాలారోజులు బయటవుంటే ప్రకృతి ప్రభావం ప్రబలమౌతుంది' అలాంటి పరిస్థితిలో నీవు ఏంచేయా లనుకుంటున్నావు? మనుష్యస్వభావాన్నైతే మన కనుగుణంగా తెచ్చుకోగలం. నిజంగా సమూహాపేక్ష నిర్జన తరుణంలోనే యెక్కువగా పొందుతాము — ఇక్కడ చూడరాదా నా పుస్తకాలు—తాతయ్య గురించి చెప్పడం తేలికే. కాని, అందరి విషయంలో యీ దావానలం పని చెయ్యదు. మీ వుద్దేశ్యం ఏమిటి?"

"నే నన్నాను— "చెప్తాను. నాయొక్క మాటను మంచితనంతో విచారించి చూస్తారనుకుంటూ, నా అభీష్ట మిది: ఇటువంటి అవకాశం, మానవనైజాన్ని సంఘం లోపలా, వెలుపలా, పరిపూర్ణం చేయాలి. ఈపని యెప్పటి దాకా కాదో అప్పటిదాకా అంధమైన జీవశక్తివల్ల ఓటమే లభిస్తుంటుంది. మీరు ఒకవేళ మామూలు ఆడవారిమాదిరే

వున్నట్టయితే అసలుసంగతి వున్నదున్నట్టు అనెయ్యడానికి గొంతులో యేదీ అడ్డుపడేదికాదు."

అచిర అన్నది - "మీరూ చెప్పకపోండి. సంకోచించవలసిన అవసరంమాత్రం అక్కర్లేదు."

నే నన్నాను—"నేను వైజ్ఞానికుణ్ణి. చెప్పదలచుకున్న దేదో ముఖమోటపడకుండా వుండే భావంతో—వ్యక్తిగతమైన ఆసక్తికి దూరంగా వుండే చెబుతాను. మీరు ఒకనాడు భవతోష్‌ను అత్యధికంగా ప్రేమించారు. ఏం? ఇవ్వాళ మీరు అతన్ని ఆవిధంగానే ప్రేమించగలరా?"

"మంచిది. అవుననుకోండి - చేయలేను."

"నేనే మీ మనసును అటునుండి తిప్పేశాను."

"కావచ్చు—మీరొక్కరేకాదు. మీరు ఆదర్శాన్ని చిత్రిస్తున్నారు. జీవశక్తియొక్క అంధత్వం ఆ ఆదర్శాన్ని తుంచేస్తుంది. మీకు విరుద్ధంగా నాకు యే ప్రేమయితే వున్నదో అది ఆ అంధశక్తియొక్క ఆక్రమణయొక్క కారణమే."

"నారీమణులై యుండికూడా మీరు ప్రేమమీద ఇలాంటి అపవాదు వేస్తున్నారు?"

"నారీమణినైన కారణమే ఇలా చేస్తున్నది. ప్రేమయొక్క ఆదర్శం మాకోసం పూజావస్తువు. దానినే సతీత్వమని అంటుంటారు. ఇది వస్తువనాలయొక్క ప్రకృతికోసం కాక, స్త్రీలగురించి, ఈ నిర్జనత్వంలో నేను ఆ ఆదర్శాన్నే పూజచేస్తున్నాను. అన్ని ఆఘాతాలను సహించి, మోస

పోయిన తరువాతకూడా, దాన్ని రక్షించుకోలేకపోతే, నా పవిత్రతకూడా రక్షింపబడదు."

"మీరు భవతోష్‌తో వున్న వైరుధ్యాన్ని - శ్రద్ధగా మార్చుకోగలరా?"

"లేదు."

"అతనివద్దకు వెళ్ళగలరా?"

"లేదు. కాని, అతనూ-నాప్రథమ జీవితపు ప్రేమా, ఒక వస్తువు లేమీ కావు. యీ సమయంలో అయితే నావద్ద ఆ ప్రేమ వుండటం సాధ్యమూకాదు. అతడు తేజోరహితుడు. అందుగురించి యేదో ఆధారంకూడా అక్కర్లేదు.

"మీ మాటలను సరిగా అర్థం చేసుకోలేక పోతున్నాను."

"మీరు అర్థం చేసుకోలేరు. మీరు లోకానికో జ్ఞానసంపద - కాని ఉన్నతమైన శయ్యమీద కూడా తేజోరహితులే. స్త్రీలయొక్క సంపత్తే హృదయం. ఒకవేళ వారు అంతా పోగొట్టుకున్నా - వారికుండేదేదో బహిరంగంగానే వుంటుంది. దానిని తాకనూవచ్చు, అనుభవింపనూ వచ్చు - అప్పుడుకూడా ప్రేమలో ఆ వస్తువు రక్షింపబడే వుంటుంది - యేది తేజోవిహీనమో!"

నే నన్నాను—"వాద - ప్రతివాదం చేసుకోవలసిన పని ఇప్పుడిక లేదు. ఒకవేళ మీరు ఇక్కడున్న పత్రికలో చదివివుంటారు. నాకు ఇక్కడ పని అయిపోయింది. అసిస్టెంటు జియోలజిస్టు వ్రాశాడు, ఇక్కడనుండి కొంతదూరం

వెళ్ళిపోయి పరిశోధన కార్యక్రమం ప్రారంభించాల్సివుందని. కాని''

"పోలే దెందుకని ?''

"మీతో__''

"ఆఖరిమాట వినాలనుకుంటున్నారా ! మొదటి మాటేదో తెలిసేవుంది.''

"ఔను.''

"అయితే వినండి — సాఫీగా చెప్పేస్తాను. నేనా పంచవటిలో కూర్చొని మిమ్మల్ని చాలా రోజులవరకూ చూచాను. ఒక రకంగా మీరు తెలుసుకోలేకపోయారు. నేనైతే చూచాను; మీరు రోజంతా కష్టపడి గడపడం__ ఏమాత్రం యెండను లెక్కచేయకపోవటం. అప్పటిరోజుల్లో యెవరితోడూ అక్కరలేకపోయింది. ఒక్కోరోజు యెలా గడచిందంటే, మీరు ఏదైనా కోరుకున్న వస్తువుకోసం వెదకి వెదకి హతాశులై పోయినట్టే. ఇంకా మీరు వోటమిని అంగీకరించరనికూడా తెలుసుకున్నాను. రెండవ రోజు నూతనోత్సాహంతో పనిమీదకొచ్చాను. స్వశక్త దేహ ఆశ్రయంలో అది మీకు స్వశక్త మనస్సులాగానే విజయ యాత్ర అవుతోంది. దూరంనుంచే నేను నా భక్తిని నివే దిస్తూ వచ్చాను.

"చెప్పలేకపోతున్నాను — నామాట వినండి. నాతోటి మీ పరిచయం యెంతగా పెంపొందుతూ పోయిందో__ తపస్సుచేసి తమను సాధించడంలో బలహీనపు లక్షణం ప్రకటితమౌతూ పోయింది. చాలా మామూలయిన చపుక

బారు చేష్టలవల్ల కార్యసిద్ధిలో బాధ ఎదురౌతూ వచ్చింది. నేను స్వయంగా నాకు నేనై భయపడ్డాను కొన్ని సమయాలలో—నాలోని నారీత్వంవల్ల! ఛీ ఛీ, ఎటువంటి సిగ్గయిన మాటలు; నేను నా అంతర్పరాజయాన్ని ఎలాంటి విషంగా చేసుకున్నాను! కాని ఇవన్నీ మీకు సంబంధించినమాటలు_ యిక యిప్పుడు నాకు సంబంధించిన విషయాలు చెబుతాను. నాకు కూడా ఒక సాధన వుంది. అది ఒక తపస్సు వంటిది. అందులో నాకున్న గట్టి విశ్వాసం ఏమంటే; దానివల్లనే నా జీవితం పవిత్రమవుతుందని, యింకా వుజ్వలమౌతుందని. కాని, తరువాత నేను తెలుసుకున్నాను; నిరంతరం వెనుకబడి పోతున్నానని, ఏ చంచలత్వం నన్ను అభీభూతం చేస్తున్నదో ఆ ప్రేరణ ఈ మహారణ్యంలోనే నాకు దొరికింది. అది ఆదిమ ప్రాణులకున్న శక్తియొక్క పరిణామం వంటిది. మధ్య మధ్యలో ఏమయిందంటే—రాక్షసమైన రాత్రులకు భయపడి యిలా వూహించుకున్నాను.ఒకవేళ ఏదో ప్రకృతిరూపమయిన రాక్షసి ఏదో ఒకరోజు నన్ను మా తాతయ్య వద్దనుంచి ఎంతోదూరం ఈడ్చుక పోతుందని. రోజులు గడచి పోతున్నాయి. దానికున్న అనేక హస్తాలు ఒకదానితరువాత ఒకటిగా నామీదకు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నేను పక్కమీద యెగిరి పడుతున్నాను. పరుగున వెళ్ళి ప్రవహిస్తున్న నీళ్ళల్లో దూకుతున్నాను."

ఇలా చెబుతూనే "తాతయ్యా" అని పిలిచింది.

ప్రొఫెసరుగారు పుస్తకం వదిలేసి వచ్చారు. స్నేహపూర్వకంగా అన్నారు—"ఏమిటమ్మా?"

"ఆ రోజు మీ రన్నారుకదా? మానవునియొక్క సత్యం అతనియొక్క తపస్సువల్ల బయట పడుతుందని."

"ఔను. అదేగా చెబుతుంటాను. ఈ భూమిమీద ఉండే వికృతపు వాగుడుగాళ్ళు లెక్కకు పశుశ్రేణిలో ఉండ వలసినవాళ్ళు. కేవలం తపస్సువల్లనే వాళ్ళు జ్ఞానవంతు లౌతారు. అప్పుడుగూడా వాళ్ళు ఇంకా తపస్సు చెయ్యాలి. స్థూలంగా వాళ్ళు ఇంకా త్యాగం చెయ్యాలి. అప్పుడు మాత్రమే యెక్కడో ఒకడు దేవత అవుతాడు. పురాణాల్లో దేవతలు కల్పింపబడ్డారు. కాని, పూర్వ కాలంలో దేవతలు ఉన్నారో లేరో—దేవతలు భవిష్యత్తులోనే ఉన్నారు—మానవజాతి ఆఖరు అధ్యాయంలో మాత్రమే వారి పుట్టుక ఉంటుంది."

"అయితే తాతయ్యా—ఈ రోజు మీ మాటలు నిజ మని నిరూపించనా? ఎన్నో రోజులనుంచి దీన్ని గురించి నా మనసు తారుమా రవుతోంది."

నేను బయలుదేరుదామని లేచి నుల్చున్నాను... అన్నాను— "అయితే నేను వెళ్ళనా?"

"వద్దు - మీరు కూర్చోండి. తాతయ్యా- మీ కాలేజీలో అధ్యక్షపదవి మళ్ళీ ఖాళీ అయిందిగా? కాలేజీ సెక్రటరీ చాలా మైత్రీభావంతో వ్రాశారు. ఆ పదవిని స్వీకరించండి. మీరు మీ ఉత్తరాలన్నీ నాకు చూపిస్తూ ఉండేవారు. కాని, ఈ ఉత్తరం మాత్రమే చూపించ లేదు. అందువల్ల నాకు ఏదో అసూయ కలిగి దొంగ తనంగా ఆ ఉత్తరం చదువుకున్నాను."

"ఔను, ఇందులో అన్యాయం నాదే."

"అందువల్ల నష్టమేమీ లేదు. నేను మిమ్మల్ని మీయొక్క ఉన్నతాసనంనుంచి లాగివేశాను. మా స్త్రీల వల్ల చేతనయింది కేవలం దించటమేకదా."

"యెటువంటి మాట లంటున్నావమ్మా?"

"నిజం చెబుతున్నాను తాతయ్యా! అఖిల ప్రపంచం ఈ విధంగా కాకుంటే - విధాతయొక్క చేయి పనికిమాలిం దవుతుంది. నిజంగా అదే పరిస్థితి విద్యార్థుల్లో మీవల్ల ఉన్నది. నిజంగా చెప్పండి? సరిగ్గానే చెబుతున్నానా?"

"యెందుకని? యెప్పుడూ స్కూలుమాష్టరు పని చేస్తున్నాను గదూ?...అందువల్లనే అయితే—"

"సరే. స్కూలుమాష్టరుమాట ఎందుకు తాతయ్యా! మీరు జన్మతః అధ్యాపకులు, పైగా పంతులుగార్లూ, ఆచార్యులూ! మీయొక్క జ్ఞానసాధన మీకోసమేకాదు. ఇతరుల కోసం. ఇతరులకు ధర్మం చేయటానికి. నవీన్‌బాబూ మీరు చూచారో లేదో? యెక్కడ ఆయనకు మనసులో ఆలోచన తోచదో, అంతే, అక్కడల్లా నాతో కూర్చుంటారు. దయా, మాయా, యేమాత్రం ఉండదు. నేనేమో రూపాయకు ముప్పావలాను. నాకు అర్థం చేసుకునేందుకు విషయం దొరకదు. నేను సమయానికి లేకపోయానంటే, తనమీద తనే బిర్ర బిగుసుకుంటారు. ఇంక అప్పటి పరిస్థితి చాలా విచారకరంగా ఉంటుంది. వినేవాళ్ళ ధ్యాస యెటు వైపు ఉన్నదో, మనసెక్కడున్నదో అదేమీ ఆయన గుర్తించడు—ధ్యాసంతా కేవలం జ్ఞానదానం మీదే ఉంటుంది.

తాతయ్యా! శిష్యుడైతే మీకు తప్పనిసరిగా కావాలి. కాని, మీరుమాత్రం నిజంగా, సరీగ్గా యెంచుకోడం మరచిపోయారు."

ఆయన అన్నాడు — "అమ్మాయి యెన్నిక చేసుకుంటం. యే శిష్యుడు చూచుకుంటాడో — తన శిక్షణ గురించిన దుగ్ధ అతనికే ఉంటుంది!"

"శుభాగమమ్, ఆమాట మరలా నిశ్చయమౌతుంది. యిప్పుడుకూడా నాకా క్రూరత్వం ఉన్నది. ఏ గురువునైనా సరే పుస్తకాల పురుగును చేసేస్తా. నాయొక్క అంధ స్వార్థం మూలంగా, నేను ఈ ప్రకారంగా ఆ తపస్సును భంగంచేయ ప్రయత్నించాను. మీకు కాలేజీలో ఆ పదవి స్వీకరించక తప్పదు — వెంటనే మనం అక్కడకు చేరుకోవాలి."

ప్రొఫెసరుగారు నిర్విణ్ణుడై అచిరవైపు చూస్తున్నారు. అత నన్నాడు—"మంచిది యిప్పుడు తెలిసింది. మీరు ఈ ఆలోచనలో పడ్డారా? నా క్షేమౌతుంది: నా గమనం నీవేగదా? నాయొక్క సేవ నీకు యిష్టంలేకపోతే నేను మీ అమ్మమ్మ ప్రబంధం తయారు చెయ్యాల్సి ఉంటుంది. దానికోసం నా లైబ్రరీ అమ్మెయ్యవలసి ఉంటుంది. నీవు అహంకారం ప్రదర్శించకుండా యిదన్నా వొప్పుకోవలసి ఉంటుంది. నేను లేకుండా ఒక్క రోజుకూడా గడవదు. నేనుగనక లేకపోతే నీవు ఆశ్వయుజ పదిహేనుబదులు, అక్టోబరు పదిహేనుగా అనుకొని కూర్చుంటావు. ఏ రోజైనా నేను ఇంటికి రాకపోతే సహాధ్యాపకునికి భోజనం కూడా

సిద్ధం చేయవు. ఆ రోజు ఇల్లుకూడా మరచిపోతావు. లైబ్రరీ తలుపులు మూసేసి ఓ మూలపడి నిద్రపోతుంటావు. బండిలో ఎక్కడికయినా పోతూవుంటే, బండి తోలేవాడికి నీవు చెప్పే అడ్రసులో ఈనాటివరకూ ఎప్పుడూ, ఎవ్వరూ ఇల్లు కట్టి ఉండరు. ఇంతటి మందమతివి నువ్వు! నవీన్ బాబు ఆలోచిస్తూ ఉండవచ్చు; నేను పెద్దగా రెచ్చిపోయి, ఏదో అంటున్నానని. కాని, ఈ మాటమాత్రం సరైంది."

నేనన్నాను— "అదేమీ కాదు! కొన్ని రోజుల నుంచి ఈమెను చూస్తూనేవున్నాను. ఈమెకు నిస్సందేహముగా తెలియచేస్తాను. మీరు ఏదైతే చెబుతున్నారో అది ఖచ్చితంగా నిజమేనని"

"ఏం? ఇవ్వాళ యిలాంటి అశుభ వచనాలు నీ నోటినుండి బయటపడుతున్నాయ్? తెలుసా నవీన్, ఇలాంటి అనర్గళ సంభాషణ లక్షణం, ఇందులో, యిక్కడ, ఈ పరిస్థితిలో చూపించేస్తున్నావు?"

"ఈ లక్షణాలన్నీ శాంతించుతాయి, మీరు పదండి తమ పనిమీదికి, శలవయింది. చేతికి నాడి అందింది. అనర్గళమైన వాగ్ధోరణి కట్టడి తీరుతుంది."

ప్రొఫెసర్ గారు నావైపు చూచి అన్నారు. "నీ వుద్దేశ్యం ఏమిటి నవీన్?"

ఆమె స్వయం విధానం గల వ్యక్తి. అందువల్లే, ఒక జియోలజిష్టు బుద్ధిమీద యింత శ్రద్ధ వుంచుతోంది. నేను క్షణకాలం స్తబ్దుగా వూరుకొని అన్నాను— "అచిరాదేవి కంటే సరైనా సలహాలు మీకు యింకెవరూ యివ్వలేరు."

అచిర లేచి నా పాదాలు తాకి నమస్కారం చేసింది. నేను సంకోచంలో పడి కొంచెం వెనుకకు జరిగాను. అచిర అన్నది— "సంకోచించకండి. నేను మీ సమతూకానికి ఏ మాత్రమూ సరిపోలను. నా యీ కథనం పట్ల ఏదో ఒక రోజు స్పష్టమవుతోంది. ఈరోజు మీ దగ్గర ఆఖరి ఆజ్ఞను తీసుకుంటాను. వెళ్ళేముందు యిక కలుసుకోటం జరగదు."

ప్రొఫెసరుగారు చకితులై అన్నారు—"యిలా, ఎలా మాట్లాడుతున్నావమ్మా ?"

"తాతయ్యా మీకు చాలా ఎక్కువే తెలుసును. కాని కొన్ని విషయాల్లో నా బుద్ధి కొంత ఆధిక్యత కలిగి వుంది. నా ఈ మాటను సాహసం వహించి అంగీకరించండి."

నేను ప్రొఫెసరుగారి పాదధూళి తీసుకున్నాను. ఆయన నన్ను హృదయానికి హత్తుకొని అన్నాడు—"నే నెరుగుదును నీ యొక్క కీర్తి పథమే నీకు ముఖ్యమని !"

"నా కథ యిక్కడితో పూర్తి అవుతుంది. దీని తరువాత మాటలు ఒక జియోలజిస్టు జీవితానికి చెందినవి. ఇల్లు చేరుకొని, నా పని, పాటల తాలూకు నోట్సు, రికార్డు తిరగ తీశాను. మనసులో ఏదో ఆనందం వెల్లివిరిసింది. ఏదో ముక్తి అంటారు దీనినే. సాయంకాలపు సమయంలో పనంతా పూర్తి చేసుకొని వరండాలోకి వచ్చి రాగానే, పక్షి పంజరంలో నుండి బయటపడినట్లు అనిపించింది. కాని, దాని కాళ్ళకు ఏదో పుడక యిప్పుడు కూడా వేళ్లాడుతోంది— కదులుతోంది— వూగుతోంది-అది యిప్పుడు ఎగురుతోంది.

రవివారం

నాయొక్క కథకు ముఖ్యపాత్ర ప్రాచీన బ్రాహ్మణ వంశపు ఒక యువకుడు ఘనసంపద కలిగినవారు—అతని తండ్రి వకీలుచేసి పండిపోయాడు. ఛాందసమైన ఆచార వ్యవహారాల్లో ఆ పరివారం అంతా ఆర్థికంగా క్షీణించి పోతున్నారు.

ఇప్పుడు అతనితండ్రి కోర్టుకు వెళ్ళాల్సిన అవసరం లేదు. ఒకవైపు పూజాపునస్కారాలు చూసుకొని యింకో వైపు యింటోనే కూర్చొని చట్టాల ననుసరించి సలహాలు యిస్తూ ఈ రెంటినీ జోడుగా కలిపి చాలా సావధానంగా యిహ పర లోకాలను జోడు కలిపి నడుస్తున్నాడు, ఏ రకంగా కూడా కాలు కదిపే తీరుబాటు లేదు.

ఇటువంటి ఆచారబద్ధ కుటుంబంలో, గోడపగులగొట్టి పుట్టుకొచ్చినట్లు నాస్తికుడైన ఓ సుపుత్రుడు పుట్టుకొచ్చి సంఘాన్ని షాకిచ్చాడు, శిష్టాచారులైన వైదిక బ్రాహ్మణ వంశంలో, నల్లని కొండలాగా మన కథానాయకుడు పుట్టాడు.

అతని అసలు పేరు అభయా చరణ్, ఈ పేరుపైన లోకపు ధర్మం యొక్క, ఏ ముద్ర ఐతే వున్నదో, దాన్ని అతడు తుడిచివేశాడు. పేరు మార్చి అభీక్‌కుమార్ చేసు కున్నాడు. అతను మోస ప్రచారాలు చేసే మనిషి కాడు. అతని పేరు సాధారణమైన వారి పేర్లలాగా గజిబిజిలో కలిసి పోవటం అతనికి యిష్టంలేదు.

అభికి యొక్క వర్చస్సు విదేశీయుల రూపం వంటిది. ఎర్రని వడ్డూ పొడుగులు గల శరీరం, చక్కని కళ్ళు, కోటేరు వంటి ముక్కు, కురుసైన గడ్డం, సౌందర్యం యితరుల్ని శత్రువును చేసేస్తుంది. అతని కోపం కూడా చాలా తీవ్ర మయింది. తోటి విద్యార్థుల్లో యితని దెబ్బ తిన్నవాళ్లు వెయ్యి బారాల దూరాన వుంటారు.

పుత్రుని నాస్తికత్వానికి తండ్రి అంబికాచరణ్ ఏమీ తత్తర పడలేదు. ఇంతకంటే పెద్ద వుదాహరణే అతనికుంది. పెత్తండ్రి ప్రసన్నచంద్ర న్యాయరత్న విషయంలో... [ముసలి న్యాయరత్న శాస్త్రంలో ఫిరంగి గుండ్లు పేల్చేసే వాడు. హిందూ సామాజికులు ఈయనను ఏమీ లెక్క చేసేవారు కారు, 'గుండు మంగలి' అనేవారు పైగా. సామాజికపు గోడపైన ఈ దాడివల్ల చిన్నమచ్చ ఏదీ పడేదికాదు. ఆచార ధర్మమనే పంజరాన్ని యింటి ముంగిల్లో వేలాడదీసి, ధర్మ విశ్వాసమనే పిచ్చుకను ఆకాశంలో విడిచిపెడితే సాంప్రదాయంపట్ల, అశాంతి వుద్భవించదు. కాని అభిక్ మాత్రం మాటి మాటికి లోకాచారాల్ని చింకిచేటలకత్తి పెంట దిబ్బల మీద పారేస్తూంటాడు.] ఇంటి నాల్గుమూలల కోళ్లు కోళ్ళ గంపలు చక్కరు గొడుతుంటాయి. ఎందుకంటే వాటికి పెదబాబుగారి సంరక్షణ వుంది కాబట్టి. ఈ రకమైన మ్లేచ్ఛాచారాల పట్ల ఆరోపణలు తండ్రిగారి దగ్గర కెళు తుండేవి. కాని, ఆయన వినేవాడు గాదు. అప్పటివరకు, అటు వంటి మాటలను ఎవరైనా చెప్పటానికొస్తే, గద్దిస్తూ వారికి వెంటనే బయటకి దోవ చూపించేవారు. ఎప్పటి వరకు అప

రాధం ప్రత్యక్షం కాదో సమాజం తన నేర్పుతో దానిని దాటి పోతూంటుంది.

అయితే, అభిక్, ఆఖరికి ఒకసారి ఎటువంటి పనిచేసి కూర్చున్నాడంటే, అతను చేసిన అపరాధం క్షమించటానికి వీలు లేకుండా పోయింది. భద్రకాళి వారికి యిలవేల్పు, దేవి పట్ల వారందరికీ ఒక రకమైన ప్రసిద్ధి వుంది. అభిక్ తోటి విద్యార్థి భజూ, ఈ దేవికి కోపం వస్తుందంటే మహా భయపడతాడు. ఈతనిని ఆటలు పట్టించడంకోసం, అభిక్ ఒక రోజున పూజా గృహంలో ఎలాంటి అపచారం చేశాడంటే, దాంతో తండ్రి అగ్నిహోత్రుడి లాగా మండిపడి, "వెళ్ళిపో! నా యింట్లోనుంచి, నేను నీ ముఖం చూడదలచలేను"— అన్నదాకా, ఆ విధంగా ప్రబల ఆవేశంతో కఠోర నిష్ఠ గల బ్రాహ్మణ వంశంలో అనడం చరిత్రలోనే అరుదుగా జరుగుతుంది.

కొడుకు తల్లిదగ్గర కెళ్ళాడు. తల్లితో అన్నాడు— "అమ్మా! నేను చాలాకాలంనుంచి దేవిని విడిచిపుచ్చాను. ఈ పరిస్థితిలో దేవి నన్ను విడిచిపెట్టడం అంటే ఏమీ అర్థం లేదు. కాని, నాకు యిది మాత్రం తెలుసు. కిటికీలోంచి చేయి చాచితే ప్రసాదం దొరుకుతుందని, అక్కడ దేవి యొక్క దయతో నిమిత్తం లేదు. ఆమె అనుకున్న దానికంటే గొప్ప దేవత! ఏం? అవును గదూ?"

తల్లి కన్నీళ్ళు తుడుచుకుంటూ. చీర కొంగు నున్న ముడి విప్పి అతనికి ఒక నోటు యివ్వదలచింది. అతనన్నాడు: "నాకు ఎప్పుడు ఈ నోట్లతో అవసరం వుంటుందో. అప్పుడే

నేను దీనిని నీ దగ్గర్నుంచి తీసుకొంటాను. డబ్బు సంపాదించటంలో, పనిచేయడంలో చాకచక్యం చూపుతాను. బ్యాంకులోంచి నోట్లు చేతులోకి తీసికొని ఫెళ ఫెళ లాడించుతాను.

అభిక్‌కు సంబంధించి యింకో, ఒకటి రెండుమాటలు చెప్పాల్సి వుంది. అతనికి పూర్తి విరుద్ధమైన రెండు అలవాట్లు వున్నయ్. ఒకటి : పాత నమ్మకాల్ని తుంచడం అతకడం; రెండోది : చిత్రాలను రచించడం, అతని తండ్రి దగ్గర మూడు మోటారు కార్లు వున్నాయి. వాటికోసం పరిచయాలున్న వాళ్ళు యాత్రలకని వస్తుంటారు. యంత్ర విద్య (మెకానిజం)లో. ఈ బండ్ల వల్లనే అభిక్ ఓనమాలు నేర్చుకున్నాడు. యివిగాక అభిక్ తండ్రికి ఒక మోటారు గ్యారేజి కూడా వుంది. అక్కడకూడా కొద్ది రోజులపాటు షోకుతోనే పని నేర్చుకున్నాడు. చిత్రకళ నేర్చుకోవడం కోసం అభిక్ గవర్నమెంటు ఆర్టుసు స్కూల్లో వున్నాడు. కొద్ది రోజుల్లో అతని కో దృఢమైన విశ్వాసం ఏర్పడింది. ఇంకా కొంతకాలం అతను అక్కడే వుండి నేర్చుకుంటే, అతని చేయి నిషన్‌లా తయారవుతుంది...... తాను ఆర్టిస్టు అయ్యే విషయం గురించి ప్రచారం మొదలెట్టాడు. అతను తన చిత్రాలతో ఒక ప్రదర్శన ఏర్పాటు చేశాడు. పత్రికల్లో అతని పరిచయమయ్యింది. 'భారతదేశం యొక్క సర్వశ్రేష్ట చిత్రకారుడు అభిక్‌కుమార్ అని. అతను ఎంత చురుగ్గా అయితే "నేను ఆర్టిస్టును" అంటున్నాడో, అంత చురుగ్గానూ అన్ని రకాల మనుష్యుల్లో అతనికి స్థానం ఏర్పడ్డం మొదలయింది. కొందరతని పట్ల సమ్మోహితులు గాజొచ్చారు. అతని మండలిలో

శిష్యులు, శిష్యురాండ్రు గుమిగూడుతున్నారు. వారంతా తమ విరోధుల్ని "ఫిలిష్టాయిన్ల"ని "బూర్జువాల"ని అనడం మొదలుపెట్టారు.

ఆఖరికి అభిక్‌కి దుర్దినాలు వచ్చాయి. అతను సత్యాన్ని తరచి చూచాడు. ఆర్టిస్టు పేరుతో రజిత జ్యోతి వెలుగు చల్లుతోంది. అసలు అతని ఆ ప్రభకంటే అతని ఖ్యాతి యొక్క ఆధిక్యతే ఉజ్జ్వలంగా మెరిసిపోతోంది. తోడుగా అతను ఈ మాట కూడా వెదుక్కున్నాడు. భాగ్యం యొక్క మోసపోయిన సంబంధంలోను, ఆధునికులైన—అంగనల లోనూ ఏ విధమైన వ్యత్యాసం కనబడలేదు. అతని వుపాసికులు—ఆఖరివరకు గొంతులు చించుకొని ఉచ్చైస్స్వరంతో అతన్ని 'ఆర్టిస్టు' అని ఒప్పుకున్నారు. సందేహించినట్లయితే, కేవలం తమ మధ్య ఆంతర్యంలో మాత్రమే- కేవలం ఒకరిద్దర్ని వొదిలిపెట్టి మిగిలినవాళ్ళకి 'ఆర్టు' అంటే తెలియదు. మనసు వుష్పాంగచేయటానికి మాత్రమే అందరూ స్తోత్రం చేశారు.

దీని తరువాత అభిక్ జీవితం చాలా సుదీర్ఘమైనదీ, అస్పష్టమైనదీనూ. మాసిన టోపీ, సిరాతో, నూనెతో, నీలి రంగుతో వున్న చొక్కా తొడుక్కొని, బరన్‌కంపెనీ కర్మాగారంలో మొదట మేస్త్రీగానూ, తరువాత హెడ్ మేస్త్రీగానూ పనిచేస్తున్నాడు. ముసల్మానులు, కూలీలు తినే ఆహారం, నాల్గు పైసల పరోటాలు - అంతకంటే చౌకైనది - శాస్త్ర వర్జితమైన మాంసం తిని చాలా చౌకగా రోజులు గడిపేస్తున్నాడు.

లోకులు అన్నారు-"అతను ముసల్మాను అయ్యాడు" అని. అందుకు తను జవాబు "ముసల్మానులు నాస్తికుని కంటె గొప్పవాళ్ళా ?" అని. చేతిలో కొంతడబ్బు ఎప్పుడైతే పోగుపడిందో అప్పుడు అజ్ఞాతవాసంనుంచి బయటపడి మరల బ్రాహ్మణ్యంవంటి మంచిజీవితం గడపడం మొదలు పెట్టాడు. శిష్యులు శిష్యురాండ్రుగుంపు మరల పోగయ్యింది. సులోచనాలు ధరించే సుందరాంగనులు అతని స్టూడియో లోకి రామొదలెట్టారు. ఆధునికమూ, లజ్జాహీనమూ అయిన పద్ధతిలోనున్న విషయాలమీద వార్తాలయం చేస్తున్నారు దాన్ని. లోకులు ఒకొరికొకడు పుంగిలి సౌజ్ఞలతో చెప్పుకుం టున్నారు - "పాజిట్‌వాల్ వల్గర్ !"

"విభా యీ గుంపుకు దూరంగానే వుంటున్నది. కాలేజీ జీవన ప్రథమపాదంలో మాత్రమే అభిక్‌తో ఆమెకు పరిచయం కల్గింది. అప్పుడు అభిక్ వయస్సు పదునెనిమి దేండ్లు. వర్చస్సులో నవయౌవ్వన తేజం మెరుస్తున్నది. పెద్ద వయస్సువాళ్ళుకూడా అతని నేతృత్వం స్వీకరించారు.

బ్రహ్మ సమాజంలో పాలనా, పోషణ జరుగుతున్న కారణాన విభాకు పురుషులతో కలిసి మెలగటంలో ఏ సంకోచము లేదు. కాని కాలేజీలో మాత్రం బాధ ఉత్పన్న మయింది. వ్యంగపు మాటలు ఎవరెవరో ఆ శిష్టులైన కుర్ర వాళ్ళు అనటం జరుగుతున్నది. అయితే ఒకరోజున ఓ కుర్ర వాడు ఏదో కొంటెపనిచేసి కూర్చున్నాడు. అతనిమీద అభిక్ దృష్టిపడింది. అతను సరాసరివెళ్ళి ఆ కుర్రవాణ్ణి పట్టుకొని తన్నుకుంటూ విభాదగ్గరకు తీసుకొచ్చాడు—

తీసికొచ్చి అన్నాడు — "క్షమాపణ కోరుకో" అని. కుర్రాడు క్షమాపణ కోరుకోవలసివచ్చింది. దీనితర్వాత అభిక్ విభా సంరక్షణభారం ఎత్తుకున్నాడు. ఈ మాట కారణంగా అతను ఎన్నో సూటీపోటీలకు తట్టుకోవలసి వచ్చింది. కాని అతని విశాలమైన వక్షస్థలంతో ఢీకొని వ్యంగ్య బాణాలు అవతలికి పోయిపడ్డాయి. అతను యెవ్వరినీ లెక్కచేయలేదు. లోకులు చెవులు కొరుక్కోవడం విభాకు చాలా బాధ కలిగించింది. కాని వెంటనే తన మనస్సు ఓవిశేషమైన సంతోషంతో కూడిన అనుభూతి కూడా పొందుతూంది.

విభాయొక్క రూపలావణ్యాలు వర్చస్సు అందరికంటే ఆధిక్యత కలది. ఎవరిమనసునైనా యిట్టే ఆకర్షించుతుంది. ఈమెనుగురించి నేను వ్యాఖ్యానించటంలేదు. ఒకరోజు అభిక్ అన్నాడు—"నీయొక్క సౌందర్యం అందరికోసము కాదు. కేవలం కళాకారులకోసమే, 'విహోనార్టోరివించి' యొక్క చిత్రంతో పోటీపడగల పోలికలు నీలో వున్నయ్."

ఒకసారి పరీక్షల్లో విభా అభిక్ కంటే ముందు కొచ్చింది. ఇందువల్ల ఆమె చాలా దుఃఖపడింది. తనపై తనకే విపరీతమైన కోపంకూడా వచ్చింది. తనంత తానుగా అతనికి యెంతో అవమానంచేసినట్టే బాధపడింది. ఆమె అభిక్‌తో అన్నది—"నువ్వు రాత్రింబగళ్ళు చిత్రాలవెంట బడతావు. తీరా పరీక్షల్లో వెనకబడతావు. నాకు చాలా లజ్జవుతున్నది.

పైవికంగా దగ్గరగా వున్న వసారాలో నుంచునివున్న ఒక స్నేహితురాలు యిది విన్నది. ఆమె తన కళ్ళను నాట్య

మాడిస్తూ పలికింది—"వాహ్వా! ఏంమాట! నీ యొక్క గర్వంతో పాటు నేనూ గర్విస్తున్నాను. నేనూ నీ యొక్క రూపంవల్లనే రూపవతినౌతున్నాను!"

అభిక్ అన్నాడు—"గాలికూతలు కూసుకుంటూ మైదానాలుపట్టి తిరిగేరకం అంతా యిది ఒప్పుకుంటారో లేదో. నేను పరీక్ష ప్యాసవుతూనేవున్నాను. ఏదంటే, దేనిలోనైతే మార్కులు రావో అందులో, నేడు చిత్రాలు రచించడంచూస్తే నీ కళ్ళల్లో నీళ్ళు నింపాల్సిందే. కాని నీవంటి నీరస పండితాంగ్రులను చూచి చూచి నా కళ్ళలో నీళ్ళు యింకిపోయాయి. నీవు యిది యెన్నటికీ అర్థంచేసుకోలేవేమో!...ఏదోరకంగా పరీక్షల్లో పండినవాళ్ళు పాదాల వద్ద తలల్ని వంచాల్సివుండదు... నేను పేరుగొప్పల చక్ర బంధంలో పడను. కాకపోగా అప్రసిద్ధులు, కుఖ్యాతులు, అయిన లోకులు మనలో సర్వశ్రేష్ఠులై తిరుగుతున్నారు."

చిత్రకారులు యిద్దరి మధ్య తీవ్రమైన వ్యత్యాసం వుంటుంది. విభా—అభిక్ యొక్క చిత్రాలను అర్థంచేసుకోలేదు. యితరత్రా గల మహిళా బృందమంతా ఎప్పుడూ అతని చిత్రాల ప్రశంసలో వుత్సాహంతో కేకలువేస్తూ పూలమాలలువేసి స్వాగతం చెబుతూంటే, వారిని విభా మూర్ఖులనీ, పాషండులనీ, అనుకుంటూ మనసులో లజ్జిత అవుతూండేది. విభా యొక్క అభ్యర్థనను వినిపించుకోకుండానే అభిక్ మనసులోనే విభామీద చిటపట లాడేవాడు. లోకులు అతని చిత్రాలను ఒక పిచ్చివాని పనిగా తలచే వారు. విభా మనసులోనే వాటిని సమర్థించుకుంటూవుండేది.

ఇదంతా అభిక్‌కు అసహ్యంగా వుంది. అతని మనసులో ప్రతీసారీ ఈ కల్పన లేస్తూ వుండేది— ఒకరోజు తాను యూరప్ వెళ్తాననీ; ఎప్పుడైతే అక్కడ వారియొక్క జయ జయ ధ్వానాలు తనకు లభిస్తాయో అప్పుడే విభా కూడా తన కోసం జయమాలతో ఎదురుచూస్తూ కూర్చుంటుందని.

'ఆదివారం' వుదయం బ్రహ్మ సమాజ ప్రార్థనా మందిరం నుండి తిరిగి వచ్చిన విభా, అభిక్ తన గదిలో కూర్చుని వుండడం చూచింది. చిత్తుకాగితాల బుట్టలో పుస్తకాల కట్టమీంచి పేకించు పేపరు ఒకటి తీసి దానిమీద కలం గీతలు గీసి చిత్రం వ్రాస్తున్నాడు.

విభా అడిగింది—"ఆశ్చర్యం! యిక్కడకి... ఎలాగ?"

అభిక్ అన్నాడు—"ఇందుకు కారణం చెబుతాను. కాని అది అకారణమే అవుతుంది. ఒకవేళ ముఖ్య కారణం చెప్పినట్లయితే అది స్నేహం కాబోదు. నీవు ఏమయినా అనుకో. కాని, సందేహించవద్దు... దొంగతనానికి వచ్చాను.

విభా తన మేజావద్ద కుర్చీలో కూర్చొని అన్నది.—"ఒకవేళ అవసరమైతే దొంగతనమే చేద్దువుగాని. నేను పోలీసుల్ని పిలవనులే!"

అతనన్నాడు—"అవసరమయితే ముఖంముందరే ఎల్లప్పుడూ వుంటాను. పరాయిధనాన్ని హరించడం ఎక్కడన్నా పుణ్యక్షేత్రాలల్లో అయితే పుణ్యకార్యంగానే యెంచబడుతుంది. కాని, యిటువంటివి నావల్లగావటంలేదు ... ఎందుచేతనంటే, నాయొక్క పవిత్ర నాస్తికమతానికి ఈ అపవాదు

హాని కలుగజేయకూడదు. సాధారణమైనవాళ్ళ ఆపేక్ష మా వంటివాళ్ళకు అధికమయిన సాధనవల్లే లభిస్తున్నది...

"ఏం? చాలా సేపటినుంచి కూర్చున్నావా నువ్వు?"

"ఔను. కూర్చున్నాను. చాలా సేపట్నించీకూర్చునే మనోజ్ఞాన సంబంధమైన విచిత్ర సమస్యనుగురించి ఆలోచిస్తున్నాను...నీవు శిక్షణకూడా పూర్తిగా పొందావు. దూరంనుంచిచూస్తే నీలో బుద్ధికూడ చాలా యెక్కువగావున్నట్టే కనిపిస్తున్నది. మరినువ్వు భగవంతుణ్ణి ఎందుకు విశ్వసిస్తున్నావు? ఇప్పటిదాకా ఈ సమస్యకు సమాధానం వెదకి సంపాదించలేకపోయాను. దఫాలవారీగా నీ యింటికివచ్చి నేను ఈ పరిశోధన పూర్తిచేయాలనిపించింది."

"నీవు మళ్ళీ నా ధర్మంవెంట పడ్డావా?"

"కేవలం ఇందుకోసం...ఏమంటే, నీ యొక్క ధర్మం నా వెనుకపడుతున్నది. మన యిద్దర్నీ అది వేరుచేసివుంచింది. ఈ మర్మభేదాన్ని నేను క్షమించలేను. కేవలం యిందుకోసమే నన్ను నీవు వివాహం చేసుకోలేవు. నీవు దేనిమీదయితే విశ్వాసం వుంచుతున్నావో దానిమీద నేను విశ్వాసాన్ని వుంచలేను. ఎందుకంటే నాదగ్గర బుద్ధివున్నది. కాని, నాతో వివాహం జరగడంవల్ల ఏ విపత్తూ లేదు. నీవు బలేఅమాయకురాలవు! ఏదికావాలంటే దాన్నే విశ్వసించు. నాస్తికధర్మాన్ని నీవు అనుసరించలేవు. నా ధర్మంయొక్క శ్రేష్టత దీనిపైనే వుంది. నా వరకూ నీవు అందరుదేవతలకన్నా ఆధిక్యత గల

దానవు; నిజమైనదానవు; చూడు! నీ ఈ మనసు మరపించడానికి ఒక్క దేవతకూడా నా దగ్గరకు రాదు.”

విభా ఏమీ మాట్లాడలేదు. కొంచెంసేపు ఆగి మరల అభిక్ అన్నాడు—“నీ భగవంతుడు మా నాన్నగారిలాంటివాడేనా?”

“ఓహ్హో! ఏంవాగుతున్నావు?”

“వివాహం చేసుకోవకపోవడానికి కారణం అభిక్ తెలుసుకోవాలనుకుంటున్నాడు. అతను విభా నోటినుండి పోతున్నది.

ఆదినుండి విభా సంపూర్ణమైనస్వభావ-స్వరూపాల్లో తన తండ్రిలాగే వుంటుంది. సంపూర్ణరూపంవల్లేఇంతప్రేమా, ఇంత భక్తీ, యింకెవ్వరికీ తాను యివ్వలేకపోయాడు. ఆమె తండ్రి సతీశ్ కూడా ఈ పుత్రికమీద అంతులేని స్నేహభావం వుంచాడు. ఇప్పటిదాకా ఆమె తల్లి మనసులోకూడా ఈర్ష్యాభావం కలుగుతుండేది. విభా బాతులుపెంచితే వాటిలాగే విభా తల్లి కిచకిచలాడుతూవుండేది. విభా ఆకాశనీలంచీరకట్టి అలాంటి జాకెట్టే తొడుగుకుంటే వాళ్ళమ్మ అనేది—“ఈ రంగు విభాకు బొత్తిగా బాగావుండదు.” విభా తన చిన్న చెల్లెల్ని చాలా ప్రేమిస్తుంది. ఆ పిల్ల పెండ్లికి విభా వెళతానన్నప్పుడు తల్లి అన్నది—“వెళ్ళద్దు అక్కడ చలిజ్వరాలు తగులుతున్నాయి.”

క్రమేణా తల్లివైపు బాధ ఆగిపోయిన కారణంగా, విభాకు అత్యధికంగా, తన తండ్రిమీద ఆసక్తత కలిగింది.

మొదటతల్లి మరణించింది. ఆ తరువాత తండ్రికి సేవ జేయడం విభాయొక్క జీవితలక్ష్యంగావుంది. తన స్నేహశీలి యైన తండ్రియొక్క ప్రతి అవసరాన్ని కోరికనీ తన అవసరంగా, కోరికగా విభా భావించింది. ఆమె తండ్రి తన సంపత్తినంతా విభాకే యిచ్చాడుగాని, యిప్పుడా సంపద ట్రస్టీలచేతుల్లోవుంది. అందువలన దాన్ని ఒక్క మొత్తంగా కట్టుదిట్టంగా వుంచారు. విభా వివాహ సందర్భంగా ఈ ధనమంతా వినియోగించాలని, సురక్షితంగా వుంచబడింది. విభాకు తెలుసు, తన తండ్రియొక్క కోరికకు అనుకూలమైనవారు ఎవరూ లేరు. ఈ విషయంలో ఏమీ సందేహమూ లేదు.

ఒకరోజు అభిక్ ఈ విషయంలో ఓ మాట విసిరాడు— "ఎవరికి నీవు కష్టంకలిగించదలచావో ఆయన యిప్పుడులేడు. ఎవరికి నీవు నిష్ఠురంగా కష్టం కలిగిస్తున్నావో ఆ వ్యక్తిజీవితం నీ ముందేవున్నాడు. గాలిలో కత్తిని అందించిన సమయంలో నీకు దుఃఖంకలుగుతుంది. కాని, రక్తమాంసాలుగల ఈ గుండెలో నీవు కత్తివేటు వేయటానికిమాత్రం నీకు కష్టంగా లేదు."

ఈ మాటలువిన్న విభా ఏడ్వనారంభించింది. అక్కడ్నుంచి వెళ్ళిపోయింది. అభిక్ అనుకున్నాడు...భగవంతుని విషయంలో తర్కవితర్కాలు జరగవచ్చుగాని, విభా తండ్రి విషయంలో ఏమాత్రం తగదు అని.

దగ్గరదగ్గర పదిగంటలు కావచ్చింది. విభా అన్నకుమార్తె 'సుస్మి' వచ్చి అన్నది — "అక్కా చాలా పొద్దె

క్కింది.” విభా ఆ పిల్ల చేతికి తాళాలగుత్తి యిచ్చి ఇలా అన్నది—“పో, కొట్టుగది తియ్యి ఇప్పుడే వస్తున్నా.”

పనికిమాలినవాళ్ళ పనులకు హద్దంటూ లేనందువల్ల ఆమె పని పెరిగిపోతున్నది. విభాయొక్క గృహస్థ జీవితం కూడా యిలాంటిదే. ఆత్మీయులయొక్క రాకలు లేనందువల్ల, అనాత్మీయుల రాకలు, పరాయివాళ్ళ పరిచయాలు పెరిగి పోయాయి. నౌకర్లు ఎక్కడా ఎవర్నీ లెక్కచేయకపోవడం వల్ల మొత్తం యింటిపని అంతా తనచేత్తో చేసుకోవడానికే అలవాటుపడింది.

అభిక్ అన్నాడు—“నీవు ఈ సమయంలో వెళ్ళి కేవలం, నాకు ప్రతిగాగాక సుస్మికికూడా అన్యాయం చేస్తావు. ఆమెకు స్వయంగా పనిచేసే అవకాశం ఎందుకనీ యివ్వవు? ‘డొమినియన్’ స్టేటస్ తక్కువలోతక్కువ. ఈరోజువరకన్నా ఒప్పుకో. ఇందుకు పరోక్షంగా ఈ రోజు నేను నిన్ను పరీక్ష చేయాలని అనుకుంటున్నాను. నేను ఎప్పుడూ నీ పనిగురించి ఏమీ మాట్లాడలేదే. ఈ రోజు మాట్లాడాలనుకుంటున్నాను. ఓ కొత్త అనుభవంకూడా వుంటుంది.

విభా అన్నది—“అవును. కానియ్ అదికూడా ఎందుకు బాకీవున్నదో?”

అభిక్ తన జేబులోంచి ఒకచిన్న లెదర్ కేస్ తీశాడు. మూతతీసి చూపించాడు. అందులో ఒక నికిల్ గడియారం వుంది. అది ప్లాటినం గడియారం. దానిపట్టీ బంగారపుది. అందులో వజ్రాలుకూడా బిగించబడివున్నాయి. అతను చెప్పాడు—“దీన్ని నీకు అమ్మాలనుకుంటున్నాను.”

"ఆశ్చర్యంగావుందే! దాన్నమ్ముతావా?"

"అవును. అమ్ముతాను. ఏం? ఆశ్చర్యంఎందుకేసింది నీకు?"

విభా క్షణకాలం మౌనం వహించింది. అప్పుడు అన్నది—"దీన్నేమో 'మనీషా' నీ జన్మదిన సందర్భంలో యిచ్చింది. నాకు ఎలా అనిపిస్తున్నదంటే దాని హృదయపు వ్యధ యిప్పుడుకూడ యిందులో ధుక్ ధుక్ మంటున్నది, నీకు ఏ కొంచమైనా తెలుసా? తాను ఈ వస్తువును నాకు యోగ్యమైంగా చెయ్యడానికి ఎంత కష్టాన్ని ఓర్చుకుందో, ఎన్ని నిందల్ని సహించిందో, దీన్నిగూర్చి ఎంత ఖర్చు చేసిందో?"

అతనన్నాడు—"ఆమె దాన్నిచ్చింది. కాని ఆమె ఆఖరిదాకా తెల్సుకోని యివ్వలేదు. అది ఎవరిచ్చారో ఆ వ్యక్తుల్ని పూజించేవాణ్ణికాదు. దీన్ని నా మానస మందిరంలో వుంచి రాత్రింబగళ్ళు పూజిస్తూ, శంఖూ గంటలు మోగిస్తాను."

"నీ మాటలు ఆశ్చర్యం వేస్తాయి. ఇప్పుడు కొద్ది మాసాలక్రితం ... దురదృష్ట వంతురాలు, టైఫాయిడ్ లో—"

"అలా అయితే ఆమె సుఖదుఃఖాలనుంచి తప్పుకుంది."

"మరణించే ఆఖరిక్షణం వరకు ఆమెకు ఎంతో విశ్వాసంవుంది—నీవు తనను ప్రేమిస్తున్నావని."

"ఐతే ఆమె విశ్వాసం పొరపాటుగాదు."

"మరి?"

"మరి ఏమిటి? ఆమె లేనేలేదు. కాని ఒకవేళ ఆమె స్నేహదానం యిప్పుడుకూడా వుండి ఫలితాన్నే అందజేస్తే అంతకంటె గొప్పది యింకా ఏమిటుంటుంది?"

విభా ముఖవర్చస్సులో తీవ్రమయిన బాధాపూరిత ఛాయలు పొరలి వచ్చాయి. కొన్నిక్షణాలు వూరుకొని ఆమె అన్నది—"ఇంత పెద్ద కలకత్తా పడుండగా ప్రత్యేకంగా నాకే అమ్మాలని ఎందుకొచ్చారు?"

"అందుకోసమే! ఏమంటే నీవు కానేవుద్దేశ్యంతో వ్యవహరించవని నాకు తెలుసు."

"దానర్థం? కలకత్తా బజారు మొత్తంలో నేనొక్కతెనే మిగిలాననుకుంటాను!"

"దీని అర్థం ప్రేమ. స్వయంగా తన సంతోషంవల్లనే మోసగించబడుతుంది."

యిలాంటి మనిషిని కోపం చేయడం కూడా కష్టమే. ఎవరైతే హృదయాన్నివిప్పి, చిన్నతనపు చేష్ట చేస్తారో వారిని. అలాంటివారు యిటువంటి మాటను తెల్సుకోలేరు; ఏమంటే, ఏ మాటలోనైనా లజ్జకూడా వుంటుందని, ఓ కారణమౌతుందని, యిది అతనియొక్క అకృత్రిమ అవివేకం——వుచితమైన, అనుచితమైన, చిన్న చిన్న గట్టులను ఆమె సునాయాసంగా దాటుతూ నడుస్తున్నది. యిదే

స్త్రీలయొక్క స్నేహాన్ని యితోధికంగా ఆకర్షించుతోంది. యిందులో కోపం జేయడానికీ, చీవాట్లు పెట్టడానికీ ఏమీ అవకాశమే దొరకదు. ఏజనం ఐతే తమ కర్తవ్యాన్ని, కర్తవ్య రాహిత్యాన్ని తమధ్యాసలో వుంచుకొని సంచరిస్తారో స్త్రీలు వారి పాదధూళిని తమ శిరస్సుల మీద వుంచుకుంటారు. స్వార్ధం, అశాంతి కలవారైతే;—ఉచితానుచితాలను అనుసరించని వారైతే ఆ స్త్రీలు వారి బాహుబంధాల్లో సంతోషంతో బంధించబడతారు.

తన టేబుల్ మీద వున్న ఒక బ్లాటింగ్ పేపర్ మీద ఓ నల్ల పెన్సిల్ తో గీతలు గీస్తూ గంట్లుచేసి కొంతసేపటి తరువాత విభా అన్నది—"మంచిదే! ఒకవేళ నా దగ్గర రూపాయలు గనక వుంటే యిచ్చేస్తాను. కాని ఈ గడియారం మాత్రం నీ దగ్గరనుంచి నేను కొనను."

అభిక్ ఉద్వేగ పూరిత స్వరంతో అన్నాడు—"బిక్షా?...ఒకవేళ నేను నీతో సమానంగా ధనమున్న వాణ్ణే ఐతే, నీయొక్క దానాన్ని ఉపకార రూపంలో పొందే వాణ్ణి—తిరిగి సమాన విలువలో ప్రత్యుపకారంగా నీకు చెల్లించేసేవాణ్ణి. సరే మంచిది. నేను పురుషుని కర్తవ్యం పూర్తి చేస్తాను తీసుకో. ఈ గడియారం తీసుకో. ఒక్క పైసాకూడా దీన్ని గురించి నీ దగ్గర తీసుకోను."

విభా అన్నది—"స్త్రీలకు తీసుకోవడంతోనే సంబంధం వున్నది. ఇందులో సిగ్గేమీ లేదు. కాని అర్థం మాత్రం యిదికాదు. గడియారాన్ని తీసుకోవడం మంచిదే.నా మాట

కొంచెం విను. నీవు దీన్ని ఎందుకని అమ్మాలనుకొన్నావు?"

"నీకు తెల్సేవుంటుంది. నా దగ్గర ఓ సిగ్గు మాలిన ఫోర్డు కారు వుంది. అదిప్పుడు నడుస్తున్న పద్ధతి పరమ అసహ్యంగా వుంది. దాని అంత్య క్రియలు జరగకుండా కేవలం నేను మాత్రం వ్యవరిస్తున్నాను. కాని యిప్పుడు ఎనిమిది వందల రూపాయలు ఇచ్చినట్లయితే, నేను దానిని మార్కెం వేసి ఒక మాదిరి "క్రాయిస్లర్" కారును తీసుకోగల్గుతాను. యిలాంటి ఆశతో వున్నాను నేను. స్వయంగా మరమ్మతు చేసుకొని దాన్ని కొత్త కార్లాగా చేసుకుంటాను."

"క్రాయిస్లర్" బండి ఎంతవుతుంది?"

"పెళ్ళి చేసుకోడానికి పోను."

"ఆమాదిరి మంచి పనిని నువ్వు చేస్తావా? అది సంభవమనికూడా అనిపించడం లేదు."

"బాగానే దండించావు నువ్వు. అయితే మొదట నిన్నే అడుగుతాను నేను—కుల్దా చరణ్ మిశ్రా కూతురు 'శీలా' ని నువ్వు చూశావా?"

"చూచాను. నీతోటి తప్పుగా అటూ ఇటూ—"

"అవును ఇతరమైన మార్గాలు వదిలేసి ఆమె సగర్వంతో నన్ను అనుసరిస్తున్నది. అదే ప్రగతి శీలమైనదిగా నిశ్చయం చేసుకొన్నది. భద్ర సమాజ రీతినే అధిగమిస్తుంది. అందులోనే ఆమెకు ఆనందం లభిస్తుంది."

"అదే, యువతీ సమాజపు హృదయంలో ముల్లులా

గుచ్చుకుంటుంది——ఇదికూడా ఏమంత తక్కువగా ఆనందించవలసిన విషయంగాదు.”

“నా మనస్సులో కూడా ఈ మాట వున్నది. కాని నీ నోటినుండి వింటుంటే బాగావున్నట్లనిపిస్తుంది. కొంచెం విపులంగా చెప్పు. ఏం? ఆ అమ్మాయి అందచందాలు ఓ రకంగా అన్యాయమేమీ కాదు. విధాత ఎలా రాసిపెట్టాడో అనికూడా అనవచ్చుగదా.”

“కేవలం సుందరీమణుల విషయంలో మాత్రమే విధాతను నమ్ముతావనిపిస్తున్నది.”

“ఎప్పుడు ఎవర్ని నిందించ వలసిన అవసరం వచ్చినా, ఏర్పడ్డా ఒక విరోధిని నిలబెట్ట వలసికూడా వస్తుంది: దుఃఖపు దినాల్లో ఎవరైనా కోప్పడవలసివచ్చి పడ్తే, కవిరాం ప్రసాద్ ఎదురుగా తన తల్లిని నుంచోపెట్టి యిలా అంటాడు—‘అమ్మా అని నిన్నిప్పుడు పిలవను. ఇప్పటివరకూ పిలుస్తున్నందు వలన్న ఏ ఫలితం దొరికిందో పిలవకపోయినా కూడా అంతకంటే ఎక్కువగానే ఆ ఫలితం దొరుకుతుంది. వీనివల్ల యింత లాభం అవశ్యం జరిగింది. ఎందువల్లనంటే భక్తుడు నిందించాలీ అనుకున్నా తన కోరికను పూర్తి చేసుకున్నాడు. నేనుకూడా నిందించే సమయంలో విధాతను తల్చుకున్నాను.”

“నిందించడం ఎందుకు?”

“అదే తెలియ చేస్తున్నాను. ఒక రోజున ఫుట్‌బాల్ మైదానంనుండి శీలాను, నేను నా బండిలో తీసుకు

వెళ్తున్నాను! డబ్ డబ్ లాగుతూ వెలువడుతున్న పొగ దారిని పోతున్న వాళ్ళ ముక్కుల్లోకి చేరుతోంది. ఇంతలో శ్రీమతి పకడోసే వస్తూ కనబడింది. నీవైతే ఎరుగుదువా మెను. తన కొత్త 'ఫియట్' బండిలో వుందామె. చేయెత్తి మా బండి నాపుచేసింది కొంచెం సేపటివరకు. "అవును తమ్ముడూ, కాను తమ్ముడూ" అంటూ మాటిమాటికీ ఓర చూపుల్తో డాబుగాలాగున్న నా కారును చూస్తోంది. ఒకవేళ నీ భగవంతుడు సామ్యవాది ఐతే, ఈ మాదిరి మహిళల తీరుల్లో హెచ్చుతగ్గులు చూపిస్తూ దారిని నడిచే లోకులమనసుల్లో ఈ మాదిరి మాటలు అనుకోటం అంటూ వుండేది కాదు."

"ఇందుకనే నీవు—"

"అవును ఇందువల్లనే నేను నిశ్చయించుకున్నాను. ఎందుకంటే ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా నేను శీలాను 'క్రాయిస్లర్' కారులో కూర్చోబెట్టుకొని శ్రీమతి పకడోసేకి ముఖం ఎదురుగుండగా హారన్ మ్రోగించు కుంటూ వెళ్ళాలి. ఒక మాటడుగుతాను నిజం చెప్పాలి. ఏం? నీ మనసులో ఎప్పుడూ"—

"నీవు ఎందుకని నన్ను యిందులో కీడుస్తున్నావు? విధాత నా రూపంతోపాటు ఆధిక్యత చూపలేదు. మరి నా బండికూడా యిందుకు సరిపోలదు. ఏమంటే నీ బండికి మార్కం వెయ్యలేను."

అభిక్ వెంటనే కుర్చీలోంచి లేచాడు. విభా పాదాల

దగ్గరకూర్చొని ఆమె చేతులు పట్టుకొని చెప్పడం మొదలు పెట్టాడు—"ఎవర్తోటి ఎవర్ని తూచటం? ఆశ్చర్యం! నీవు ఆశ్చర్యపడతావు; నేను చెబుతున్నాను. నీవు చాలా ఆశ్చర్య పడతావు, ఏమంటే నేను నిన్ను చూచి భయపడుతున్నాను. ఏదో ఒకరోజున ఎప్పుడో ఒకప్పుడు నీ భగవంతుణ్ణి నేను ఒప్పుకుంటాను. అలాగే ఐతే ఎప్పటికీ నన్ను రక్షించనవస రంలేదు. నేను నీలో ఎవరిమాదిరిగా కూడా ఈర్ష్యా భావాల్ని రేపలేక పోయాను. కనీసం నీవు నన్ను ఏమి తెల్సుకోనీలేదు. పరిస్థితులన్నీ నీకు తెలుసు—"

"చాల్లె వూరుకోండి. నేను ఏమీ ఎరగను. నేను కేవలం కొన్ని విషయాలే ఎరుగుదును. ఏమంటే నువ్వు విచిత్రమైన మనిషివి.ఎలాగైతే సృష్టికర్త అట్టహాసం వుందో అలాగే నీవూను."

అప్పుడు అభిక్ అన్నాడు—"నీవు నీ నోటిగుండా చెప్పలేవు. కాని నేను మాత్రం నిశ్చయంగా తెల్సు కున్నాను. ఏమంటే నీవు శీలాకు సంబంధించిన విషయాల్లో నా అభిప్రాయం తెల్సుకోవాలనుకుంటున్నావు. ఆమెకు కూడా నాలాగే పూర్తిగా అలవాటైంది—చిన్నతనంలోనే సిగరెట్లు త్రాగటం అలవాటైనట్లు తిరిగి తిరిగి వస్తుంటుంది. అయినాకూడా వదిలిపెట్టను. నోటితోటి చెట్ పట్ లాడి పోతుంది కాని మనసులో గర్వంతో ఉంటుంది. ఆ సంగతి కూడా నాకు తెల్సు. స్త్రీలయొక్క ప్రేమ ఎలాంటిదంటే విచిత్రమైన నావ ప్రయాణం వంటిది. నేను ఆటగాడిని. కనుక

ఆమె నాకు తెరచాప గాలివంటిది. నావను తనకై తానుగా లాగేటటువంటిది. ఆమె లేకుంటే నా కుంచె అట్టే వుండి పోతుండేది. నా దగ్గర కూర్చుంటూ వుండటంవల్ల శీలా హృదయంలో ఒక రకమైన అగ్ని ప్రజ్వలిస్తూ వుంటుందని దాని ప్రకాశం ద్వారా నా నరాల్లో ఏదో శక్తి ప్రవేశిస్తుందనీ నాకు తెల్సు. ఇది నా దోషం కాదని నీవు తెల్సుకోవాలి......తపస్వినీ ! నీవనుకుంటున్నావు గాబోలు ! అందులో నా విలాసం వుందని, లేదు. నిజంగా అదేమీ లేదు. కాని, నాకు ఆమెయొక్క అవసరం వుంది."

"ఇందువల్లనే నీకు క్రాయిస్లర్ కారు అవసరం వుంది."

"అవును. దీనిని నేను ఒప్పుకుంటాను. శీలాలో ఎప్పుడైతే గర్వం తలెత్తుతుందో, ఆమెయొక్క ఆకర్షణ పెరిగిపోతుంది. ఇందువల్లనే స్త్రీలు దట్టమైన గుడ్డలు చుట్టుకోవడం జరుగుతుంది. మా పురుషులం స్త్రీలయొక్క మాధుర్యాన్ని కోరుకుంటున్నాము. స్త్రీలు పురుషుల ఐశ్వర్యాన్ని కోరుకుంటున్నారు. ఈ మాటల పూతమీదనే వారి ప్రకాశత ఆధారపడి వుంది. పురుషులను గొప్పవాళ్ళను చెయ్యటానికి ఈ ప్రకృతియొక్క యంత్రమంతా వుంది. నిజమో కాదో మరి చెప్పు?"

"నిజమే ఔతుంది. కాని ఈ మాటగురించే విభేదం, ఐశ్వర్యం అన్నవాళ్ళెవరు? ఎవరైతే క్రాయిస్లర్ బండిని

అవశ్యం కోరాలో వారిలాంటివారే పురుషులను దైన్యం వైపు లాగుతున్నారు" అని అంటాను."

అభిక్ ప్రుత్తేజితుడై అన్నాడు. "బాగా తెలుసు కున్నావు. సరే నీవు దీనినే ఐశ్వర్యం అంటావా? దాని అత్యున్నత శిఖరానికి నీవు నన్ను చేర్చగల్గుతావు గాని నీ భగవంతుడెవడో మధ్యలో వచ్చి నిల్చాడు."

అభిక్ నుండి విసురుగా చేయి విడిపించుకొని విభా అన్నది—" ఆ ఒక్క మాటనే నీవు మళ్ళీ మళ్ళీ అనబోకు నేను సరిగ్గా దానికి విభిన్నంగా వింటూ వచ్చాను. ఇక్కడి వివాహం కళాకారుడికి వురిగావుంది. అతనిని ఈ ప్రేరణ పీక నొక్కేస్తుంది. ఒకవేళ నేను నిన్ను గొప్పవాణ్ణి చేయ గల్గితే ఒక రకంగా యింత శక్తి నాలో వుంటే—"

అభిక్ విచలితుడై అన్నాడు. "ఏంచేస్తావు? ... చేసేశావు! నాకున్న దుఃఖం ఏమంటే నీవు నా ఐశ్వ ర్యాన్ని అర్థంచేసుకోలేదు. ఒకవేళ అర్థంచేసుకొనేవుంటే, నీ ధర్మకార్యాలు అన్నీ త్రుంచుకొని నాయొక్క సహధర్మ చారిణి రూపంలో వచ్చి నా ప్రక్కన నిలచేదానవు. యిందు లోని ఏ బాధనూ ఒప్పలేవు. నావైతే ఒడ్డుకు చేరుకుం టుంది. ఐనాకూడా తీరస్థలిని, యాత్రికులను ఎంత వెదికినా దొరకరు. ఇదే నా పరిస్థితి. నా మధుకరివి! ... ఎప్పుడు నీవు నన్ను పూర్తిగా అర్థం చేసుకుంటావో ఏమో?"

"నాతో నీ కవసరం ఎప్పుడు వుండకుండాపోతుందో— అప్పుడు."

"ఇవన్నీ అనవసరపుమాటలు. చాలా అబద్ధ ప్రచారంతో నిండి వున్నాయి. ఇప్పుడు దీన్ని స్వీకరించు. ఏమంటే నీయొక్క తనువు, మనసు దీన్నెరుగును. నేను కాకుండా వేరే పోలేవు. ఏం? ఇది నాదగ్గర దాస్తున్నావా?"

"అలాగని చెప్పకున్నా ఏంటవుతుంది. అందువల్ల దాచివుంచితేఏం? కాని మనసులో అనుకున్నదేదో బీదతనంగా బయట పెట్టుకోలేను."

"నేను కోరుకుంటున్నాను—నేను బీదవాణ్ణి. నేను మాత్రం రాత్రింబవళ్లూ యిదే అంటాను. నేను నిన్ను కోరుతున్నా. నిన్నే కోరుతాను."

"ఇంకా దానికితోడు నేను క్రాయిస్లర్ కారునుకూడా కోరుతున్నాను అంటావు."

"ఇదే - ఇదే ఈర్ష్యఅంటే 'పర్వతో వహ్నిమాన్ ధూమాత్' ఈర్ష్యయొక్క ధూళిని మధ్య మధ్యలో నింపి వేస్తూ వుండు. ప్రేమ దాగియున్న అగ్నిని ప్రజ్వలించనివ్వు. నీ మనసు చల్లారిన జ్వాల ఏమీ కాదు" - అంటూ అభిక్ లేచి నుంచున్నాడు. చేయెత్తి "హుర్రే" అన్నాడు.

"ఇక్కడేంటీ కుర్రతనం చేష్టలు చేస్తావు. ఇందుకనే వచ్చావా పొద్దు పొద్దున్నే, ఓ స్కీము వేసుకొని."

"అవును ఇందుకోసమే వచ్చాను. ఒప్పుకుంటాను. ఏదో రెండో, నాలుగో యిలాంటికూడా వాగుతానని నే నేమెరుగుదును. దీనికి తోడుగాకూడా చేతి గడియారం యిప్పటి కిప్పుడే అమ్మేస్తానని నే నేమెరుగుదును? అదైనా

ఎవరో మనకు తగని విరోధుల ధరకు. కాని నీనుండి కేవలం విలువ తీసుకోడానికి రాలేదు. ఒకరకంగా ఎక్కడైతే నీ వ్యథయొక్క స్తోత్రం వుందో దాన్ని శేపి వుంచుదామని కోరి వచ్చాను. కాని నా భాగ్యంలో నా నొసట వ్రాసి యున్న సాటిలేని వ్రాత యిదే."

"అదెలా తెల్సింది? భాగ్యం ఎప్పుడూ ఢమరు లాగా మోగుతూ తాపామీద ఆట ఆడుతూ వుండదు. కాని చూడు—ఒక మాట అడుగుతున్నాను. నీవు ఒక్క సారన్నా నాతో ఈ మాటన్నావా? "నీ యీ లీలచూచి నా మనసులో ముళ్లు గుచ్చుకుంటున్నాయి అని నిజం చెప్తున్నా. ముళ్ళే గుచ్చుకుంటున్నాయి, నాకుమాత్రం."

అభిక్ అమితోత్సాహియై వున్నాడు. – "ఇదీ శుభ సంవాదం?"

విభా అన్నది – "ఈ మాదిరి ఉత్సాహితుడివి కాకయ్యో. ఇది ఈర్ష్య కాదు, అవమానం. ఆడపిల్లలతోటి గల ఈ నిమానసస్నేహం సభ్యతారహితమూ సంకోచ మూను. ఇందువలన స్త్రీజాతి అంతకూ నీ అశ్రద్ధ ప్రకటిత మౌతున్నది. నాకీ పద్ధతి నచ్చదు."

"ఇదేంటి ఇలా అంటున్నావు నువ్వు. ఏదో శ్రద్ధను ప్రదర్శించటం వ్యక్తిగతమైన విశేషతకాదూ? సాంతం నాకీలోకంయొక్క ప్రతినిధిని ఎక్కడైనా చూపించు? ఆమెకు ప్రతి శ్రద్ధను ప్రకటిస్తూ తిరుగుతుంటాను. సరుకును సూక్ష్మ బుద్ధితో పరిశీలించిసళ్లే! ... కాదు, ఒక్కసారే హోల్

సేల్ శ్రద్ధ! దాన్నే అంటారు - ప్రొటెక్షన్. వ్యాపారంలో బయటనుండి టాక్సులువేసి ధరను పెంచడం."

"అనవసరపు వాగుడు వాగబోకు."

'దీనర్థం ఏమంటే నువ్వు వాగుతావూ? మరి నేను వాగకూడదా! ఎవడన్నాడోగాని సరిగ్గానే అన్నాడు'— "భయంకర కాలం వచ్చింది. ఆడవాళ్ళు మాట్లాడుతారు - మగవాళ్ళు నిరుత్తరంగా వుంటారు."

ఇప్పుడు నీవైతే కేవలం మాటల్లోనే పడ్డావు. కాని నీవు బాగా ఎరుగుదువు, నేను ఏమనా లనుకుంటున్నదీ - ఆడవాళ్ళతోటి స్వభావసిద్ధంగానే పురుషులు కొంతదూరంగా ఉంటూ నడవాలి. అదే పురుషులకు భద్రత."

"స్వభావ సిద్ధంగా దూరంగా ఉంచడం అస్వభావం. చెప్తున్నా విను. మనమంతా ఆధునికమైన అభిరుచులు కలవాళ్ళం. "మోడరన్" నకిలీభద్రతలను ఒప్పుకోం. అసలు స్వభావాలను మాత్రమే ఒప్పుకుంటాం. శీలాను ప్రక్కనే కూర్చోబెట్టుకుని నడుపుతాను. స్వభావం ఐతే అక్కడే, పూర్తిగా సమీపంలోనే ఉండిపోతుంది. భద్రతపేరుతో గనుక మధ్యన రెండున్నర బారల దూరం విడిచిపెట్టెయ్యడం జరిగితే, దానిని స్వభావానికి మారుగా అశ్రద్ధే అనాలి."

"అభిక్ నీలాంటివాళ్ళు తమ ఆపేక్షతో స్త్రీలకు విశేషమైన మూల్యం యిచ్చి వారిని అతి మూల్యంగా మార్చివేశారు. ఇప్పుడు తమ స్వార్థంకోసం వారికి ధర నిర్ణయం చెయ్యక పోతే. ఆ మూల్యాన్ని ఒకవేళ ఈరోజున తిరిగి తీసికొనదలిస్తే తమ సంతోషాన్ని చౌకచేసేస్తోంది.

తమను తామే మోసగించుకొంటారు. కాని నేను వ్యర్థంగా వాగుతున్నాను. నా దృష్టిలో ఈనాటి ప్రపంచమే తుచ్ఛమైనది."

అభిక్ జవాబు చెప్పాడు - "నేను దానిని తుచ్ఛమైనదనీ, సిగ్గుమాలినదనీ అంటాను. ప్రాచీనకాలపు వృద్ధశివుడు కళ్ళు మూసుకు కూర్చున్నాడు. ఇప్పుడు ఈ ప్రపంచం నందీ, భృంగీల చేతుల్లోంచి తీసుకొని మన చేష్టల్ని ఆకృతుల్ని మజాలోకి మారుస్తున్నారు. నేను ఈ కాలంలో జన్మించాను. అందువల్ల భోలేనాథ్ భక్తుణ్ణిగా తయారై కళ్ళు మూసు కూర్చోలేను. కాని నందీ భృంగీలకు మారుగా, వికృతరూపపు ముఖాలకు నకిలీలు తయారుచేస్తే పేరు ప్రాపకంలో కొచ్చేస్తుంది."

"మంచిది బాబూ మంచిది. వెళ్ళు బాబూ వెళ్ళు ఓ ముఖం తయారు చేసుకొని నాల్గు వీధులూ తిరుగు. కాని ముందుగా నాకుమాత్రం ఒక్కమాట వున్న దున్నట్లుగా చెప్పు. లోకంలోని ఆడపిల్లలంతా నిన్ను వెంటవేసుకొని, ఈమాదిరి లాగులాటల్లోనే ఉంటున్నారు. ఏం అదే నీకు బాగా ఉంటున్నదా? ఈ పద్ధతి నీ పూజానీయతకేమీ దెబ్బ తగల్దా? మీరూ మీవంటివారూ మాట మాటకీ దానినే త్రిక్ అనీ, ఆనందాతిశయమనీ అంటుంటారు. ఏం, ఈ గుంపంతా దీనిని కాలరాయడం జరగడంలేదా?"

"ఐతే నిజంగా చెప్తాను విను. దేన్ని త్రిల్ అని అంటున్నామో యక్సైటెసీ అంటున్నామో అసలులో దర్జా అనబడే వస్తువు అందులోనే ఉంది. అది భాగ్యంవల్లే

అప్పుడప్పుడూ దొరుకుతూంది. అటువంటిదాన్ని నీవు గుంపంతా కాలికింద వేసి రాయడంఅంటూ మాట్లాడేశావు. అది పనికిమాలిన వస్తువ. అతుకులబొంత లాంటి సెకెండ్ హాండ్. బజారుల్లో చవగ్గా అమ్మేది – మరి, సర్వత్రా ఉత్కృష్టమైన సరుక్కు విలువకూడా ఎక్కువే ఉంటుంది. మరి ఇంత విలువను ఏధనవంతుడు వెచ్చించగలడు?"

"నువ్వు ఇవ్వగలవు అభిక్. తప్పకుండా ఇవ్వగలవు. పూర్తిగా ఇవ్వగల తాహతూ నీదగ్గర ఉంది. కాని విచిత్రమైన స్వభావం నీది. చిరిగింది, విరిగింది. ఆర్టిస్టులకు ఏదో కొంత ఆకర్షణ కలిగిస్తుం దనుకుంటాను. దానిమీదే ఆర్టిస్టులకు కుతూహలంకూడా ఉంటుంది. సంపూర్ణమైన సుందర వస్తువు మీ దృష్టిలో సుందరమైందే కాదు. పోనీ యివన్నీ పనికిరాని మాటలు. ప్రస్తుతం కొంత కాలంవరకు క్రొయిస్లర్ బండిమీద తమాషాను ఎంతవరకు వీలుంటే అంతవరకే పోనీయ్." ఇలా అని విభా లేచి ప్రక్కనున్న గదిలోకి వెళ్ళిపోయింది. తిరిగివచ్చి అభిక్ చేతుల్లో ఒక నోట్లకట్ట బెడ్తూ ఆమె అన్నది—"ఇది తీసుకో, తమ ఇన్‌స్పిరేషన్, తమ ప్రేరణ గొప్పవారి ముద్రతోనేకాని దానికి బదులుగా నీవు నన్ను ఆ గడియారం తీసుకోమని అనవద్దు."

అభిక్ కుర్చీకి తల ఆనించి నేలమీద కూర్చొని ఉన్నాడు. విభా ఆ క్షణాన అతని చేతుల్ని అందుకొని అన్నది–"నన్ను అపార్థం చేసుకోకండి. అభి నీ దగ్గర లేడు. నా దగ్గరే ఉన్నాడు. ఈ అవసరంవల్ల."

విభాను అడ్డగిస్తూ అభిక్ అన్నాడు – "నావద్ద లేదు. నేను ఈ సమయంలో దరిద్రంతో ఉన్నాను. మరి నీ చేతిలో అవకాశం వుంటే నాకున్న లోటును పూర్తిచెయ్. ఈ రూపాయలసంగ తేమాతుందో మరి."

విభా అభిక్ చేతులపైన స్నేహపూర్వకమైన భావ ప్రేరణలో నిమురుతూ అంది–"ఏదైతే చేయలేకపోతున్నానో దాన్ని గురించిన దుఃఖమే నా మనసులో వుండిపోతున్నది. ఎంత చేయగల్గుతానో అంత......దానికై నన్ను ఎందుకు వంచించా లనుకుంటున్నావు ?"

"కాదు కాదు. అలా ఎప్పటికీ జరగదు. జరగడానికి వీల్లేదు. నా నుండి సహాయంపొంది శీలాను గాలి మేపుతూ తిరగనా ? నేనూ యిదే ఆలోచించాను. ఏమనంటే ఈ ప్రస్తావనల మీదే నీవు నన్ను ధిక్కరిస్తావని, అదే ఆశతో వున్నా."

"ఎందుకు కోపగిస్తాను ? నీ యీ పాడు నడవడిక ఎంత జాగుచేసింది. ఇహ ఆఖరికి శీలా గురించి ఇంక ఘూతుకమా? నీకు కొంచెం కూడా బాధ లేదూ ? నీ యీ రకమైన కుర్రతనం శాదవలు ఎన్నోసార్లు చూశాను.లో లోపల నవ్వుకుంటూ వుంటాను. నేను ఎరుగుదును. కొన్నాళ్ళు దాకానే ఈ మాదిరి ఆట ఆడే నీ అదిరిపాటు.ఇంకా ఏమంటే ఓ స్థాయి సంపాదించగానే నీ యీ పథం చలించుతుందని కూడా నే నెరుగుదును. నీకు తాంబూలం కావాలా? ఒక వేళ నిన్ను యిక్కడ ఎవరైనా చూస్తే సహించరు కూడా."

"విభా నీవు నన్ను బాగా ఎరుగుదువు. ఇందువల్లనే యింత ఎక్కువ నిశ్చింత వహించి వుండగల్గుతున్నావు. నాకూ తెల్సి పోయింది. ఆడపిల్లలు నాకు బాగా నచ్చుతారని. కాని యిలా 'బాగు' అనిపించడం ఒక రకమైన నాస్తికత. అందులో కట్టుబాటు ఏమీ లేదు. రాళ్ళతో నిర్మించిన మందిరంలో ఎవర్నీ బందీగా వుంచలేరు. ఒకరకంగా స్త్రీలు నాకోసం ఓ నాస్తికునికి దేవికలు. అంటే ఆ ర్రిస్టు ముక్కు మూసుకొని చావలేదు. అతడు ఈ సాగరం ఈదుతూనే అనాయాసంగా ఓ వడ్డుకూడా చేరుతాడు. నువ్వు లోభివేమీ కాదు. నీ యొక్క ఆసక్తి రహితమైన మనసులో అన్నింటికన్నా గొప్ప దానగుణం స్వాధీనం చేసుకో గల శక్తి వున్నాయి.

విభా నవ్వుకుంటూ అన్నది—"నీ పొగడ్త యింకా వుందనీ, ఆ ర్రిస్టునివంటి వాళ్ళు పెద్దవాళ్ళయి, పిల్లలా మొదలెట్టిన ఆట, ఆ ఆటయొక్క ఆట వస్తువులు నా నుండే తీసుకున్నావనుకో—"

"కాదు కాదు ఒక్క మాటడుగుతాను. నీ యొక్క ట్రస్టీల యొక్క పిడికిల్నుండి ఈ రూపాయలు నువ్వెలా తీసుకున్నావు ?"

"వున్నదున్నట్టు చెప్తే నీవు సంతోషపడవు. నీకూ తెల్సే వుందిగా, నేను అమర్‌బాబు దగ్గర గణితం నేర్చుకుంటున్నానని."

"నీవు అన్ని విషయాల్లోనూ నాకన్నా మించిపోవాలనుకుంటున్నావా ? విద్యలో కూడానా ?"

"వాగవద్దు. కొంచెం విను. నా యొక్క ట్రస్టీల్లో ఒకరున్నారు. ఆయన పేరు ఆదిత్యమామ. ఆయన స్వయం గానే ఓ ఫస్టుక్లాసు మెడలిస్టు. ఆయన అభిప్రాయమేమంటే ఒకవేళ వీలు చిక్కితే రెండవ 'రామానుజన్ కావచ్చునని. అతని ద్వారా నిరాకరించబడిన ఒక ప్రాబ్లమ్‌ను ఆయనఐన్ స్టీన్ దగ్గరకు పంపాడు. దానికేం జవాబు వచ్చిందో అని నేను నిరీక్షించాను. అటువంటి వాటికి సహాయపడటానికి అప్పట్లో ఒక అవసరమూ వుంది. ఏమంటే, ఆయ గౌర వాన్ని పూర్తిగా కాపాడవలసి వుంది. అందుచేత నేనాయ నతో అన్నాను– నేను అమర్‌బాబుగారి దగ్గర గణితం నేర్చుకుంటాను అని. ఈ మాటకు మావయ్య చాలా సంతోషపడ్డాడు కూడా. ఆయన నాకు చదువు చెప్పించే ఖాతాలోంచి, నాకోసం ఓ పెద్ద మొత్తమే తీసి నా దగ్గ రుంచాడు. అందులోంచే నేను వారికి రూపాయలిస్తుంటాను.

ఈ మాట వినగానే అభిక్ ముఖాకృతి ఎలాగో ఐపోయింది.నవ్వటానికి ప్రయత్నంచేస్తూ అతడిలాఅన్నాడు:

"కొందరు ఆర్టిస్టులు కూడా పైసా కోసమే వున్నారు ఏదో కొంచెమంత సహాయం దొరికితే మైకేల్‌ఏంజెల్‌లాగా తక్కువలో తక్కువ గడ్డందాకా జేరగలరు.

"అతడైతే సహాయం లేకుండానే అందాకా చేర గలడు. సరే చెప్పు. నువ్వు నాదగ్గర నుండి డబ్బు తీసుకుం టావా లేదా ?"

"ఆట వస్తువుల వెల మాదిరిగా అయితే........"

"అవునండి, ఇదైతే మా యొక్క శాశ్వత ధర్మం.

మీవంటి వాళ్లు ఆటవస్తువులకోసం ధరలను చెల్లిస్తుంటారు. యిందులో నష్టం ఏముంది? ఆ తర్వాత పెంటదిబ్బ వుండనే వుంది."

"క్రాయిస్లర్ కారుయొక్క కర్మకాండ అంతా యిక్కడనే ఐపోతూంది. ఇక ప్రగతి సీలం అంతా ఆ డొక్కు ఫోర్డు కారులో బడ బడ ళ్లాడుతూ పోతూనే వుంది. నా దురదృష్టం వల్లో ఏమో, యిప్పటి ఈ మాటలన్నీ బాగున్నట్టనిపించవు. అమరబాబు విదేశాలకు వెళ్ళటానికి రూపాయలు పోగుచేస్తున్నాడు అక్కణ్ణుంచి వచ్చేప్పుడు అసాధారణమైన ప్రామాణిక పత్రం ఒకటి తీసుకువస్తాడు"

విభా అన్నది— "నేను నా హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అలాగే జరగాలని. ఇందులో దేశానికి కూడా గౌరవం వుంది."

అభిక్ కొంచెం గొంతెత్తి అన్నాడు. నేను కూడా విదేశాలకు ప్రయాణం కడ్తాను, నువ్వు ఆశించు, ఆశించకపో... అతనైతే తర్క శాస్త్ర ప్రమాణంలో కట్టుబడిపోయి అదే దారిలో కొట్టుకొనిపోతాడు. కాని ఆర్టుకు,ఆర్టు యొక్క ప్రామాణికమైన యోగ్యత లభిస్తుంది అభిరుచి ద్వారా. అతనైతే రసిక ప్రియుల మార్గంలో వాడు. అది మామూలు దోవే. గ్రాండ్ట్రంకు రోడ్ మాత్రం కాదది. కళ్ళకు గంతలు కట్టుకున్నవాళ్ళు, గానుగెద్దులాగ ఒక్కచోటే తిరుగుతూండేవాళ్ళు... పాతకాలపు అలవాటు, చాదస్తం గల శంవల్ల నాకెక్కడా పని జరగదు. నేను కూడా ఎటువాళ్ళుండే దేశంలోకి పోవాలంటే. ఎటువంటివాళ్లను

అటువంటి పద్ధతుల్లో చూడగల దేశం పోవాలి. ఏదో ఒక రోజున నీవు మీ మామతో చెప్పాల్సే వుంటుంది. నేను కూడా ఏదో సాధారణమైన మనిషి నేమీ కాదు. అతని మేన కోడలికి——"

"మేనకోడలి సంగతె త్తకండి. నీవు మైకేల్ ఏంజిల్ సమానత కలిగినవాడివి ఔనా కాదా ? ఇది తెల్సుకోడానికి తూకం అవసరం కూడా ఏమీ వుండదు. ఇప్పుడు చెప్పు నువ్వు చూడాలనుకుంటున్నావా విదేశాలు ?"

"అదే నా శాశ్వత స్వప్నం."

"ఐతే తీస్కో తీస్కోకపో——ఈ దానాన్ని! ప్రభావిత చరణాల్లో అది నా అర్ఘ్యం అనుకో."

"వుండనీ, ఈ చర్చ నిప్పటికి వుండనీ. ఇటువంటిది వినటం చెవులకు బాగాలేదు. గణిత అధ్యాపకుని మహిమ సార్థక మవుతూంది. నాకు మాత్రం ఈ యుగం నిజమూ కాదు. మంచిది కాదు. భవిష్యతీ యుగమే నిజమయింది. నేనొక మాట మాత్రం చెప్పగలను. ఏమంటే ఆరోజు తప్పకుండా వస్తుంది—— అప్పుడు నువ్వు అలవాటులో అర్ధరాత్రి ముఖం చాటుచేసుకొన్నా ఆయన పేరుతోపాటు నా పేరు కూడా ఎల్లప్పుడూ శాశ్వతంగా జడల్లుకొనే వుంటుంది. కాని అలా జరగలేదు."

"అభిక్ యిప్పట్నుంచే నీ నిష్ఠూరాల దొరుకుతూ వున్నయ్. హాస్టేరిటీ చూడవల్సిన అవసరం. నాకేమీ రా

నీవు ఏ దండనను గూర్చి మాట్లాడుతున్నావో మాత్రం తెలీదు. నాకు యీ మాత్రం తెల్సు. ఏమం

కోసరం ఏదైతే పెద్ద దండనౌతుందో దాన్ని నీవు అర్థం చేసుకోనేలేవు. అదే నా చిత్రం. కొత్త ప్రపంచం రాబో తూంది. వర్ణసభల్లో గొప్పవాళ్ళ కంటే గొప్పవాళ్ళు ఆఘుని కులు పోగవుతారు. నా దర్శనం నీకు దొరకదప్పుడు—" యిలా అని అభిక్ లేచి ద్వారం వైపుకు వెళ్లాడు.

విభా అన్నది—"ఎక్కడికి పోతున్నావ్ ?"

"సభకి.

"ఏమిటా సభ"

"సెలవులో విద్యార్థులతో పాటు నేను దుర్గా పూజ చెయ్యాలి."

"నువ్వా దుర్గా పూజ చేస్తావా ?"

"ఆఁ"

"ఆఁహాఁ !"

"నేనూ చేస్తాను. చేసినప్పటికీ ఇవన్నీ నేనేమీ ఒప్పు కోను. యిందు గురించి ముప్పది మూడు కోట్ల మంది దేవ తలు, యింకా వాళ్ళ ఉపదేవతలు, వారందరి మధ్యా ఏ విధమైన సంఘర్షణా జరగదు."

విభ తెల్సుకుంది. ఏమనంటే తన దేవతల్నే అత డలా ఎగతాళి చేశాడని. ఏ మాటా ఆ సమయంలో తోచి నది కాదు. తోచని కారణం చేతనే ఆమె తల వంచుకుని కూర్చుంది.

అభిక్ దర్వాజా దగ్గరకు పోయి వెంటనే తిరిగొచ్చి అన్నాడు—"నువ్వో నూతన జాతీయ వాదివి. భారతదేశంలో సమానత్వాన్ని ప్రతిష్ఠించడం పట్ల కలలు కంటున్నావు !

ఏ దేశంలో ఐతే ధర్మాల్ని ఆధారం చేసుకొని రాత్రిం బవళ్ళు రక్తాన్ని ధారపోస్తున్నారో ఆ దేశంలో అన్ని ధర్మాల్లోనూ సమానత్వపు స్థాపన గావించడం వంటి పుణ్య వ్రతాన్ని మా వంటి నాస్తికులం మాత్రమే పూర్తిచేయ గలం. మేము మాత్రమే భారతదేశాన్ని రక్షించడానికి సిద్ధ పడతాం."

అభిక్ యొక్క నాస్తికతావాదం ఎందుకింతగా పెరిగి పోయిందో విభాను తెలిసే వుంది. అందువల్లనే అతనిపట్ల ఆమె అసంతృప్తి చెందకుండా వుండగలిగింది. దీని పరిణా మం ఏమవుతుందో కూడా ఇప్పుడామె ఆలోచించి చూడ లేక పోయింది. ఆమె దగ్గర వున్నదేమయినా సరే ఆమె పూర్తిగా యిచ్చెయ్యగలదు. కేవలం తండ్రిగారి కోరికకు సంబంధించిన విషయంలో ప్రశ్న అంటూ ఎక్కడయితే వుత్పన్నమై నిలబడుతుందో అక్కడే పట్టుదల వుంటుంది. తండ్రిగారి ఇష్ట ప్రకారం అయితే యే మతాన్ని కూడా వొప్పుకోవడం జరగదు. కాగా, అది తర్కంతో కూడుకున్న విషయం. అదేమో అతని ప్రతివాదం జరగదు. అనేకసార్లు ఆమె యాచించింది. ఏమంటే అతను దానిని యేదో రకంగా అధిగమిస్తాడు. కాని, ఆఖరికి దానినుంచి ఏదో రకంగా కాలు కదపలేడు...

అప్పుడే నౌకరువచ్చి కబురు చెప్పాడు— "అమర్ బాబు వచ్చాడ"ని. యిదివిని అభిక్ వెంటనే వేగంగా మెట్లు దిగి వెళ్ళిపోయాడు. విభాయొక్క మనస్సు మథనపడింది. మొదట ఆమె ఆలోచించింది, యివాళ చదువు చెప్పటం

జరుగదు లెమ్మని. కాని, మరుక్షణంలోనే మనసును నిబ్బ రించుకొని ఆమె అన్నది— "మంచిది అయన్నిక్కడకే పిలువు!" మరల యిలా అన్నది— "చూడు! ఆయన్ను అక్కడే కూర్చోబెట్టు, నేను ఇప్పుడే వచ్చేస్తాను".

నౌకర్ను పంపించేసి ఆ క్షణంలోనే ఆమె తన గది లోకి వెళ్ళి పడకమీద బోరగిలపడి తలగడను పెనవేసుకొని వెక్కి వెక్కి ఏడవనారంభించింది.

చాలాసేపటి తరువాత ఆమె తనంతట తానుగా పూరటచెంది, లేచి చేతులూ, ముఖం కడుక్కొని మెల్లగా బయట గదిలోకి వెళ్ళింది. వెళ్ళి ఆమె అన్నది– "ఇవ్వాళ శెలవు తీసుకోవాలనుకుంటున్నాను."

"ఏం ? ఎందుకని ? వంట్లో బాగోలేదా ?"

"కాదు వంట్లో బాగానే వుంది. చాలకాలం నుంచి 'ఆదివారం' శెలవు రక్తంలో కలసి జీర్ణించుకపోయిందిగా, వుండి వుండి దాని ప్రకోపం పెరిగిపోతోంది. అదీ అసలు సంగతి."

అధ్యాపకుడన్నాడు– "ఈ శెలవుకు చెందిన జీవ కణాలు నా రక్తనాళాల్లో కలసిపోయే అవకాశం యిప్పటి దాకా దొరకలేదు. సరే, నేనుకూడా శెలవు తీసుకుంటాను. దీనికి కారణం కూడా ఏమంటే ఈ సంవత్సరం కోపెన్ హేగన్‌లో అంతర్దేశీయ గణితశాస్త్ర మహాసభ జరుగు తోంది.మరి నాపేరు వారిదృష్టిలోకి ఎలావచ్చిందో నాకుబోధ పడలేదు. భారత దేశంలోంచి కేవలం నన్ను మాత్రమే

ఆహ్వానించటం జరిగింది. యింత పెద్ద అవకాశం లభించి నప్పుడు జారవిడువ కూడదు.”

విభా వుత్సాహంతో అన్నది- “అవశ్యం. మీరు తప్పకుండా వెళ్ళాలి.”

అధ్యాపకులవారు లోలోపల సంతోషించారు. “ఆ పైవాడు నన్ను ఏరకంగా ప్రతినిధి మండలిలోకి పంపిస్తాడో. అదే నాకు పదివేలు! అదే పూర్తిగా ఆలోచించ శక్యం కాకుండా కూడావుంది. ఏదో ఒకరకంగా నా తల తిరిగిపోకుండా వుండాలి.నా యొక్క మేలుకోరేఆడబ్బుకోసమే ఆలోచిస్తున్నాను. నేను ఒక మిత్రుడికోసం వెదుకుతున్నాను. ఆయన ఎలాంటిమిత్రుడుకోసమూ అంటే,మరీ అంత ఎక్కువ బుద్ధిమంతుడుకాకుండవుండేటట్టు.నేను అప్పుడు బదులుగా దేనినయితేతాకట్టుపెట్టదలుచుకున్నానో, పెట్టగలనో,అదిమాత్రం తరాజులో తూయడానికి పనికిరాదు - వన్నె రాయిమీద గీయడానికి పనికిరాదు. మేము వైజ్ఞానికులం. విశ్వాసంపొందే ముందుగానే ప్రమాణం చేసుకుంటాము. ధనం గురించి ఆలోచించే ధనికులుకూడా ఏదో రకంగా గట్టి వస్తువుల గురించే వెదుకుతారు. వాళ్ళను మోసగించడం సాధ్య పడదు.”

విభా కొంచెం వుత్తేజిత అవుతూ అన్నది- “కావాలంటే ఎక్కడ్నించయినా సరే, ఒక చోటునుండి గాకుంటే మరో చోటునుంచి నేను ఒక మిత్రుడ్ని అలాంటివాడ్నే వెదికి తీసుకొస్తాను. అంత పెద్ద తెలివిగలవాడు కాకుండా

వుండి రూపాయలు యిచ్చేవాడ్ని. యిందు గురించి మీరు చింతించ నక్కర లేదు.

అమర్‌బాబు ఒక రకంగా ఎత్తరి - నల్లని దేహం - వత్తూ పొడుగుల శరీరం - విశాలమైన తలా, తలకు తగ్గ జుట్టూ, ప్రేమ స్వరూపంగల ముఖవర్చస్సు చూడగానే అనిపిస్తాడు ఎవరితోనూ శత్రుత్వాన్ని కొనుక్కునే అవకాశం దొరక లేదని. కళ్ళల్లో పరధ్యానం కనుపించదు కాని, దూర దృష్టిమాత్రం కనబడుతుంది. దారిని పోతూవుండే సమ యాల్లో ఆయనను రక్షించే భారం ఇతరులమీద వుంటూ వుంటుంది. మిత్రులు ఆయనకు చాలా తక్కువమందే వున్నారు. కాని, ఏదో నల్గురు పరిచయస్తులు కూడా లేక పోలేదు. వారు ఆయన విషయంలో చాలా పెద్ద ఆశను పెట్టుకున్నారు. యింక మిగిలినవారూ. సాధారణ పరిచయం గలవారు ముక్కు ముడుచుకొని 'హాయిబ్రో' అంటుంటారు. మాటా మంతి తక్కువగానే వుంటుంది. ఇందువల్ల లోకు లకు అనిపిస్తుంది: సహృదయత యితనికి తక్కువ అని. దీని తాత్పర్యం ఏమంటే అతనికి మానసిక కార్యకలాపాల ఆర్భా టాల కోసరం సుఖం విషయంలో ఇతరులు అతని గురించి ఏమనుకుంటారు అంటే, అతనికి జీవితంలో రద్దీ రట్టూ ఏమీ లేదులెమ్మని. అయితే అది ఆయనకు తెలియనే తెలియదు.

అభిక్‌కు యివ్వడం కోసరం, ఈరోజు విభా ఎనిమిది వందల రూపాయలదాకా తీసుకున్నది. అది కేవలం ఒక అంధోద్వేగం యొక్క లక్షణం. విభాయొక్క నిష్టా నియ

నూలపట్ల ఆమె మామగారికి అచంచలమైన విశ్వాసంవుంది. ఎప్పుడూ కూడా ఈ విషయంలో అతిక్రమణ అంటూ జరగ లేదు. విభాయొక్క మామ ప్రపంచం యొక్క వ్యావహారిక విషయాల్లో మహా చతురుడు. అయినా కూడా ఏ విషయం లోనూ కల్పించుకోడు. ఏవంటే స్త్రీల జీవితాల్లో నియ మాలను ధిక్కరించే తాకిడి అకస్మాత్తుగా ఎక్కడ్నుంచో వచ్చేస్తుంది. ఇలా అకస్మాత్తుగా జరిగే పనిని; దాని శిక్షను, లజ్జతో కూడిన పూర్తి స్పష్టతతో సహా, తన మనసుకు తెలిసున్నదంతా... తన ధర్మాన్ని విభా, అభిక్ ముందర తెచ్చి పెట్టేసింది. చేరవేసిన ఆ ధర్మం మరలా ఇప్పుడు నియమాల జోలెలోకి వచ్చింది. ఈ సమయాన అమర్ విషయంలో స్పర్థతో కూడిన ఆ ప్రేమావేగం లేనేలేదు. తన అధికారంనుండి బయటకు వెళ్ళి ఎవరికో రూపాయలు అప్పు ఇచ్చేమాటను, ఆమె సహించికూడా, తన మనస్సు లోకి రానివ్వలేదు. ఆమె ఇలా అని నిశ్చయం చేసుకుంది. తల్లియొక్క ఉత్తరాధికారం నుంచి తనకు లభించిన ఆభర ణాలను అమ్మివేసి, ఆ వచ్చిన ధనాన్ని అమర్‌బాబు విదేశ యాత్ర కోసరం ధర్మంచేద్దా మనుకుంది.

విభాయొక్క ఇల్లు బాలబాలికల పోషణా భారంతో నిండివుంది. వారి చదువులకు చెందిన గొడవల్లోకూడా అతని సహాయం వుంటున్నది. భోజనాలు సిద్ధం అయిన తరువాత యిప్పటిదాకా ఆమెవద్ద కూర్చొని ఆమెకోసం ప్రతీక్షచేస్తు న్నారు పరివారమంతా. ఈ రోజు ఆదివారం. ఇందువల్ల

తొందరగా తొందరగా పనులన్నీ జరిగిపోయాయి. భోజ నాలు పూర్తయ్యాయి.

*　　*　　*　　*

పెట్టెను తీసి, అందులోని ఆభరణాలను ఒక గుడ్డ మీద విస్తరించింది. తన పరివారంవారి ఆభరణాలకోసం కబురు పంపింది. ఇంతలో బయటనుండి అభిక్ వస్తున్నాడు. అలికిడి వినవచ్చి, మొదట విభా మనసులో ఆ నగలు దాచేద్దా మన్న అభిప్రాయం కలిగింది. కాని, తిరిగి ఆమె అవి ఎలాగావున్నాయో వాటినలాగే పడుండ నిచ్చింది. అభిక్ వద్ద ఏ విషయంకూడా, ఏ రూపంగానూ దాచి వుంచటం, ఆమెకు అసంభవమే.

గదిలోకి ప్రవేశించిన తరువాత, కొంతసేపటిదాకా అభిక్ వాటిని చూస్తూ నిలబడి వున్నాడు. ఆ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకున్నాడు. అప్పుడన్నాడు— "సాధారణమైన వ్యక్తి గురించి ప్రయాణానికి సన్నాహం చేస్తున్నావా?... నా గురించి అయితే నీవు మహామాయచేసి మూటల్లో పెట్టేస్తావు! మరి తమ అధ్యాపకులవారి కోసం అవసరమైన వన్నీ పోగుచేస్తున్నావు? ఏం? అధ్యాపకులు మహాశయ గారికి తెలుసా యిదంతా."

"లేదు. తెలియదు."

"తెలుసుకుంటే ఆయన విజ్ఞాన పోరుషాలకి దెబ్బ తగలదూ?"

"నేను క్షుద్ర జనులకు దానం చేసేదానికన్నా మహా జనులకు దానం చేసేదాంట్లోనే అధికృత వుందని తెలుసు

కున్నాను. నా ఈ అధికారం నుంచి, నన్ను అదే అనుగ్ర హిస్తుంది. అదే దయతలుస్తుంది."

"ఇదయితే తెలుసుకున్నావన్న మాట! మరి స్త్రీల శరీర అలంకార సంపదంతా మమ్మల్ని ఆనంద పరచటం కోసం అనుకుంటే, మేము మాత్రం సాధారణులమే కాదా? అవి ఎవరో విదేశాలకు వెళ్ళడానికి మాత్రంకాదు. వారు ఎంత గొప్పవారైనా సరే, ఈ వస్తువులను మీరు యింతకు ముందే మా దృష్టికి అలంకరించి పెట్టి ఉంచారు. ఇవి ఏ ముత్యాలో ఏ కెంపులో కూర్చిన హారాలు, దీన్ని నేను ఒకరోజున నీ మెళ్ళో చూచాను. అది మన తొలిసారి కొద్దో గొప్పో పరిచయం ప్రారంభమయిన రోజు. ఆ ప్రథమ పరిచయంయొక్క స్మృతిలో చక్కగా కలసి మెరసిన హారం యిది. ఇప్పుడు ఈ హారం నీ వొక్కదానిదేనా? నాదిగూడా కాదా?"

"మంచిది ... కాకపోతే ఈ హారాన్ని నీవే తీసుకో!"

"నీ అధీనం నుండి ఈ హారం తొలగిదంటే వ్యర్థ నిరర్థక మవుతుంది. అప్పుడు ఇది దొంగ సొత్తుగూడా అవు తుంది. నేను ఏమని ఆశ పెట్టు కూర్చున్నానంటే; దాన్ని నీతో సహా, సర్వుల సమక్షంలో తీసుకుందా మనుకున్నా. కాని, ఈమధ్యలోనే నీవు ఈ హారాన్ని యింకొకరి కిస్తున్నావంటే నువ్వు చాలా అన్యాయం చేస్తున్నా వన్న మాట నన్ను."

"ఈ హారం మమ్మ యిచ్చింది. నా వివాహకట్నంగా

యిచ్చి పోయింది. వివాహాన్ని వేరేచేస్తే ఈ నగలకు విలువేముంది? ఏవన్నా గానీ, ఏదో ఒక శుభాశుభ లగ్నంలో ఈ కన్యను ఈ నగల అలంకారంలో చూడాలని నీవు కోరుకోవద్దు."

"అన్యధా వేరే నిర్ణయ మేదైనా వున్నదా అని పిస్తుంది?"

"అవును. అయిపోయింది, వైతరణి వొడ్డున. పోనీ ఒక పనిచేసేదా? ఈ నగల్లోంచి కొన్ని వొదిలేసిపోతా."

"నా విషయంలో మాత్రం వైతరణి వొడ్డుకు దారే లేదు. దారి మూసేసుంది."

"అలా అనబోకు, ఎక్కడయినా సజీవపాత్రత ఏదో ఒక అదృష్టంవల్ల నీ జనన పత్రికకు అంటి వుందేమో!"

"అబద్ధం చెప్పను. జనన పత్రిక పూర్తిగా అసంభవ మని చెప్పలేను. శనిదశలో ఏదేని సహధర్మచారిణి అనుకోకుండా వచ్చి కూడిందంటే, అప్పుడే అర్థం చేసుకో; పురుషుడికి మృత్యుయోగం మీాది కొచ్చిందని."

"కావచ్చు. కాని, ఇటువంటివి కొన్ని సమయాల్లోనో, తరువాతనో, సహధర్మచారిణి ఆగమనానికి పూర్వమేనో వచ్చి కూర్చుంటే!"

"అంటే... దాన్నే అంటారు 'అనుబంధ బంధము' అని. ఇందుకనే అంటున్నాను; ఏదో ఒకరోజు అనుకోకుండా భాషికం, ముకుటం ధరించిన నన్ను చూచావంటే– 'పరహస్తం గతంగతః' అనీ, ఏ విధంగా అయితే—"

"అవు! ఇప్పుడు ఆశ్చ దశిపించను. అయితే నేను

కూడా అకస్మాత్తుగా యిది పరహస్తం యొక్క లోటుని తెలుసుకుంటాననుకో. అప్పుడు ?"

"ఛీ! ఛీ! ఈ మాట నీ నోటంట వినటం బాగా లేదు. పురుషులు దేవీ అంటూ మీవంటి వారినే స్తుతి చేస్తుంటారు. ఎందుకంటే, వారి అంతర్ధానం తరువాత మీరు వారికోసం ఎండి వోరుగై చావ సిద్ధమై వుంటారు గనుక. పురుషుల్ని ఎవరూ పొరపాటున గూడా, దేవు డనరు. ఎందుకంటే, లేమిలో వుండిగూడా, వారు బుద్ధి పూర్వకంగా బుద్ధిమంతుని మాదిరిగా లోటును దూరం చేసుకోవాలని సిద్ధంగా వుంటాడు గనుక. ఒక నిష్ఠతో మీరు గౌరవాన్ని కాపాడటం కోసరం, ప్రాణమైనా యిస్తారు. మంచిదే, 'సైకాలజీ'ని యిప్పుడు ఓ ప్రక్క వుండనియ్యి. నేను ప్రస్తావించే దేమంటే, అమర్‌బాబు యొక్క అమరత్వం, లాభదాయిత్వం - నీవు మా మీద వదిలై ఏం? మేము ఆయన విలువ తెలుసుకో లేమా? నీవు నగలు అమ్మి పురుషుల్ని లజ్జపడేటట్లు ఎందుకు చేస్తావు?"

"అలాంటి మాటలనవాకు అభిక్. పురుషులయొక్క యశస్సే స్త్రీలకు అన్నింటికన్నా గొప్పధనం. ఏ దేశంలో మీరు గొప్పవారో, అందులోనే మేమూ ధన్యులం."

"అలాగే కావాలి. ఈ దేశంలోని, మీవంటి వారి వైపు చూచి యిదే మాట ఆలోచిస్తూ వుంటాను తరచూ. యీ ప్రసంగంలో యిప్పుడు నామాట వుండనీ. మరోసారి చూదాం. అమర్‌బాబు వంటివారికి జరిగేమేలు చూచి, ఈర్ష్య పడేవారు మన దేశంలో చాలామంది వున్నారు.

నన్ను మాత్రం ఆ గుజ్జురూపుల్లో లెక్కగట్టకు. ఇటువిను. నేను ఎంతో పెద్ద పుణ్యం చేశాను. దుర్గాపూజకు వసూలు చేసిన రూపాయలు నా చేతిలో వున్నాయ్. ఆ రూపాయలు నేను అనుక్ బాబు విదేశ పర్యటన ఫండుకు దానంచేశాను. అదికూడా ఎవర్నీ అడగా పెట్టకుండానే. ఎప్పుడైనా ఈ కుండ పగిలిపోతే అప్పుడు దేవికోసం బలి జీవాల్ని వెదకటానికి ఆ తల్లియొక్క భక్తుల బజారుకు పరుగెత్తేపనే లేదు. నేను నా స్నేహితుడ్ని. ఇందువల్లే తెలుసుకున్నాను. అసలైన పూజ యెవరు చేస్తారో! ధర్మప్రాణులకేం తెలుసు ?" అని.

"ఇలాంటిపని చేశావేం అభిక్ ? నువ్వు దేన్ని పవిత్రనాస్తిక ధర్మం అంటావో, ఈ పని దానికి యోగ్యమైనదేనా ? అలా అయితే అది విశ్వాస ఘాతుకం అవుతుంది."

"నేనూ ఒప్పుకుంటానుకాని, నా ధర్మం యొక్క కట్టడాన్ని ఎవరు బలహీన పరచారో అదికూడా విను :

"నా మిత్రులంతా దుర్గపూజను చాలా ధూం-ధాంగా చేయాలని నడుం కట్టారు. కాని, చందాల వసూళ్ళల్లో వచ్చిన మొత్తం చాలా హాస్యాస్పదమైంది. పూజా వ్యవహారం దాంతో చాలా పీలా అవుతుంది. కాంతిహీన మవుతుంది. నాకు ఏమీ అవుసరాలు లేవు. మేము ఆలోచించాము, డబ్బు తక్కువ అవటంవల్ల, బలికోసరం యీటల్ని తేలేమని, అందువల్ల మేము దుర్గకు అడసారకాయలు, గుమ్మడికాయలతే బలి యిచ్చుకుందాం అని, నా స్నేహితునికి యిదే తగినంతపని,

కాని ధర్మాత్ములకుమాత్రం కాదు... నాకయితే తెలియదు, ఓ పని జరిగింది. నన్ను మినహాయించి మావాళ్ళల్లో ఒకడు సాధువేషం కట్టాడు, మరో అయిదుగురు వాడికి శిష్యులు అయిపోయారు. వాళ్ళు ఒక ధనికురాలైన, విధవరాల దగ్గరకు పోయి చేరారు. ఆమె కొడుకు రంగూన్‌లో పని చేస్తున్నాడు. వారు ఆమెతో ఏమని చెప్పారంటే, నీ కొడుకు రంగూన్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అతనిగురించి జగదంబ స్వప్నంలో కనుపించి చెప్పింది ... ఏమనంటే ! బాగా ధూం - ధాంగా పూజ జరగకపోయిందీ అంటే, నాకు బలిహరణగా, తగినన్ని యాటల్ని బలి యివ్వకపోయి నట్టయితే కాళీమాత వాడ్ని సమూచా, సమూచా— (మాంసపు పిండి వంటకం సమూసా) మాదిరి ఆరగిస్తుంది అని - చెప్పారు. ఈ మాదిరిగా ఆ ముసలిదాని దగ్గర అయిదువేల రూపాయలు గుంజేశారు. నేను ఏరోజునయితే ఈ సంగతి విన్నానో ఆ రోజునే ఈ రూపాయలను సరైన మార్గములో ఖర్చుపెట్టాను. నా పని గడిచింది. రూపాయల అపవాదు తప్పింది. ఇప్పుడు నీ ముందర అపరాధస్వీకారము యొక్క శిక్ష కూడా అనుభవించేశాను. అయిదువేల రూపాయలలో మిగిలినవి కేవలం యిరవై తొమ్మిది రూపాయలు మాత్రమే. వాటిని నేను గుమ్మడికాయల పద్దుకు జమ కట్టాలని అట్టిపెట్టించాను.”

ఈ మధ్యలో సుస్మీవచ్చిఅన్నది— “నాకరుబచ్చా వున్నాడే, వాడికి, జ్వరం బాగావచ్చేసింది. యింకాదగ్గ

కూడా బాగా ఎక్కువైపోతున్నది. డాక్టరుగారు వచ్చెళ్ళారు. ఆయన ఏంరాసిపోయారో కొంచెం చూచుకో”

విభాయొక్క చెయ్యిపట్టుకొని అభిక్ అన్నాడు— “విశ్వహితైషిణీ నువ్వు రోగి తాపానికి పరిచర్య చేయట ములో రాత్రి-పగలు సిద్ధంగా వుంటావు.కాని, ఏ అభాగ్యుల శరీరమైతే చెడు పరిస్థితిలో వున్నదో వారిని జ్ఞాపకం చేసుకోవ డానికి కూడా నీకు విరామం దొరకలేదు.”

“విశ్వహితం ఏమీ కాదండి- ఎవరో అతిఅస్వస్థతకు గురైన ఒక అభాగ్యుని గురించి శ్రద్ధగా వుండడం,యిదంతా చెయ్యడం, విశేషం కాదు. సరే యిప్పుడు వదులు నేను వెళతాను. నువ్వు కాస్సేపు కూర్చో— నా నగలన్నీ జాగ్రత్తగా చూడాలి మరి !”

“మరి నా లోభాన్ని ఎవరు జాగ్రత చేస్తారు.”

“నీ నాస్తిక ధర్మమే.”

* * * *

కొద్దిరోజులనుంచి అభిక్ కనుపించడం లేదు.ఉత్తరాలు కూడా ఏమీ రావడం లేదు. విభా యొక్క ముఖ వర్చస్సు వాడిపోయింది. ఏ పనిలోనూ మనసు లగ్నం కావడం లేదు. ఆమెఆలోచనలు ఆమెకోవ్యధ అయ్యాయి.ఏమయిందీ,ఏమవొ తుంది. ఏమాత్రం తాను ఆలోచించలేకపోతూంది.మహాభా రంగారోజులుగడిపేస్తోంది.ఆమెకు అనేకానేకపర్యాయాలు ఈ మాటకే విచారం కలుగుతోంది- ఏవంటే, అభిక్ ఆమెలో ఓ అభిమానాన్ని రూపొందించి వెళ్ళిపోయాడు. అతను

స్వగృహాన్ని మొదట్లో నే వదలి వేశాడు. గృహత్యాగి, అతనికి ఏమీ బధం అంటూ లేదు. అలిగి ఎక్కడికన్నా వెళ్ళాడో ఏమో. ఒకవేళ ఎప్పటికీ రాకపోతే? విభా మనసు అనేకసార్లు అనుకున్నది. "అలుక వద్దు, వచ్చేసెయ్యి! నీకు యిక అధిక దుఃఖం కలిగించను." అభిక్ కుర్రతనం చేష్టలు చేయటం గురించి. అతని ఆలోచనా, అతని మొండిపట్టు యివన్నీ కూడా విభాకు ఎంతగా జ్ఞాపకం వస్తే అంతగా బాధపడుతోంది. ఆమె కళ్ళవెంట కన్నీళ్ళు జల జలా ప్రవహిస్తున్నాయి. ఆమె తడవ-తడవకూ తనను "పాషాణి" అనుకుంటూ నిందించుకో మొదలు పెట్టింది.

ఈ మధ్య అభిక్ వుత్తరం పోష్టుద్వారా దొరికింది. దానిమీద ఏదో షీమరు ముద్ర వున్నది. అతనిలా రాశాడు.

"నౌకలో స్టోకర్ (కలాసి) గా విదేశాలకు పోతున్నాను. నువ్వేమీ చింతపడవద్దు. యిది తెలుసుకుంటే మంచిదేననిపిస్తుంది. నీవు నాగురించి చింతిస్తూ వుండవచ్చు. ఇంతమాత్రం తెలియచేస్తాను. ఏమంటే ? ఇంజను ప్రక్క ఈ తాపంలో కాలడానికి నాకు మొదట్నుంచీ అభ్యాసం వుంది. నేను ఎరుగుదును.నీవు ఈ విధంగా కోపగించుకుంటావని. ఏమంటే ? దారి బత్తెం నన్నెందుకు అడుగలేదని. ఇక్కడ అందుగురించి ఒక మాత్రపు కారణం వుంది. నేను అర్టిష్టును. మరి నీకు దీనిమీద కాస్తంతయినా శ్రద్ధలేదు. ఈ మాటే 'నాకు ఎప్పుడూ దుఃఖం కలిగిస్తూవుండేది. ఇందుగురించి నిన్ను నేను దోషి వనటంలేదు. నేను నిశ్చ

యంగా ఎరుగుదును; సహృదయులతో, రసజ్ఞ దేశంయొక్క గుణసంపన్నులైన జనులు నన్ను అవశ్యం స్వీకరిస్తారని, అలాంటి స్వీకారమే దానియొక్క అసలైన మూల్యమని.

"అనేకమంది మూఢ స్వభావపు వ్యక్తులు, చాలా పొరపాటుగా నా చిత్రాలను గురించి ప్రశంసించారు. వారి మిథ్యాచారాలే అలా చాతుర్యంగా పనిచేశాయి. నీవు నా మనస్సును సంతోషపెట్టటం కోసరం కృతకమైన భావంతో స్తుతించలేదు. అయినప్పటికీ నువ్వెరుగుదువు, నీ యొక్క కొద్దిపాటి ప్రశంసకూడా నాకు అమృత సమానమైనదని. నీ యొక్క నిశ్చలచరిత్రను నేను నిశ్చల సత్యంతో చాలా దుఃఖాన్ని అనుభవించాను. అయినా కూడా, ఆ సత్యానికి నేను ఎంతో విలువ యిస్తున్నాను. ఒకరోజు ప్రపంచం ఎప్పుడు నన్ను సన్మానిస్తుందో అప్పుడు అందర్నీ మించిన సన్మానం నాకు నువ్వే యిస్తావు. హృదయామృతాన్ని త్రావించి, ఎప్పటిదాకా నీ విశ్వాసం ఆ సత్యంవరకూ చేరదో, నీ భావం అసందిగ్ధంగా వుంటున్నంతకాలం నీవు నిరీక్షిస్తూనే ఉంటావు. ఈ మాటను మనసులో వుంచుకో; నే నీనాడు కఠినసాధన పథంలో పయనిస్తున్నాను."

"ఇప్పటికి నీకు అర్థమయ్యే ఉంటుంది. నీ హారం దొంగిలించబడిన సంగతి. ఆ హారాన్ని నీవు బజారులో అమ్మాలని అనుకున్నావు – నీ ఆ ఆలోచన నాకు సహించ శక్యం కాలేదు. నీవు నాగుండె బొమికలను చెండి హృద

యంలో దొంగలా కన్నం వేద్దామనుకున్నావు. నీ యొక్క హారానికి బదులుగా నేను ఆ పెట్టెదగ్గర నా చిత్రాలపొతక నక్షేపెట్టి వచ్చాను. లోలోపలే నవ్వుకోకు. మనదేశంలో ఆ చిత్రాల విలువ చిత్తుకాగితాల విలువకన్నా ఉండదు. కాని, వేచిచూడు! నా విభా! నువ్వు మోసగింపబడ్డ దానిలా ఉండవు. నిజంగానే ఉండవు — అనుకోనని విధంగా ఎవరికైనా పలుగుపోటుకు, దాని కొనకు తగిలిన గుప్తధనం దొరికినట్లు — అచ్చంగా అలానే నా చిత్రాలుకూడా ఎప్పుడైనా అనుకోకుండా అమూల్యాలైపోయి, నిలుస్తాయి. ఇదిమాత్రం ఆశిస్తూ అంటున్నాను. అప్పటిదాకా నవ్వుతూ ఉండాలి. ఎందుచేతనంటే, స్త్రీల దృష్టిలో పురుషులంతా పిల్లలుగా ఉంటారు. ఎవర్నయితే వారు ప్రేమిస్తారో వారు. నీ యొక్క అలాంటి స్నిగ్ధముగ్ధ, కళ్యాణదీక్షా కంకణధారియైన మధుర దరహాసాన్ని నా వూహల్లో నింపుకుంటూ సముద్రం మీదుగా సాగిపోతున్నాను. నాకు తోడుగా నీ యొక్క ఆ మధుమయ గృహంలోంచి ఒక అపవాదు కూడా తీసుకుపోతున్నాను. నేను చూచాను. భగవంతుని ముందు నువ్వు ఏమని ప్రార్థనలు చేస్తున్నావో? ఇప్పటినుండి నువ్వు యిదే ప్రార్థన చెయ్యి! ఏమనంటే; నీ దగ్గరనుండి వెళ్ళిపోయిన తరువాత దొరికిన ఈ నా దారుణ దుఃఖం ఎప్పుడయినా తప్పని సరిగా సార్థకమై శుభం కలగాలని—

"నాకు తెలియదు, ఎప్పుడైనా నీవు మనసులోనైనా నన్ను ఈసడించుకున్నావో? లేదో ఇది నిజమా? అయితే

నేను స్త్రీలను అభిమానిస్తాను. వారంటే నాకెంతో ప్రేమ. కాగా - పోగా నాకు స్త్రీలు చాలా మంచివారనిపిస్తారు. వారు నన్ను ప్రేమించారు. ఆ ప్రేమే నన్ను వారిపట్ల కృతజ్ఞతతెలియజేయ నిస్తోంది. ఒకరకంగా ఇదిమాత్రం నీకు తెలుసు; ఏమంటే మంచువంటి సంఘుండుంది. దానిమధ్య నీవు ధృవతారవంటి దానవు. దానికి ప్రతిబింబంగా నీవు సత్యరూపం ధరించి ఉన్నావు. నీకు ఈ మాటలన్నీ సెంటి మెంటల్ అనిపిస్తాయి. కాని వేరే వుపాయంలేదు. నేను కవి నన్నా కాను; నా భాష అరటిచెట్లతో తయారైన నావ లాంటిది. అది అలల తాపుల తింటేనేగాని కదలిపోదు. ఎక్కడ అగాధంవంటి వేదనయొక్క రూపం వుంటుందో, అచ్చటే గాంభీర్యతకూడా వుండటం తప్పనిసరి. ఒకరకంగా సత్యం యొక్క మర్యాద పాడయిపోతుంటుంది. అనేకసార్లు నా అసమర్థతను చూచి నవ్వావు. ఈ వుత్తరంలోకూడా అటువంటి లక్షణాలను చూచుకొని కొంచెంగానైనా మన సులో అనుకుంటావు. లోలోపల సంతోషిస్తూ 'ఇది సరిగ్గా అభిక్వంటి భావనే!' కాని ఈ సారి ఒకరకంగా నీ మోము పైకి నువ్వు రాకపోవచ్చు. నీవు నన్ను అర్థం చేసుకోలేక పోయావు——ఇందుకోసం నేను చాలా విచారించాను. హృద యాన్ని అర్పించటంలో నీవు లోభితనం చూపావు. దీనికి సరి సమానమైనది - ఇంతకంటే ఆలోచన మాలినది మరొక టుండదు. వాస్తవంలో ఇప్పటివరకు నీ దగ్గర నేను సంపూ ర్ణంగా ప్రకాశించలేక పోయాను. ఒకవేళ ఎప్పటికీ

కాదేమో... ఈ తీవ్రమయిన అసంతృప్తే నన్ను ఈ రకంగా దరిద్రుణ్ణి చేసింది. ఇందుకనే ఇంకే వస్తువు మీదయినా విశ్వాసం వుండవచ్చు - ఉండకపోవచ్చు. కాని ఒకరకంగా జన్మాంతర వాదంమీద నేను విశ్వాసం వుంచవలసి వస్తున్నది. నీవు స్పష్టమైన రూపంలో నీ ప్రేమను నాకు తెలుపలేదు. కాని, నీవు నీ మౌన గాంభీర్య లక్షణాలను ప్రతిక్షణం దానం చేశావు. వాటిని ఈ నాస్తికుడు ఆ సంజ్ఞారాలలో పరిగణించలేదు. వాటిని నేను అలౌకికమైనవిగానే భావించాను. వీటి ఆకర్షణతోనే నీతో తోడుతోడుగా ఒకరకంగా కాకుంటే మరొక రకంగానైనా నీ భగవంతుడి దరిదాపుల్లోనే తిరుగుతూ వచ్చాను. సరిగ్గామాత్రం తెలియదు గాని, ఇవన్నీ కల్పితమైన విషయాలే నేమో! ఏమైనప్పటికీ నా మనస్సులో ఒక రహస్య ప్రదేశం ఉంది. అది నాకుకూడా సరిగా తెలియదు. ఎప్పుడయితే ఆ ప్రదేశంలో ప్రబలమైన దెబ్బ ఏదయినా తగులుతుందో అప్పుడు దానంతటదే బాధను వెలిబుచ్చుతూ వుంటుంది. యిన్నిరోజుల తరువాత కూడా స్వయంగా నేను దీన్ని తెలుసుకో లేకపోయాను.

"నా విభా! ప్రపంచంలోని అన్నిటికన్నా నిన్నే అత్యధికంగా ప్రేమించాను నేను. ఆ ప్రేమకు నిజంగా ఏదైనా సత్యాధారమే వుంటే, ఇలా తెలుసుకో; దానిని నీవు నీ ఈశ్వరుడని చెప్పుకో, ఈ నాస్తికుని గురించి, సత్యం యొక్క ద్వారాలను ఒక్కటిగా చేశాను. నేను తిరిగి వచ్చే

సేప్పుడు నా ధర్మాన్ని, నా అభీష్టాన్ని, విశ్వాన్ని, మొత్తాన్ని కలగలిపి నీ దోసిలిలో కి చేరుస్తాను. నీవు దానిని మన తీర్థపథంలో గుత్తగా ఏర్పరచి వుంచాలి. దేనిచేత నయితే బుద్ధికి బాధ సంభవించిందో తిరిగి అలా కాకుండా, ఎన్నడూ నీతోటి ఒక్క క్షణంకూడా అవిచ్ఛేదం రాకుండా వుండాలి. నీనుండి దూరంవచ్చిన తరువాత ఈ రోజున ప్రేమ యొక్క ఉజ్వల ప్రేరణ ఆవేశించింది. యుక్తియొక్క, తర్కంయొక్క,ములుకుల ఆవరణ నన్ను నీ వద్దకు ప్రయాణం కట్టించింది, ఈ రోజు ఇప్పటి నేను – నిన్నొక లోకాతీతమైన విభూషిణిగా చూస్తూన్నాను. ఇప్పటివరకూ నిన్ను నేను బుద్ధితో మాత్రమే అర్థం చేసుకోవాలను కున్నాను. ఇప్పుడు నా సర్వస్వంతోటి నిన్ను చూడాలనే ఆపేక్షతో వున్నాను.

నీ యొక్క

నాస్తిక భక్త –

అభిక్.

	మనసు ఫౌండేషన్ **పుస్తకాల పరిశీలనాపట్టిక**

పుస్తకం సంఖ్య	TPLA108B155
పుస్తకం పేరు	చివరిమాట
తారీఖు	08/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	105
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	, 106,
లేని పేజీలు	1,2
తయారు చేసినది	Nandini
పేజీలు విడదీసినది	Nandini
స్కాన్ చేసినది	Haseena
పరీక్ష చేసినది	RAMYA
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనిది	
తప్పులు	NO
పరిస్థితి	good